ఫోటోలు ఈత వాటర్‌ఫాల్స్‌పై ప్రత్యేక చిత్రాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

8-8-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 190 పేజీలు: 12 వెల: 6.50

ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు కేజ్రీవాల్ లేఖ

అమెరికా జాతీయ పక్షిగా 'బాల్డ్ ఈగిల్'

9లో

## బంగ్లా తాత్కాలిక ప్రభుత్వ చీఫ్‌గా యూనస్



### 15 మంది సభ్యులతో సలహా మండలి

### నేడు ఉదయం 8 గంటలకు ప్రమాణస్వీకారం


**ఢాకా, ఆగస్టు 7:** బంగ్లాదేశ్‌లో ఏర్పడిన రాజకీయ సంక్షోభాన్ని తెరదించేందుకుగాను ఆర్మీ పగ్గాలు చేపట్టిన సంగతి తెలిసిందే. నోబెల్ పురస్కార గ్రహీత ముహ్మద్ యూనస్ మిలిటరీ మద్దతున్న తాత్కాలికప్రభుత్వ పగ్గాలు చేపట్టనున్నట్లు చెపుతున్నారు. నిరసనల్లో పాల్గొన్న విద్యార్థి నాయకులుందరూ కూడా హసీనా వైదొలిగిన తర్వాత ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్‌ఉజ్ జమాన్, అధ్యక్షుడు షహబుద్దీన్‌ను కలిసి చర్చలుజరిపారు. అంతేకాకుండా తాత్కాలిక ప్రభుత్వాన్ని ముహ్మద్ యూనస్ ఆధ్వర్యంలోనే ఏర్పాటుజరగాలని స్పష్టంచేసారు. దీనితో 15 మంది సభ్యులతో కూడిన సలహాదారుల కూటమి తాత్కాలిక ప్రభుత్వం నడుస్తుంది. గురువారం ఉదయం ఎనిమిది గంటలకు వీరంతా ప్రమాణ స్వీకారంచేస్తారని ఆర్మీ జనరల్ కార్యాలయం ప్రకటించింది.

తాత్కాలిక ప్రభుత్వం నడిపే కూటమిని సలహాదారుల మండలిగా పిలుస్తారు. సూక్ష్మరుణాల వ్యవస్థను ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తిగా ఖాన్ యూనస్‌కు పేరు ఉంది. 2012 నుంచి 2018వరకూ స్కాట్లాండ్‌లోని గ్లాస్కో కాలెడోనియన్ వర్సిటీకి కులపతిగా ఉన్నారు. చిట్టగాంగ్ వర్సిటీలో ఆర్థికశాస్త్ర ఆచార్యునిగా సేవలందించి బంగ్లాదేశ్‌లోని పేదల అభ్యున్నతికోసం కృషిచేసారు. చిట్టగాంగ్‌లో 1940లో జన్మించిన ఆయన ఓ సామాజిక కార్యకర్త, బ్యాంకర్, ఆర్థికవేత్త, మైక్రోఫైనాన్స్

>>2

# మూడు నెలలు రిజిస్ట్రేషన్లు నిలిపివేత

- అక్టోబర్ 1నుంచి కొత్త మద్యం పాలసీ
- మావోయిస్టులపై నిషేధం పొడిగింపు
- ఇద్దరికి మించిన సంతానం ఉన్నా స్థానిక ఎన్నికల్లో పోటీకి ఛాన్స్
- రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కొత్త పాస్‌పుస్తకాలు
- వైద్య కళాశాలల్లో 380 పోస్టులు పెంపునకు ఓకే
- కేబినెట్ సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు



**విజయవాడ,ఆగస్టు 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెవెన్యూశాఖలో మూడు నెలల పాటు రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. జగన్ ప్రభుత్వంలో ఆయన బొమ్మలతో ముద్రించి ఇచ్చిన పట్టాదారు పాస్ పుస్తకాలను వెనక్కు తీసుకుంటామన్నారు. వాటి స్థానే రాజముద్రతోను, క్యూఆర్‌కోడ్‌తో కూడిన పాస్ పుస్తకాలను అందిస్తామన్నారు. మంత్రి మండలి సమావేశంలో ఈ నిర్ణయాన్ని ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమలో ఉన్న మద్యం విధానం రద్దు చేసి అక్టోబరు1 నుంచి నూతన ఎక్సైజ్ పాలసీ అమలు తెస్తామన్నారు. ఈ దిశలో మంత్రి మండలిలో చర్చించినట్లు తెలిపారు. ఏపీలో మావోయిస్టులపై నిషేధం మరో ఏడాది పాటు కొనసాగించాలని సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం నిర్ణయించింది.

రాష్ట్ర సచివాలయంలోని నాలుగవ భవనంలోని సమావేశ ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశం పలు అంశాలపై నిశితంగా చర్చించి ఆమోదించింది. సాధారణ పరిపాలనఅంశాలపైచర్చిస్తూ ఆంధ్రప్రదేశ్ సెక్యూరిటీ యాక్ట్-1992 సెక్షన్3 ప్రకారం(ఎ) కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(మావోయిస్టు), రివల్యూషనరీ ఫ్రంట్(ఆర్‌డిఎస్) సంస్థలపై ప్రస్తుతం ప్రభుత్వ నిషేధం ఉంది. మరో ఏడాది పాటు నిషేధాన్ని కొనసాగించాలని మంత్రి మండలి నిర్ణయించింది. వామపక్ష బావజాలం ప్రచారం చేస్తూ ,ఘర్షణ వాతావరణానికి తెరతీయడం, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకి వ్యతిరేకంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు భంగం కలిగించడం, శాంతియుత వాతావరణంకు విఘాతం కల్పించడం, వ్యక్తులు, పోలీసులు హత్యలకు కారణమవుతున్న నేపథ్యంలో ఏ కేటగిరిలోని సంస్థలపై 2005 ఆగస్టు17 నుంచి నిషేదం కొనసాగుతుంది. బి కేటగిరిలోని సంస్థలకు చట్ట వ్యతిరేక సంఘాలుగా గుర్తిస్తూ 2012 ఆగస్టు9 నుంచి నిషేదం కొనసాగుతుంది.

గత మూడు దశాబ్దాలుగా మత్స్యకార సంపద, సంక్షేమం కోసం నామ మాత్రపు లీజులతో ప్రభుత్వ చెరువులను మత్స్యకార సహకార సంఘాలకు ఇచ్చారు. మత్స్యకారుల హక్కులకు భంగం కలిగించే విధంగా జీవో నెంబరులు 144,217లను గత ప్రభుత్వ జారీ చేసింది. అందులో భాగంగా పైలట్ ప్రాజెక్టు కింద ఎస్పీఎస్‌ఆర్ నెల్లూరు జిల్లాలో 25,380 హెక్టార్లు నీటి విస్తీర్ణంతో ఎంపిక చేసిన 27 ప్రభుత్వ చెరువులను 6592 మత్స్యకార కుటుంబాలకు చెందిన 27 మత్స్యకార సహకార సంఘాలకు కేటాయించకుండా పబ్లిక్ ఆక్షన్‌ను వేసారు. ఈ అంశంపై పలు మత్స్యకార సంఘాలు న్యాయస్థానాలను ఆశ్రయించాయి. మత్స్యకారులకు ఇబ్బందిని కలి

>>2



## అన్న క్యాంటీన్లపై ఉత్తర్వులు జారీ

**విజయవాడ,ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** అన్న క్యాంటీన్ల ప్రారంభంపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆగస్టు15 నుంచి ఈ క్యాంటీన్లు ప్రారంభించనున్నట్లు ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నెల 15 నుంచి తొలివిడతలో 100 చోట్ల అన్నక్యాంటీన్లు పెట్టనున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో తెలిపింది. రెండో విడతలో 83, మూడో విడతలో 20 అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపింది. మొత్తం 203 క్యాంటీన్లుకు హరేకృష్ణ ఫౌండేషన్ ఆహారం సరఫరా చేస్తుంది. ఈ క్యాంటీనుల్లో టీఫిన్, మిల్స్‌లను అందిస్తారు. టిడిపి 2014-2019 మధ్య అధికారంలో ఉన్న సమయంలో అన్నా క్యాంటీన్లు ప్రతిపాదన చేసి అమలులోకి తీసుకుని వచ్చింది. ఇక్కడ రూ. అయిదుకే ఆహారం లభించడంతో వీటిపై పలువురు పేద ప్రజలు ఆధారపడుతూ వచ్చారు. 2019 తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అన్నా క్యాంటీన్ల నిర్వాహణను నిలిపివేసింది. అధికారంలోకి వస్తే ఈ క్యాంటీన్లు తిరిగి ప్రారంభిస్తామని టిడిపి ప్రజలకు వాగ్దానం చేసింది. అంతే కాకుండా పలు చోట్ల అన్నా క్యాంటీన్లను టిడిపి నేతలు, కార్యకర్తలు స్వయంగా నిర్వహిస్తూ వచ్చారు. ఈ క్రమంలో టిడిపి, జనసేన, బీజెపి నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. క్యాంటీన్లు పునరుద్ధరిస్తామని అధికారం చేపట్టినవెంటనే సిఎం చంద్రబాబు ప్రకటించి. సదన దస్త్రాలపై సంతకాలు చేసారు.



ప్రజలనుంచి వినతిపత్రాలు తీసుకుంటున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

## ప్రజా సమస్యలపై కూటమి ప్రభుత్వం ఫోకస్

### డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ, ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తోందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు. ఎటువంటి సమస్యనైనా నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చే అవకాశం కల్పించామన్నారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమస్యలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువస్తున్నారు. ఆయన ప్రభుత్వ కార్యక్రమాలో బిజీబిజీగా ఉన్నా ప్రజల అర్జీలను దాదాపు నేరుగా స్వీకరిస్తున్నారు. ఈ క్రమంలో , జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి నిత్యం అర్జీలతో రాష్ట్రం నలుమూలల నుంచీ ప్రజలు వస్తున్నారు. పవన్ కళ్యాణ్ కార్యాలయం వద్ద ఉన్న అర్జీదారుల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. వారు తెలిపిన సమస్యలు సొంతం విన్నారు. మదనపల్లెకు చెందిన ఎం.ఆర్.లహరి అనే విద్యార్థిని ఉన్నత విద్యకు అమెరికా వెళ్లేందుకు కన్సల్టెన్సీని సంప్రదించింది. కొలంబస్ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు ఇప్పిస్తామని చెప్పి తమ నుంచి రూ.30 లక్షలు కన్సెల్టెన్సీ నిర్వాహకుడు వెంకట రెడ్డి వసూలు చేశారనీ తీరా చూస్తే ఆ పేరుతో యూనివర్సిటీ లేదని, మోసపోయామని, లహరి, ఆమె తల్లి లక్ష్మి వాపోయారు. ఇందుకు సంబంధించి వివరాలు నమోదు చేసుకొని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లాలని తన కార్యాలయ అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. అమెరికాలో ఉన్న విశ్వ విద్యాలయాలు, కాలేజీలకు సంబంధించిన సమాచారం, ఉన్నత విద్యకు వెళ్లేందుకు అవసరమైన గైడెన్స్ రాష్ట్ర విద్యార్థులకు అందించేలా చూడాలని విదేశాంగ మంత్రిత్వ శాఖకు లేఖ రాయాలని నిర్ణయించారు. చిత్తూరు జిల్లాకు చెందిన రిషిత అనే బాలిక నరాల బలహీనతతో బాధపడుతోంది. తమ బిడ్డకు వైద్యం అందించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తల్లి దండ్రులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. వివరాలు తీసుకొని మెరుగైన వైద్యం అందించేందుకు వైద్య నిపుణులతో సంబంధిత శాఖతో మాట్లాడాలని కార్యాలయ అధికారులకు సూచించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ తమ సమస్యలు వివరిస్తూ వినతి పత్రం అందించారు. రెండు తెలుగురాష్ట్రాల ప్రజల మధ్యక సఖ్యతే ప్రగతికి మార్గం ఆల్ ఇండియా పర్మిట్ తోను, తెలంగాణ టెంపరరీ పర్మిట్ కట్టుకొని క్యాబ్స్ నడుపుతున్న ఆంధ్రప్రదేశ్ డ్రైవర్లను హైదరాబాద్‌లో అక్కడి డ్రైవర్లు అడ్డుకొంటున్నారని, ఫలితంగా 2 వేల కుటుంబాలు రోడ్డునపడుతున్నాయని ఏపీకి చెందిన క్యాబ్ డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేశారు. జూన్ 2 వ తేదీ నుంచి ఉమ్మడి రాష్ట్ర పరిధి అయిపోయిందని చెబుతూ ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు.

పవన్ కళ్యాణ్ స్పందిస్తూ ఉమ్మడి రాజధాని గడువు కాలం అయిపోగానే ఆంధ్రప్రదేశ్ క్యాబ్‌లు హైదరాబాద్‌లో ఉండకూడదని అడ్డుకోవడం సబబు కాదు. 2 వేల కుటుంబాల వేదన దీనిలో దాగుంది. కార్మికులు కలసికట్టుగా ఉండాలి. ఇక్కడ రాజధాని పనులు మొదలైతే ఎపి డ్రైవర్లకు ఉపాధి మెరుగవుతుంది. అప్పటి వరకూ సాటి డ్రైవర్లపై మానవత ధృక్పథంతో ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణ ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించేలా చొరవ తీసుకుంటాం. రెండు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల సఖ్యతే మనల్ని ప్రగతిలో ముందుకు నడిపిస్తుందన్నారు.



బుధవారం హోంమంత్రి అనితతో భేటీ అయిన సునీత

## హోంమంత్రి అనితతో వివేకా కుమార్తె సునీత భేటీ

**విజయవాడ,ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి డాక్టర్ వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె నర్రెడ్డి సునీత హోంమంత్రి వంగలపూడి అనితను కలిసారు. తన తండ్రి హత్యకేసులో జరిగిన అన్యాయాన్ని హోంమంత్రి అనితకు డాక్టర్ సునీత వివరించారు. వివేకానందరెడ్డి హత్య అనంతరం చోటు చేసుకున్న పరిణామాలన్నింటిని డాక్టర్ సునీత హోంమంత్రికి వివరించారు. సచివాలయంలోని రెండవ బ్లాక్‌లోని హోంమంత్రి చాంబర్‌లో సునీత, మంత్రి అనిత కలుసుకున్నారు. గత ప్రభుత్వ హయంలో స్థానిక పోలీసులు హంతకులకు అండగా నిలిచారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. విచారణ సమయంలో కేసును నీరుగార్చేలా వ్యవహరించారని తెలిపారు. సిబిఐ అధికారులపై తప్పుడు కేసుతో పాటు సాక్షులను బెదిరించినట్లు ఆమె మంత్రి అనితకు తెలిపారు. ఈ కేసు సీబీఐ విచారణలో ఉన్నందున ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి అనిత సునీతకు తెలిపారు. దోషులకు శిక్ష పడేలా చూసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు. తప్పు చేసిన వారైన ప్రభుత్వం వదిలిపెట్టదని అనిత వ్యాఖ్యానించారు. వివేకానందరెడ్డి 2019లో హత్యకు గురయాయ్యరు. ఆయన హత్యలో కడప ఎంపీ ప్రమేయం ఉన్నట్లు సునీత ఆరోపిస్తున్నారు. ఆమెను మాజీ సీఎం జగన్‌కుమార్తె పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమర్ధిస్తున్నారు. ఈ కేసులో నిందితునిగా వారు అభియోగిస్తున్న అవినాష్‌రెడ్డి వారి వరసకు తమ్ముడు. రాజకీయ, ఆర్థిక కక్షలతో వివేకానందరెడ్డిని హత్య చేసారని సునీత అభియోగం. ఈక్రమంలో సునీత హోంమంత్రి అనితను కలుసుకోవడం ఆసక్తికర అంశం.

## బిసిలకు 33% రిజర్వేషన్‌కు అసెంబ్లీలో తీర్మానం

### మా ప్రభుత్వ హయాంలో చేనేత కార్మికులకు స్వర్ణయుగమే

### నేతన్నల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెడతాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు 7,ప్రభాతవార్తప్రతినిధి:** చట్టసభల్లో వెనుకబడిన వర్గాలకు 33 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇది పార్లమెంటులో చట్టరూపం దాల్చేలా పోరాటం చేస్తామన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. నామినేటెడ్ పోస్టుల్లో బిసిలకు న్యాయం చేస్తాం. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, స్పీకర్ పదవులను బిసిలకే ఇచ్చాం. మంత్రి వర్గంలోనూ అగ్రస్థానం కల్పించిన పార్టీ మాది. బిసిలు, ఆది నుంచి పార్టీకి అండగా ఉన్నారు. స్థానిక సంస్థల్లో మళ్లీ రిజర్వేషన్లు తెస్తాం అన్నారు. చేనేత రంగంలో సమగ్ర విధానం తీసుకొస్తాం. చేనేత కారుల్లో నైపుణ్యం పెంచి ఆధునిక శిక్షణ ఇప్పిస్తాం. వారికి ఆరోగ్యబీమా కల్పిస్తాం. చేనేత కార్మికులకు జీఎస్టీ తొలగించేందుకు ప్రయత్నిస్తాం. జీఎస్టీ తొలగించకుంటే రియింబర్స్ చేస్తాం. నేతన్నతలకు రూ.67 కోట్లు ఇచ్చి న్యాయం చేస్తాం. నేతన్నలు సామూహికంగా పనిచేసే విధానానికి శ్రీకారం చుడతాం. చేనేత మగ్గాల కోసం రూ.50వేల సాయం చేస్తాం. ప్రజలంతా చేనేత వస్త్రాలు ధరించాలి. చేనేత పరిశ్రమ కాపాడటం మన భాధ్యత. నెలకు ఒకరోజైనా చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపునిస్తున్నా. చేనేత వస్త్రాలకు ఆన్‌లైన్ మార్కెటింగ్‌ను ప్రోత్సహిస్తాం.

చేనేత మరమగ్గాల కార్మికులకు, సౌర విద్యుత్ ప్యానెళ్ల ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తాం. చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తాం. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా చేనేతలో సహజ రంగులను ప్రోత్సహిస్తాం అని చంద్రబాబు తెలిపారు. ఏపీలో ఏ శాఖలో చూసినా దోపిడీ, విధ్వంసం, అవినీతి, వ్యవస్థల నిర్వీర్యమే కనబడుతోంది. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. ఏనాడూ ఇన్ని ఇబ్బందులు చూడలేదు. వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టి నిర్వీర్యమైంది. ఇబ్బందులు ఉన్నాయని ఇచ్చిన హామీలను వదిలిపెట్టలేదు. తొలి రోజే ఐదు సంతకాలు పెట్టాను. క్యాబినెట్‌లో పెట్టి నిర్ణయాలుచేసి అమలు చేస్తున్నాం. వైఎస్సార్సీ నేతలు ఐదేళ్లలో ప్రజలభూములు, ఆస్తులు కొట్టేశారు. రికార్డులు తారుమారు చేసి పేదలను అనేక ఇబ్బందులు పెట్టారు అని చంద్రబాబు మండిపడ్డారు. మౌళిక సదుపాయాల ప్రాజెక్టులను నిలిపివేసి సంపద సృష్టి కేంద్రాలను వైఎస్సార్సీ ప్రభుత్వం దెబ్బతీసిందన్నారు.

>>2



## జగన్ అక్రమాస్తుల కేసు

### సిబిఐ తీరుపై సుప్రీం అసహనం

**విజయవాడ, ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి జగన్ అక్రమాస్తుల కేసులపై సుప్రీంకోర్టు విచారణ నిర్వహించింది. ఈ కేసుల్లో సిబిఐ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టులో ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్‌లో జగన్ కేసులను విచారణ వేగవంతం చేయాలని కోరారు. కేసులను తెలంగాణ నుంచి మరో రాష్ట్రానికి బదలీ పాటు జగన్ బెయిల్ రద్దు చేయాలని కోరారు, దీనిపై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి సిబిఐపై మండిపడింది. మే 2న సిబిఐ దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొన్న అంశాలు ఆశ్చర్యకంగా ఉన్నాయని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. ఆరుగురు జడ్జిలు మారిపోవడం, రిటైర్ కావడం జరిగిందని రఘురామ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

కోర్టుఇచ్చిన ఆదేశాలు తప్పంటూ కాలయా

>>2

## కృష్ణమ్మ వరద పరవళ్లు

### భారీ వరదతో 70 గేట్లు ఎత్తివేత



బుధవారం ప్రకాశం బ్యారేజినుంచి నీటికి దిగువకు విడుదల చేస్తున్న దృశ్యం

**విజయవాడ,ఆగస్టు 7,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ప్రకాశం బ్యారేజీకి భారీగా కృష్ణానది వరద నీరు తరలివస్తోంది. ఆనకట్టు జలశయానికి కృష్ణమ్మ పొటెత్తడంతో జలవనరుల శాఖ ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా 70 ఎట్లును ఏత్తివేసింది. దిగువకు 73,227 క్యూసెక్కుల నీటిని విడుదల అధికారులు విడుదల చేసారు. కాల్వల ద్వారా 13,477 క్యూసెక్కుల నీటని దిగువ విడుదల చేసారు. బుధవారం రాత్రికి వరద నీరు మరింతగా వచ్చి చేరే అవకాశం ఉందంటున్నారు. లక్షన్నర క్యూసెక్కులకు రిజర్వాయర్ నీరు చేరుకుంటుందంటున్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో నీరు దిగువకు వస్తూ ప్రకాశం బ్యారేజీకి చేరుతుంది. ఇక్కడ నది పరవళ్ళు తొక్కుతుంది. నదిలోకి జాలర్లను అనుమతించడం లేదు. భవానీ ద్వీపానికి పడవల ద్వారా ప్రయాణికుల వెళ్లేందుకు అనుమతినివ్వడం లేదు. బ్యారేజీ గేట్లు ఎత్తివేసిన క్రమంలో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తున్నారు. దిగువ ప్రాంతాల ప్రజలను ఇప్పటికే అధికారులు అప్రమత్తం చేసారు. కాల్వల ద్వారా విడుదల చేసే వరదనీరు పూడిక ప్రభావంతో రోడ్లుపైకి చేరుకోకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ సాగిస్తున్నారు. కృష్ణకు ఉపనదులైన కట్టలేరు, వైరా, మున్నేరు వరద నీటితో పొంగి ప్రవహిస్తున్నాయి. కీసర దగ్గర ఉపనది ఉధృతంగా ముందుకు ప్రవహిస్తుంది . వరద నీరంతా కూడా ఎగువన ప్రకాశం బ్యారేజీ వైపుకు వెళ్లి కృష్ణానదిలో కలుస్తుంది. ప్రకాశం బ్యారేజీ వద్ద పరవళ్ళు తొక్కుతున్న కృష్ణమ్మ చూపరులకు ఆసక్తికరంగా మారింది. ఉండవల్లిలోని తన నివాసగృహం నుంచి విజయవాడలో ఒక కార్యక్రమానికి వెళ్లి వస్తున్న సిఎం చంద్రబాబు తన కాన్వాయ్ ఆనకట్ట

>>2

## రెజ్లర్ ఫొగట్‌పై అనర్హత వేటు..

### పార్లమెంటులో విపక్షాలు చర్చకు డిమాండ్

9లో

8-8pg2exHMNWJQE.qxd:8-8pg2exHMNWJQE.qxd 01/01/01 9:20 AM Page 1





బుధవారం విజయవాడలో కృష్ణా బ్యారేజి వద్ద వరద ఉధృతిని పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

# కృష్ణమ్మ వరద పరవళ్లు

>> వంతెనపై నిలిపి, కారు దిగి కిందకు వచ్చి స్వయంగా కృష్ణానది వరద ప్రవాహన్ని తిలకించారు. భవిష్యత్తులో కృష్ణానది నీరు వృధాగా సముద్రంలో కలువకుండా చర్యలు తీసుకోవాలని, ఈ దిశలో ఎగువన మరో బ్యారేజీ నిర్మాణం చేపట్టాలని అధికారులతో వ్యాఖ్యానించారు.

# ప్రభుత్వ చీఫ్‌గా యూనస్

>> బ్యాంక్ ద్వారా లక్షలమంది ప్రజలను పేదరికంనుంచి బయటపడేసి ఘనత సాధించారు. అందుకుగాను 2006లో నోబెల్ శాంతిబహుమతి అందుకున్నారు. అనేక ప్రతిష్టాత్మక అవార్డులు కూడా పొందారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం రద్దుచేయాలని, తాత్కాలి సారథిగా యూనస్‌పేరును కూడా నిరసనకారులే ప్రతిపాదించారు. హసీనాతో ఘర్షణ పడినందుకు యూనస్‌పై కొన్ని డజన్లకేసులున్నాయి. ఒకకేసులో ఆరునెలల జైలుశిక్ష పడింది. తన దేశం తన ప్రజలకోసం ఎలాంటి బాధ్యతలైనా తీసుకుంటానని యూనస్ అన్నారు. స్వేఛ్ఛాయుత ఎన్నికలు జరగాలని పిలుపునిచ్చారు. హసీనా వైదొలగడంతో దేశానికి రెండోసారి విముక్తి లభించిందని అన్నారు. బంగ్లాదేశ్ ఆర్మీ ఈసందర్భంగా అనేక మంది ఆర్మీ జనరల్స్‌ను ప్రక్షాళనచేసింది. కొందరిని హోదా తగ్గించడం కూడా జరిగింది. షేక్ హసీనాకు దగ్గరగా ఉన్నవారంతా పదవులు కోల్పోయారు. జియావుల్ అహసన్ రాపిడ్ యాక్షన్ బెటాలియన్ పారామిలిటరీ ఫోర్స్‌కు కమాండర్‌గా ఉన్నారు. ఆయన్ను సైతం తొలగించారు. అంతే కాకుండా ఇప్పటివరకూ జైళ్లలో ఉన్న నాయకులు కూడా హడావిడిగా విడుదలయ్యారు. ఇందులో బంగ్లాదేశ్ నేషనల్ పార్టీఛీఫ్ ఖలీదా జియాకూడా విడుదలయ్యారు. ఆమెను గృహనిర్బంధం పేరిట జైలులో ఉంచిన సంగతి తెలిసిందే. వందలాది హిందువుల గృహాలు, వాణిజ్య సంస్థలు, దేవాలయాలను ధ్వంసంచేసారని షేక్ హసీనా ప్రభుత్వం పతనం అయినప్పటినుంచి ఈవిధ్వంసం కొనసాగిందనిచెపుతున్నారు. బంగ్లాదేశ్‌లో మొదలయిన ప్రభుత్వ వ్యతిరేక ర్యాలీలు నిరసనల్లో సుమారు 400 మందికిపైగా చనిపోయారు. వెయ్యి మందికిపైగా తీవ్ర గాయాలపాలయిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్ విముక్తిపోరాటంలో పాల్గొని అమరులైన కుటుంబాలకు 30శాతం రిజర్వేషన్లు కల్పించడమే ఇందుకు ప్రధాన కారణంగా మారింది.

# అక్రమాస్తుల కేసు

>>పన చేస్తున్నారని జస్టిస్ సంజీవ్ ఖన్నా అసహనం వ్యక్తం చేశారు. దీనికి, ట్రయల్‌కి సంబంధం లేదని వ్యాఖ్యానించారు. డిశ్చార్జ్ పిటిషన్లు వేస్తున్నారని. ట్రయిల్ ముందుకు సాగకుండా ఇది అడ్డంకిగా మారుతోందని సుప్రీంకోర్టుకు సిబిఐ తెలిపింది. సుప్రీంకోర్టులో తాము కూడా అనేక పిటిషన్లు విచారించి డిశ్చార్జ్ చేస్తున్నామని తమకు ఎలాంటి అడ్డంకి రావడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. సిబిఐ తరపున వాదనలు వినిపించేందుకు అదనపు సొలిసిటర్ జనరల్ రాజు అందుబాటులో లేరని ఇతర న్యాయవాదులు న్యాయమూర్తికి తెలిపారు. అనంతరం ఈ కేసును నవంబర్ 11కు వాయిదా పడింది. ఇలాంటి కేసుల విచారణలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ట్రయల్ చేపట్టాలని సూచించారు. ఇప్పటికే మార్గదర్శకాలు ఉన్నందును వాటిని అనుసరించాల్సిందేనిని జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పష్టం చేశారు. అవే సిబిఐకి కూడా వర్తిస్తాయని తెలిపారు.

# మూడు నెలలు రిజిస్ట్రేషన్లు నిలిపివేత

>> గించే క్రమంలో ఉన్న జీవోలను రద్దు చేయాలని మంత్రి మండలి నిర్ణయించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ మత్స్యకారులకు అండగా ఉండే దిశలో మన ప్రభుత్వం ఉండాలన్నారు. మంత్రి మండలి మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇద్దరు పిల్లలకు మించి ఉన్న వారు మున్సిపల్ కార్పోరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేయడం, సభ్యులుగా కొనసాగడాన్ని నిషేదిస్తూ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ నగరపాలక చట్టం-1955, ఎపి పురపాలక చట్టం-1965లో చేసిన చట్టసవరణలు రద్దుకోసం చేసిన ప్రతిపాదనలను రాష్ట్రమంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకుంది. తగ్గుతున్న పునరుత్పత్తి రేటును పరిగణనలోకి తీసుకుంటూ మారుతున్న సామాజిక ఆర్థిక అవసరాలను జనభా స్థిరీ కరణ, జనభా సమతుల్యతను దృష్టిలో ఉంచుకుని సదరు నిబంధనలు ప్రస్తుత పరిస్థితలకు వర్తించనందున ఆ చట్టసవరణ రద్దుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలున్న నగర, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా ప్రకటిస్తూ 1955, 1964, 1994లో వచ్చిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టాలకు సవరణల ద్వారా కుటుంబ నియంత్రణను ప్రోత్సహించేలా జత చేసిన నిబంధనలను రద్దు చేసే ప్రతిపాదనలకు రాష్ట్ర క్యాబినేట్ ఆమోదం తెలిపింది. పంచాయతీ రాజ్ స్థానిక సంస్థల పరిధిలో ఉన్న ఇదే మాదిరి నిబంధనను రద్దు చేసింది. జాతీయ వైద్య కమీషన్ నిబంధనలకు అనుగుణంగా విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు. మచిలీపట్టణం, నంద్యాలలో 150 సీట్లుతో ఏర్పాటు చేసిన నూతన వైద్య కళాశాలకు సంబంధించి గతంలో మంజూరైన పోస్టులకు అదనంగా 380 పోస్టుల భర్తీ చేపట్టాలన్న ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. పాడేరు,. మార్కాపురం, పులివెందుల., ఆదోని, మదనపల్లెలో నిర్మించిన నూతన వైద్యకళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 100 సీట్లుతో మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ కోర్సును ప్రారంభించడానికి అనుమతి కోరుతూ చేసిన ప్రతిపాదనకు కేబినేట్: ఆమోదం తెలిపింది.

నేషనల్ మెడికల్ కమీషన్ నూతన నిబంధనల అవసరాలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పిపిపి మోడల్‌ను అధ్యయనం చేయాల్సిందిగా ముఖ్యమంత్రి మంత్రిమండలి సమావేశంలో సూచించారు. జలవనరుల శాఖ జీవో నెంబరు 40 రద్దు కోసం చేసిన ప్రతిపాదనను మంత్రి మండలి ఆమోదించింది. ఈ జీవో ప్రకారం నంద్యాల జిల్లా సుండిపెంట(శ్రీశైలం ప్రాజెక్ట్) గ్రామ పంచాయతీకి కేటాయించిన భూమిని రద్దు చేస్తూ నీటిపారుదల శాఖకు బదలాయించే ప్రతిపాదనను రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

జల వనరులశాఖకు బదిలీ చేసిన 208.74 ఎకరాల భూమిలో చేపట్టిన నిర్మాణాలను భవిష్యత్తు అవసరాల దృష్ట్యా యధాతథంగా ఉంచాలని చేసిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రం తరువాత రాష్ట్రంలో అత్యధికంగా టెంపుల్ టూరిజం, రెవెన్యూ ఉన్న దేవాలయం శ్రీశైలం అన్నారు. ఈ శ్రీశైలం ప్రాజెక్టు నీటి విడుదల సందర్భంగా అత్యధిక భక్తులు,. పర్యాటకులు సుండిపెంట. శ్రీశైలం ప్రాజెక్టుకు దేవాలయానికి వస్తున్న తరుణంలో ఆదాయం పెంచేందుకు పర్యాటకాభివృద్ధికి ఈ స్థలాన్ని భవిష్యత్తులో బదలాయించాలని సూచించారు. మంత్రి మండలి పలు కీలక ప్రతిపాదనలు ఏకగ్రీవంగా ఆమోదించింది,

# కమలా హారిస్‌కు అనుకూలంగా 99 శాతం ఓట్లు

**వాషింగ్టన్, ఆగస్టు 7:** అమెరికా ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ డెమోక్రటిక్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిగా లాంఛనంగా ఖరారయ్యారు. ఈ విధంగా దేశంలోని ప్రధాన పార్టీ నుంచి నామినేషన్ పొందిన తొలి భారతీయ అమెరికన్‌గా ఆమె గుర్తింపు పొందారు. ఈ యేడాది నవంబరు 5న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ను ఎదుర్కొంటారు. హారిస్ నామినేషన్ అధికారికమైంది. ఆమెకు అనుకూలంగా 99 శాతం మంది పార్టీ ప్రతినిధుల ఓట్లు లభించాయి. దేశవ్యాప్తంగా సుమారు 4,567 మంది హారిస్‌ను బలపరుస్తూ ఓటేశారు. ఇదిలా ఉండగా హారిస్ తన ఉపాధ్యక్ష అభ్యర్థిగా మిన్నెసోటా గవర్నర్ టిమ్‌వాజ్‌ను ఎంపిక చేసుకున్నారు. ఈ మేరకు పేరు వెల్లడించడానికి ఇష్టపడని ముగ్గురు వ్యక్తులు తెలిపినట్లు సమాచారం. వెస్ట్ పాయింట్‌కు చెందిన చిన్న పట్టణం నెబ్రాస్కాలో పెరిగిన వాజ్ సామాజిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా, ఫుట్‌బాల్ కోచ్‌గా పనిచేశారు. రాజకీయాల్లోకి రాకముందు వరకూ మిన్నెసోటాలోని మంకాటో వెస్ట్ హైస్కూల్ యూనియన్ మెంబర్‌గా వ్యవహరించారు. మిన్నెసోటా జిల్లా నుంచి 2006లో తొలిసారి కాంగ్రెస్‌కు ఎన్నికయ్యారు. ఆర్మీ నేషనల్ గార్డ్‌లో 24 ఏళ్లు పనిచేశారు. 2018లో గవర్నర్‌గా పోటీ చేసి గెలుపొందారు. ఆయన ఎంపిక ద్వారా దేశ పశ్చిమ మధ్య ప్రాంతంలో డెమొక్రటిక్ పార్టీకి కొత్త ఉత్సాహం వస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.



ఫిజి పర్యటనలో బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుబ్రహ్మణ్యస్వామి మందిరంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# మళ్లీ అధ్యక్ష ఎన్నికల బరిలో శ్రీలంక రాజపక్సే కుటుంబం!

**కొలంబో, ఆగస్టు 7:** దేశాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి ప్రజాగ్రహానికి గురై పదవి నుంచి వైదొలిగిన శ్రీలంకలోని రాజపక్సే కుటుంబం మరోసారి తెరపైకి వచ్చింది. ఈసారి దేశ అధ్యక్ష ఎన్నికల బరిలో తమ కుటుంబ వారసుడి పేరును ప్రకటించింది. ఎస్ఎల్‌పిపి పార్టీ తరపున దేశ అధ్యక్ష అభ్యర్థిగా నమల్ రాజపక్సే పేరును ప్రతిపాదించారు. ఈ విషయాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి సాగర కరియవసామ్ వెల్లడించారు. దీంతో లంక అధ్యక్ష ఎన్నికల పోరు ప్రధానంగా నలుగురి మధ్య జరగనుందని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. ఇప్పటికే ప్రస్తుత అధ్యక్షుడు విక్రమసింఘే, ప్రతిపక్ష నేత సజిత ప్రేమదాస, జివిపి నాయకుడు అరుణకుమార దిశనాయకే బరిలో నిలిచారు. రాజపక్సాకు చెందిన కుటుంబమే 2022లో జులైలో విక్రమసింఘేకు అధికారం దక్కేలా సహకరించింది. ఆయన గొటబాయ నుంచి అధికారం స్వీకరించారు. 2022 ఏప్రిల్ మధ్యలో శ్రీలంక ప్రభుత్వం తొలిసారి అప్పులు చెల్లించలేక చేతులు ఎత్తేసింది. ఆ తర్వాత దేశ వ్యాప్తంగా చోటు చేసుకున్న ఆందోళనలు, అధ్యక్ష భవనం ఆక్రమణతో గొటబయ పదవిని వదులుకున్నారు. దీంతో విక్రమసింఘే అధికారం చేపట్టారు. తాజాగా ఎస్ఎల్‌పిపికి చెందిన దాదాపు 100 మంది ఎంపిలు రాజపక్సేకు మద్దతుగా వచ్చినవేళ నమల్ పేరు తెరపైకి రావడం గమనార్హం. తొలుత ఎస్ఎల్‌పిపి నుంచి వ్యాపారవేత్త దమ్మిక పెరేరాను అభ్యర్థిగా బరిలోకి దించాలని భావించారు. కానీ, వ్యక్తిగత కారణాలు చూపుతూ ఆయన పోటీకి విముఖ వ్యక్తం చేశారు. దీంతో అప్పటికప్పుడు నమల్ పేరును ప్రకటించారు. మహీందా రాజపక్సే కుమారుడే నమల్.

# మా అమ్మ ఎక్కడా ఆశ్రయం కోరలేదు..

## అమెరికా వీసా రద్దు వార్తలపై హసీనా తనయుడు

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ఏ దేశంలోనూ ఆశ్రయం కోరలేదని ఆమె తనయుడు సాజీబ్ వాజెద్ వెల్లడించారు. అమెరికా ప్రభుత్వం ఆమె వీసాను రద్దు చేసిందంటూ మీడియా కథనాలు వెలువడిన తరుణంలో ఆయన నుంచి ఈ స్పందన వచ్చింది. ఆమె ఆశ్రయం విషయంలో యూకె, యుఎస్ ప్రభుత్వాలు స్పందించడం లేదనే వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపారు.

ఆమె ఆశ్రయానికి సంబంధించి వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. ఆమె ఎక్కడా ఆశ్రయం కోరలేదు. కాబట్టి యుకె, యుఎస్ ఇంకా స్పందించలేదనే ప్రశ్నకు ఆస్కారమే లేదు అని సాజీబ్ వెల్లడించారు. అలాగే అమెరికాతో ఎలాంటి చర్చలు జరగలేదని తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో బంగ్లాదేశ్ ప్రధాని పదవి నుంచి వైదొలగాల్సి వచ్చిన షేక్ హసీనా మరో రెండ్రోజులపాటైనా భారత్‌లోనే ఆశ్రయం పొందడం అనివార్యమయ్యేలా ఉంది. వాస్తవంగా మనదేశం మీదుగా బ్రిటన్‌కు వెళ్లి అక్కడ తాత్కాలిక ఆశ్రయం పొందాలనేది ఆమె ఉద్దేశం. హిండన్ వైమానిక స్థావరంలో దిగడానికి ముందు ఇదే విషయాన్ని ఆమె సన్నిహిత వర్గాలు భారత ప్రభుత్వానికి తెలిపాయి.

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 899583
2nd Prize Rs.7000/- 46292
3rd Prize Rs.3500/-
00779 12174 12941 33646 38277
40266 48397 53744 65778 88127
4th Prize Rs.200/-
0188 0746 2454 2955 3664
5506 6979 7299 9187 9278
5th Prize Rs.100/-
0095 0504 0528 1168 2113
4323 7692 8661 9416 9446
6th Prize Rs.50/-
0244 3069 4522 6102 7285 9019
0312 3107 4620 6179 7354 9174
0693 3235 4635 6243 7477 9349
0725 3350 4651 6312 7521 9438
0736 3355 4767 6415 7543 9516
0977 3383 4919 6474 7713 9561
1081 3498 4986 6607 7871 9645
1252 3501 5032 6785 7876 9706
1261 3545 5180 6790 7900 9746
1407 3729 5276 6878 7974 9752
1668 3813 5450 6894 8076 9759
2061 3832 5733 6944 8112 9815
2118 4016 5747 7048 8240 9943
2155 4275 5752 7119 8475 9986
2230 4300 6005 7158 8745 9996
2308 4357 6050 7174 8762
2737 4488 6069 7275 8803

KUIL SERIES Dr No:6
1st Prize Rs.100000/- 690228
2nd Prize Rs.7000/- 88572
3rd Prize Rs.3500/-
03000 18551 25226 27431 55380
56977 59268 61163 63175 86046
4th Prize Rs.200/-
0191 1892 2813 6299 6312
6325 6507 7036 8710 9065
5th Prize Rs.100/-
1683 2313 2318 2454 2750
3649 5538 7745 7795 7843
6th Prize Rs.50/-
0058 1710 4019 5613 6830 8686
0145 1994 4480 5620 6897 8747
0261 2171 4543 5701 6982 8821
0383 2204 4649 5751 6983 8922
0437 2561 4698 5778 7025 9108
0555 2648 4725 5845 7084 9115
0695 2705 4748 5896 7588 9238
0711 2709 4752 5949 7819 9252
0879 3069 4787 6204 7821 9259
0925 3101 4820 6216 7963 9350
1109 3359 4907 6326 7994 9358
1241 3552 4961 6479 8094 9487
1283 3566 5015 6576 8123 9509
1533 3570 5064 6698 8418 9526
1553 3707 5158 6719 8465 9762
1611 3749 5207 6779 8612
1658 3933 5285 6809 8623

ROSA SERIES Dr No:6
1st Prize Rs.100000/- 761747
2nd Prize Rs.7000/- 79942
3rd Prize Rs.3500/-
01256 22976 37799 40421 41688
64985 80433 83965 85610 87353
4th Prize Rs.200/-
0343 1404 1901 2225 3122
3516 4715 7000 8073 9558
5th Prize Rs.100/-
0911 2298 3633 3779 3913
5747 6469 7167 8971 9885
6th Prize Rs.50/-
0039 1971 3166 4916 6722 8673
0063 2094 3240 5153 6956 8924
0342 2202 3313 5164 7026 9170
0738 2296 3489 5206 7097 9233
0850 2349 3510 5242 7142 9333
0939 2422 3635 5445 7153 9379
1151 2500 3660 5863 7194 9380
1359 2624 3963 5933 7347 9482
1396 2670 3993 5937 7496 9567
1476 2676 4163 6067 7553 9656
1506 2799 4201 6199 7670 9709
1514 2802 4339 6365 7708 9778
1595 3009 4409 6404 7806 9807
1641 3130 4555 6420 7900 9815
1650 3134 4753 6536 8222 9856
1838 3143 4772 6673 8224
1945 3161 4861 6705 8227

DEAR SERIES Dr No:6
1st Prize Rs.100000/- 334531
2nd Prize Rs.7000/- 33448
3rd Prize Rs.3500/-
11703 18550 21916 23612 28552
31041 35293 42079 75473 93925
4th Prize Rs.200/-
1508 2404 3232 4556 6374
6777 7438 8665 8849 9593
5th Prize Rs.100/-
2268 2345 3664 3745 4662
6002 7100 7314 7430 9102
6th Prize Rs.50/-
0062 2039 4095 5388 6838 8605
0436 2114 4304 5433 6840 9054
0454 2272 4321 5588 6874 9226
0524 2299 4487 5610 6937 9251
0607 2346 4490 5754 6963 9266
0647 2478 4591 5841 7284 9345
0691 2731 4596 5951 7348 9444
0816 2737 4599 6123 7356 9481
0848 3124 4714 6162 7487 9491
1018 3364 4723 6315 7523 9637
1053 3373 4819 6341 7539 9662
1073 3425 5015 6426 7611 9840
1174 3580 5078 6604 7878 9858
1293 3626 5115 6669 7883 9899
1516 3742 5122 6687 7923 9945
1624 3948 5289 6696 8033
1980 4075 5367 6819 8438

THANGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 847629
2nd Prize Rs.7000/- 06676
3rd Prize Rs.3500/-
11026 24441 31583 31991 39349
43319 53034 55121 65526 76946
4th Prize Rs.200/-
0695 1575 3582 4735 5696
6709 6900 7161 7243 8652
5th Prize Rs.100/-
0073 0182 0585 1029 2350
2421 2744 6149 6275 9221

NALLANERAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 776211
2nd Prize Rs.7000/- 57502
3rd Prize Rs.3500/-
09299 14620 14976 23483 25753
36252 50828 90336 97495 98659
4th Prize Rs.200/-
1205 2135 7662 7752 7927
8127 8345 8945 9633 9866
5th Prize Rs.100/-
0387 3024 4372 4965 5100
7300 7690 8329 8490 9245

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/08/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:6
1st Prize Rs.100000/- 723159
2nd Prize Rs.7000/- 36673
3rd Prize Rs.3500/-
19192 39201 41711 43188 54924
60318 62385 63256 72193 74504
4th Prize Rs.200/-
0434 1195 1594 2528 4107
5536 6416 7256 7965 8200
5th Prize Rs.100/-
0287 1150 4057 4380 4653
4711 5290 5964 6268 7477
6th Prize Rs.50/-
0040 1883 3321 4913 6300 8049
0131 1996 3359 5212 6327 8090
0300 2212 3629 5259 6478 8302
0445 2309 3752 5332 6565 8380
0850 2330 3841 5544 6798 8589
1023 2355 3867 5546 6859 8837
1031 2449 3874 5644 6938 8851
1105 2468 4183 5689 6943 8901
1164 2485 4257 5771 7033 8950
1375 2488 4373 5896 7057 9257
1518 2773 4462 5897 7120 9357
1610 2803 4539 5917 7311 9487
1691 2908 4559 5939 7390 9659
1704 2967 4561 6096 7566 9740
1708 3133 4655 6100 7568 9800
1719 3230 4718 6255 7838
1772 3265 4794 6281 8011

VISHNU SERIES Dr No:6
1st Prize Rs.100000/- 472863
2nd Prize Rs.7000/- 81247
3rd Prize Rs.3500/-
12201 13940 14724 23765 33555
35803 54883 78129 80108 88257
4th Prize Rs.200/-
0047 0850 2273 3755 3988
5133 5361 6423 6424 7280
5th Prize Rs.100/-
1493 1730 3189 3696 4107
4338 6366 7206 7548 8278
6th Prize Rs.50/-
0016 1959 3728 5465 7343 9023
0051 2006 3751 5505 7365 9024
0184 2269 4204 5552 7447 9058
0241 2313 4267 5584 7708 9339
0348 2380 4588 5629 7710 9480
0403 2393 4613 5655 7884 9587
0553 2610 4674 5785 8061 9598
0760 2620 4717 5944 8151 9605
1015 2784 4757 6057 8182 9635
1019 3119 4809 6361 8402 9823
1166 3130 4852 6455 8456 9852
1315 3186 5260 6461 8470 9871
1566 3188 5261 6632 8517 9892
1727 3302 5280 6647 8859 9905
1750 3340 5323 7093 8921 9984
1882 3597 5383 7139 8992
1927 3711 5398 7185 9019

SWARNALAXMI SERIES Dr No:6
1st Prize Rs.100000/- 173402
2nd Prize Rs.7000/- 95506
3rd Prize Rs.3500/-
16732 27108 27445 38385 49681
51415 62431 62773 73787 84325
4th Prize Rs.200/-
1566 1606 2679 2893 3325
5638 5648 6460 7064 8912
5th Prize Rs.100/-
0171 1964 2090 4332 5156
5345 6604 7914 9077 9139
6th Prize Rs.50/-
0086 1530 2904 4950 6423 8264
0181 1802 2922 5013 6495 8326
0224 1837 2945 5038 6613 8343
0257 1952 2987 5104 7014 8350
0387 2094 3326 5114 7038 8367
0427 2118 3531 5131 7069 8458
0526 2197 3852 5240 7148 8498
0554 2237 3955 5331 7307 8516
0851 2277 4145 5358 7452 8673
0890 2428 4149 5359 7474 8816
0914 2459 4169 5389 7590 9140
0939 2460 4192 5707 7711 9442
1152 2587 4227 5725 7719 9844
1204 2634 4359 5786 7926 9887
1227 2648 4410 6163 7951 9953
1291 2668 4430 6256 7983
1446 2866 4503 6288 8002

LION SERIES Dr No:6
1st Prize Rs.100000/- 761394
2nd Prize Rs.7000/- 72224
3rd Prize Rs.3500/-
15776 26175 26767 37872 48376
59653 61825 83251 94362 94564
4th Prize Rs.200/-
2137 2973 3437 3669 3865
4863 8045 8765 8898 9429
5th Prize Rs.100/-
0353 0421 2159 2323 3286
3722 4272 6491 8662 9602
6th Prize Rs.50/-
0001 1966 3677 5087 6180 7953
0021 2072 3734 5216 6372 7960
0210 2080 3884 5306 6492 7986
0279 2140 3894 5376 6497 8165
0373 2205 3926 5422 6580 8672
0560 2269 3977 5471 6653 8792
0714 2308 4032 5494 6675 8905
0776 2385 4078 5636 6681 8955
1067 2398 4130 5688 6838 9020
1210 2421 4223 5740 6870 9108
1540 2562 4309 5769 7041 9408
1580 2744 4318 5999 7060 9517
1781 2764 4652 6056 7086 9607
1798 2807 4655 6080 7309 9758
1810 2844 4880 6154 7474 9790
1861 2869 4940 6156 7494
1945 3428 4946 6173 7595

6th Prize Rs.50/- (THANGAM SERIES)
0221 2697 3860 5188 7274 8894
0240 2714 3874 5200 7474 8952
0258 2737 3894 5291 7507 8966
0265 2846 3975 5332 7533 8975
0279 2958 4064 5353 7550 8990
0859 2987 4104 5534 7673 9078
0984 3008 4141 5705 7692 9174
1044 3009 4305 5822 7813 9407
1157 3015 4399 5851 7847 9434
1173 3057 4432 6090 7859 9436
1373 3086 4460 6103 8103 9539
1405 3183 4639 6174 8479 9633
1513 3271 4660 6456 8559 9656
1676 3466 4716 6589 8658 9846
1798 3486 4864 6691 8715 9850
1926 3489 4901 6986 8777
2166 3663 4912 7127 8779

6th Prize Rs.50/- (NALLANERAM SERIES)
0093 1765 3624 5501 6946 8500
0176 1774 3639 5528 7007 8578
0196 1918 3818 6146 7027 8668
0237 1980 4026 6214 7078 8773
0302 2053 4151 6270 7106 8890
0305 2354 4160 6275 7123 8964
0506 2650 4339 6514 7233 8978
0620 2661 4450 6575 7298 9026
0722 2738 4700 6699 7394 9048
0770 2858 4796 6737 7637 9052
0965 3186 4799 6748 7675 9131
1090 3229 4831 6753 7769 9172
1284 3335 4852 6774 7998 9301
1384 3338 4890 6790 8170 9600
1464 3340 4930 6865 8276 9922
1643 3406 5185 6873 8394
1740 3493 5286 6877 8458

# తాజ్‌మహల్ వద్ద నీటి సీసాలపై నిషేధం

**ఆగ్రా, ఆగస్టు7:** తాజ్‌మహల్‌పై మరోసారి వివాదం తలెత్తింది. ఆ అపురూప కట్టడంలోని ప్రధాన సమాధి వద్దకు నీటి సీసాలను తీసుకెళ్లడాన్ని నిషేధించారు. ఎవరైనా పర్యాటకులకు తాగునీరు అవసరమైదే ప్రధాన సమాధి సమీపంలోనే ఉండే చమేలీ ఫ్లోర్‌లోకి వచ్చి నీటిని తాగవచ్చని భారతీయ పురాతత్వ సర్వేక్షణ అధికారులు తెలిపారు. తాజ్‌మహల్ అసలు పేరు తేజోమహాలయం అని అది శివుడికి నెలవు అని అఖిల భారత హిందూ మహాసభ వాదిస్తోంది. ఈ క్రమంలోనే ఆగస్టు 3న అఖిల భారత హిందూ మహాసభ కార్యకర్తలు శ్యామ్, వినేష్‌లు తాజ్‌మహల్‌లోని ప్రధాన సమాధిపై గంగాజలం పోశారు. సిఐఎస్ఎఫ్ ఫిర్యాదు మేరకు శ్యామ్ వినేష్‌లపై తాజ్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయింది. మీరా రాథోడ్ అనే మహిళ తాజ్‌మహల్‌లోని ప్రధాన సమాధి వద్దకు చేరుకుని గంగాజలాన్ని సమర్పించింది. ఈసారి శ్రావణ మాసం వేళ తాజ్‌మహల్‌లో జలాభిషేకం, క్షీరాభిషేకం చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ యోగి యూత్ బ్రిగేడ్ స్థానిక కోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. దీంతోపాటు తాజ్‌మహల్‌పై సర్వే చేయించాలని, ఈ అధ్యయనం కోసం కోర్టు కమిషనర్‌ను నియమించాలని కూడా పిటిషన్‌లో డిమాండ్ చేసింది. తాజ్‌మహల్ ప్రాచీన శివాలయమని పేర్కొంది. దీనిపై ఆగస్టు 13న విచారణ జరగనుంది.

# అసెంబ్లీలో తీర్మానం

>>మళ్లీ ఆ ప్రాజెక్టులు గాడిన పెట్టి త్వరితగతిన పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు, ఎపి మారిటైం ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్మెంట్ కార్పోరేషన్, వివిధ ప్రాజెక్టుల్లో స్పెషల్ పర్పస్ వెహికిల్స్ ఎపి ఇన్ లాండ్ వాటర్ వేసే అథారిటీ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలని సిఎం అన్నారు. వివాదాలకు తావు లేకుండా అన్ని పోర్టులు, షిపింగ్ హార్బర్‌లు వేగంగా పూర్తిచేయాలని అన్నారు. ఎపి మారిటైం మాస్టర్ ప్లాన్‌తో పాటు మారిటైం పాలసీ తీసుకువాస్తమన్నారు. నాడు సుదీర్ఘ కసరత్తు చేసి తలపెట్టిన ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో నాడు ప్రతిపాదించిన నెల్లూరు జిల్లా దగదర్తి, చిత్తూరు జిల్లా కుప్పం, పల్నాడు జిల్లా నాగార్జున సాగర్‌లలో ఎయిర్‌పోర్టులు, ఎయిర్ స్ట్రిప్‌ల నిర్మాణంతో పాటు శ్రీకాకుళం జిల్లా మూలపేట ఎయిర్ట్ నిర్మాణం చేపట్టాలని అన్నారు. గతంలో ఈ ప్రాజెక్టులకు ఆమోద ముద్ర పోయడంతో పాటు భూసేకరణ కూడా పూర్తి అయ్యిందని, అయితే గత ప్రభుత్వం వీటిని నిలిపివేసిందని సిఎం అన్నారు. ఈ ఎయిర్ పోర్టుల నిర్మాణం కార్యరూపం దాల్చాలని ఆదేశించారు.

రాష్ట్రంలో మొత్తం 12 నుంచి 14 చోట్ల ఎయిర్ పోర్టులు, ఎయిర్ స్ట్రిప్‌లు అందుబాటులోకి తేవాలన్నది ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. అనంతపురం జిల్లా తాడిపత్రి కాకినాడ జిల్లా తుని ప్రాంతంలో కూడా ఎయిర్ పోర్టులు/ఎయిర్ స్ట్రిప్‌లు నిర్మించే అంశంపై పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కర్నూలు ఎయిర్ పోర్టులో ఫ్లైయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేష్ వంటి సంస్థలను తీసుకురావాలన్నారు. ఎయిర్ పోర్టుల ద్వారా సరుకు రవాణా చేసేలా ప్రాజెక్టులు రూపకల్పన చేయాలని సిఎం అన్నారు. ఎయిర్ పోర్టులు, పోర్టులు, నేషనల్ హైవేలు అనుసంధానం చేయడం ద్వారా ఉద్యోగ కల్పనతో పాటు వేగవంతమైన అభివృద్ధి సాధించవచ్చని సీఎం అన్నారు. అంతకు ముందు చేనేత దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి, బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేతకు పూర్వ వైభవం తెచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి నేతృత్వంలోని ప్రభుత్వం కృషిచేస్తోందని అన్నారు. చేనేత వస్త్రాలు దరిద్దాం..చేనేత కళను ప్రోత్సహిద్దామంటూ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికుల కుటుంబ సభ్యులందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. పోగును వస్త్రంగా తయారుచేసి మనిషి మానాన్ని కాపాడుతున్న చేనేత కార్మికులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ హయాం చేనేతకు స్వర్ణయుగమని, నేత కార్మికులకు రాజయోగమేమన్నారు. చేనేత కార్మికుల కష్టాలపై గౌరవ ముఖ్యమంత్రికి పూర్తి అవగాహన ఉందని వారిని అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఆయన నేతన్నలకు పూర్తి ఆసరాగా నిలిచారన్నారు. వారికి సుస్థిర జీవనోపాధికి వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలుచేశారన్నారు.

అయితే గత కొన్నేళ్లలో నేతన్నలకు సరైన ఆదాయం లేక, వారి ఉత్పత్తులు కొనేవారు లేక వలసపోయే పరిస్థితి వచ్చిందని ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయన్నారు. నిర్వీర్యమైన చేనేతకు మళ్లీ పూర్వవైభవం తెస్తామని నేతన్నలను ప్రోత్సహించే క్రమంలో ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించాలన్నారు. విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహన్, పశ్చిమ శాసన సభ్యులు సుజనా చౌదరి, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్యకార్యదర్శి కె.సునీత, కమిషనర్ జి.రేఖా రాణి, ఆర్కియాలజీ, మ్యూజియమ్స్ కమిషనర్ జి.వాణీ మోహన్, ఎంఎల్‌సీ పంచుమర్తి అనురాధ తదితరులు చేనేత వాకథాన్‌ను ప్రారంభించారు.

## వారం - వర్జ్యం

తేది : 08-08-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
చవితి రా.12.37,
ఉత్తర రా.11.33,
వర్జ్యం ఉ.9.04-10.52,
దు.ఉ.10.13-11.04, 2) మ.3.21-4.12,
శుభసమయం : ఉ.7.40-8.20,
సా.5.30-6.15
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** పెట్టుబడులకు తగిన సమయం. సంగీత, సాహిత్యాలపై ఆసక్తిచూపుతారు. ప్రయాణాలు.

**వృషభం :** నూతన వస్తు,వస్త్రాలు విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మిథునం:** కుటుంబసభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వాహనసౌఖ్యం.

**కర్కాటకం :** కీలక నిర్ణయాలలో జాప్యం జరుగుతుంది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**సింహం:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. సోదరుల కలయిక.

**కన్య :** మీ మాటకు తిరుగు ఉండదు. కొత్త కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**తుల :** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. నూతన ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** రాజకీయ, కళారంగాల వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. వస్తులాభం.

**ధనుస్సు:** విందు, వినోదాలలో పాల్గొంటారు. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**మకరం:** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**కుంభం:** విలువైన వస్తువులు భద్రంగా చూసుకోండి. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**మీనం :** పారిశ్రామిక, కళా, రాజకీయ రంగాలలోని వారికి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తిరుమలలో రోడ్డు ప్రమాదం

## - ఇద్దరు తమిళనాడు యాత్రికులు దుర్మరణం

**తిరుమల,ఆగస్ట్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ద్విచక్ర వాహనంపై తిరుమలకు వస్తున్న ఇద్దరు తమిళనాడు యాత్రికులను జీఎన్‌సి టోల్‌గేట్‌కు చేరుకోకముందే బుధవారం ఉదయం విద్యుత్ ఆర్టీసి బస్సు ఢీ కొంది. ఈ సంఘటనలో తమిళనాడు పళ్లిపట్టు వెలిఅగరంకు చెందిన ఏఎస్ కార్తీక్(28),అతనితో బాటు వెనుక కూర్చున్న మరో యువతి(26)అక్కడికక్కడే క్రిందపడటంతో దుర్మరణం చెందారు. యువతి తలకు బలమైన గాయాలవ్వడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ద్విచక్రవాహనాన్ని నడుపుతున్న కార్తీక్ మర్మాయవానికి బలమైన దెబ్బతగలడంతో సంఘటనాస్థలంలోనే మృతి చెందాడు. తిరుమలకు వచ్చి విద్యుత్ ఆర్టీసి బస్సు ఢీ కొనడంతో ప్రాణాలు కోల్పోవడం యాత్రికులనేగాక మృతుల కుటుంబాల్లో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.

మృతుడు చెన్నైలోని ఓ ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్నట్లు తెలిసింది. అతనికి పరిచయమైన యువతిని తీసుకుని తిరుమలకు వచ్చినట్లు పోలీసులకు ప్రాధమిక సమాచారం. ఇద్దరు ప్రాణాలు బలిగొన్న ఆర్టీసి విద్యుత్ బస్సు డ్రైవర్‌పై తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# కొత్త రోడ్లకు రూ.15కోట్లు: కాలువల నిర్మాణానికి రూ.కోటి



కన్నలి కాలువను పరిశీలిస్తున్న కమిషనర్ రమేష్‌బాబు, వివరిస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు

## - నిధులు తెస్తాను! శ్రీకాళహస్తిని సర్వాంగసుందరంగా తీర్చి దిద్దండి :ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,ఆగస్టు 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుటకు ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ ఇంకా అవసరమైతే కేంద్రం నుంచి అవకాశం ఉన్న నిధులు తీసుకొస్తాను. మీరు జవాబుదారి తనంతో అభివృద్ధి పనులు చేపట్టాలని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు,డిఇఇ లలిత ఇతర సిబ్బందితో ఆయన మున్సిపల్ అభివృద్ధిపై సమీక్షించారు. ఐదేళ్ళుగా అభివృద్ధి మరుగున పడిందని జన్మభూమిలో చేపట్టిన కన్నలి కాలువ(వర్షపు నీరుమళ్ళించే) పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ కాలువ పనులు పూర్తి చేయటానికి నిధులు ఎంత కావాలని అదికారులను ప్రశ్నించగా కనీసం రూ.2 నుంచి 3 కోట్లు కావాలని వివరించారు. శ్రీకాళహస్తి పుణ్య క్షేత్రంలో కొత్తగా 27కిలోమీటర్లు నిర్మించాల్సి ఉందని గుర్తించినట్లు అధికారులు ఎంఎల్‌ఏ దృష్టికి తెచ్చారు. ఇందుకు కనీసం రూ.15కోట్లు నిధులు కావాలని వివరించారు. పట్టణం పెరుగుతుందని దానికి తగ్గట్లు ఏర్పాట్లు, మురుగునీటి కాలువలు, రోడ్లు నిర్మించాల్సి ఉందన్నారు. ముఖ్యంగా పట్టణంలో అభివృద్ధి చెందుతున్న లే అవుట్లు ఎస్‌డికె నగర్,శ్రీరామనగర్ కాలనీ, రాజీవ్‌నగర్, మిట్ట కండ్రిగ తదితర ప్రాంతాల్లో కొత్త రోడ్లును అభివృద్ధి చేయాల్సి ఉందని ఎంఎల్‌ఏ దృష్టికి తెచ్చారు.ఎస్‌డికె నగర్,శ్రీరామనగర్ కాలనీల్లో వర్షాకాలం పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉంటుందన్నారు. వర్షపు నీరు రోడ్ల మీద నిలబడి వాహనాల రాకపోకలకు అంతరాయం కల్గు తుందన్నారు. కాబట్టి ప్రత్యేక నిధులు సాధిం చాల్సి ఉందని ఎంఎల్‌ఏ దృష్టికి తెచ్చారు. ఈ నేపధ్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు కన్నలి కాలువను పరిశీలించారు. శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోని నాలుగు మాడావీధుల్లో పురాతన కాలం నాటి అవసరాలకు తగ్గట్లు నిర్మించిన మురుగునీటి కాలువలే ఉన్నాయి. కానీ నేటి అవసరాలకు అవి సరిపోవటం లేదని కాబట్టి ఇక్కడ కొత్త కాలువలను నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు.అయితే ఇందుకు కొత్త కాలువలను నిర్మించుటకు రూ.50లక్షలు అవసరమౌతుందని ఇంజనీరింగ్ అధికారులు ఎంఎల్‌ఏ దృష్టికి తెచ్చారు.ప్రస్తుతం ఉ న్న కాలువలు అధ్వాన్నంగా మారాయని దాంతో నాలుగు మాడావీధుల్లో దేవుని గ్రామోత్సవం సందర్భంగా దుర్గంధం వెదజల్లుతుందని అధికారులు ఎంఎల్‌ఏకు వివరించారు.

ఇక్కడ కొత్త కాలువలు నిర్మించితే తప్ప సమస్య పరిష్కారం కాదన్నారు.అయితే ఇక్కడ కాలువల మీద ఆక్రమణలు విచ్చల విడిగా ఉన్నాయి. వాటిని తొలగించటమే సమస్యగా ఉందని సమావేశంలో పాలకులు అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ సమస్యను ఎలా అధిగమించాలనే అంశంపై చాలా సేపు సమీక్షించారు.

# తిరుమల సమాచారం

## పురుశైవారితోటకు మలయప్ప



**తిరుమల,ఆగస్ట్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరువాడిపురం సాత్తుమొరలో భాగంగా బుధవారం సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవిభూదేవులతో కలసి మలయప్పస్వామి ఆలయానికి సమీపంలోని పురుశైవారితోటకు వేంచేశారు. అక్కడ ఆలయ అర్చకులు మంగళవాయిద్యాల నడుమ విశేష పూజలు నిర్వహించారు. అనంతరం నైవేద్యం సమర్పించారు. అనంతరం తోటలో స్వామిఅమ్మవార్లు శఠారి, కర్పూర హారతులు అందుకుని తిరిగి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పేష్కార్ శ్రీహరి, పారుపత్తేదార్ బాలసుబ్రమణ్యం, అర్చకులు పాల్గొన్నారు.

## అంకితభావంతో విధులు

### - భక్తులకు నిజాయితీతో సేవలు : టిటిడి నూతన సివిఎస్‌ఒ శ్రీధర్



**తిరుమల,ఆగస్ట్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనమ్ కోసం తిరుమలకు వస్తున్న భక్తులకు నిజాయితీ,అంకితభావంతో సేవలందించేలా విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం విధులు నిర్వహిస్తుందని టిటిడి ముఖ్యనిఘాభద్రత అధికారి ఎస్. శ్రీధర్ తెలిపారు. పోలీసు విభాగంతో సమన్వయం చేసుకుని ఆలయ భద్రత, భక్తుల రక్షణకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటానన్నారు. సామాన్యభక్తులు దళారీల బారిన పడకుండా పారదర్శకంగా స్వామివారి సేవలు అందేలా, టిటిడి సేవలపై భక్తుల్లో అవగాహన కల్పిస్తామన్నారు. టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ విభాగంలో ముఖ్యభద్రత నిఘా అధికారిగా స్వామిచెంత పనిచేసే అవకాశం కలగడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. సివిఎస్‌ఒగా నియమితులైన ఎస్. శ్రీధర్ బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఆయనకు టిటిడి విఎస్‌ఒలు ఎస్టీవి రామ్‌కుమార్, నందకిశోర్ స్వాగతం పలికారు. అనంతరం ఆయన తిరుమలేశుని ఆలయంలోనికి చేరుకున్నారు.

సివిఎస్‌ఒగా ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం అందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం బహుకరించారు.

## ఆండాళ్ అమ్మవారికి సాత్తుమొర



**తిరుమల,ఆగస్ట్ 7ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణ మాసం పురస్కరించుకుని తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయంలో ఆండాళ్‌అమ్మవారికి తిరువాడిపురం ఆండాళ్ సాత్తుమొర జరిగింది. అమ్మవారిని పల్లకీలో ఆలయ మాఢవీధుల్లో ఊరేగించి అనంతరం సాత్తుమొర నిర్వహించారు. ప్రత్యేక పూజలు, ప్రసాదం నివేదించిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, అర్చకులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సీమాంధ్ర మీదుగా హౌరా-యశ్వంత్‌పూర్ మధ్య తిరిగే ప్రత్యేక రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 7 ప్రభాతవార్త** రాష్ట్రంలో రైళ్ల నిర్వహణకు సంబంధించిన పనులు జరుగుతున్న, సీమాంధ్ర మీదుగా హౌరా-యశ్వంత్ పూర్-హౌరాల మధ్య తిరిగే ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 08, 15 తేదీల్లో గురువారాల్లో హౌరా నుంచి యశ్వంత్ పూర్‌కు బయల్దేరే నెంబర్ 02863 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌తోపాటు, ఈ నెల 10, 17 తేదీల్లో శనివారాల్లో యశ్వంత్‌పూర్ నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 02864 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశామన్నారు.

# రాష్ట్రంలో పాఠశాల విద్య అన్ని రకాల నష్టపోయింది

## పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మిట్టా కృష్ణయ్య

**విజయవాడ.ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్య అన్ని రకాల నష్టపోయిందని పీఆర్‌టియుఎపి రాష్ట్ర అధ్యక్షులు మిట్టా క్రిష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఎమ్ గిరిప్రసాద్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం నియంతృత్వంగా, అనాలోచితంగా తీసుకువచ్చిన జీవో నంబర్ 117 వల్ల ఈ పరిస్దితి ఏర్పడిందన్నారు.బుధవారం పిఆర్‌టియుఎపి రాష్ట్ర అధ్యక్షులు మిట్టా క్రిష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఎమ్ గిరిప్రసాద్ మీడియాకు అందించిన సమాచార పత్రంలో ఈ జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలని రాష్ట్రంలో అన్ని ఉపాధ్యాయ సంఘాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయన్నారు.,

ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జీవో నెంబర్ 117 ను రద్దు చేస్తామని, 3,4,5 తరగతుల విలీనాని వెనక్కి తీసుకుంటామని పాఠశాల విద్యను గాడిలో పెడతామని, ఉపాధ్యాయుల పనిభారాన్ని తగ్గిస్తామని స్పష్టమైన హామీలు ఇవ్వడం జరిగిందని, అయితే ప్రస్తుతం అధికారంలోకి వచ్చాక రెండు నెలలు గడుస్తున్నా ఏమాత్రం పట్టించుకోకుండా జీవో నెంబర్ 117 ను రద్దు చేయకపోగా అదే జీవోతో టీచర్ల పని సర్దుబాటు చేయడానికి పూనుకోవడం ఎంత వరకు సబబు అని, విద్యాశాఖ మంత్రి మరియు విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇంతవరకు ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం ఏర్పాటు చేయలేదని, సమస్యలు తెలుసుకునే ప్రయత్నమే చేయలేదని ఇది ఏ మాత్రం సరి కాదన్నారు. వెంటనే ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# రాజధాని భవనాల నిర్వహణను గత ప్రభుత్వం పట్టించుకోలేదు : మంత్రి నారాయణ



**విజయవాడ.ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీహయాంలో నిర్మించిన భవనాలు, రోడ్ల నిర్వహణను వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదని మంత్రి పి.నారాయణ అన్నారు. రాజధాని అమరావతిలో ప్రత్యేక పూజల అనంతరం జంగిల్ క్లియరెన్స్ పనులను ఆయన ప్రారంభించారు. ప్రోక్లయినర్‌ను నడుపుతూ ఆయన కొంత ముళ్ళపొదను తొలగించారు. అనంతరం మీడియాతో మాట్లా డాతూ అమరావతి పునర్ నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు తెలిపారు.సుమారు 24 వేల ఎకరాల్లో జంగిల్ క్లియరెన్స్ చేపడ తామని నెలలోపు ఆ పనులు పూర్తి చేస్తామన్నారు. నిర్మాణంలో ఉన్న భవనాల నాణ్యతను ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ చెన్నై నిపుణులు పరిశీలించారని త్వరలో ప్రాథమిక నివేదిక ప్రభుత్వానికి అందజేస్తారన్నారు. వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా ముందుకు వెళ్తామని చెప్పారు. 250 పొక్లెయిన్ల సాయంతో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు.దీనికోసం రూ.36 కోట్లు కేటాయించారు. ముళ్ల చెట్లు తొలగించాక అమరావతిలో కేటాయించిన ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలకు స్థలాలను అప్పగించనున్నారు. నిర్దిష్ట వ్యవధిలో ఈ పని పూర్తవుతుందన్నారు. అమరావతి భవన నిర్మాణాలను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. నిర్దిష్ట వ్యవధిలో రాజధాని నగర నిర్మాణ మొదటి దశను పూర్తి చేస్తామన్నారు.

# చేనేత కార్మికుల సంక్షేమానికి సిఎం చంద్రబాబు కృషి

## ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్, సుజనా చౌదరి, ఎమ్మెల్సీ అనురాధ

**సచివాలయం. ఆగస్టు 7. ప్రభాతవార్త:** చేనేత కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేశారని విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహన్ అన్నారు. బుధవారం విజయవాడ మేరీస్ స్టెల్లా కాలేజీ ఆడిటోరియంలో జరిగిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో ఎంఎల్‌ఏ గద్దె రామమోహన్ మాట్లాడుతూదేశంలో వ్యవసాయ రంగం తరువాత చేనేత రంగంపైనే ఆధారపడ రన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక సంస్కరణలు చేపట్టి ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెచ్చారన్నారు. చేనేత కార్మికులు అంటే ఓ ప్రత్యేకత కలిగినవారన్నారు. కూటమి ప్రభుత్వ సారధ్యంలో రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమానికి తీసుకున్న చర్యలు యావత్ భారతదేశానికి మార్గదర్శకంగా నిలవనున్నాయన్నారు. జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మరోక విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా చేనేతను, చేనేత కార్మికులను కాపాడుకోవాలని బాపూజీ ఎన్నో కార్యక్రమాలు తలపెట్టారన్నారు. అనేక సందర్భాల్లో ఉద్యమాలు కూడా చేశారన్నారు. బ్రిటీష్ వారితో చేసే పోరాటంలోనూ చేనేత ప్రధాన భూమిక పోషించినట్లు మనం చదువుకున్నామన్నారు. నేత కార్మికుల సంక్షేమం కోసం మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు సీఎం కృషి చేయడం జరిగిందన్నారు. చేతి వృత్తులను నమ్ముకున్న వారి తలసరి ఆదాయాన్ని పెంచడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మరో శాసనమండలి సభ్యులు పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ గత కొన్నేళ్లలో సరైన అసరా లేక అనేక మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ముఖ్యంగా ధర్మవంలో ఈ పరిస్దితి చూశామన్నారు. చేనేత కార్మికులు పలు విధాలుగా దోపిడికి గురయ్యారన్నారు. అప్కోను బలోపేతం చేయడం, జనతా వస్త్రాలు ప్రారంభించడం లాంటి అనేక పథకాలు అమలు చేయడంతో పాటు నూలుకు సంబంధించి రాయితీ ఇవ్వడం, వందల కోట్ల రుణాలు మాఫీ చేయడం, నేత కార్మికులకు ప్రత్యేక పెన్షన్లు ఇవ్వడం, పావలా వడ్డీ రుణాలు ఇలా అనేక పథకాలు సీఎం చంద్రబాబు పాలనలోనే జరిగాయన్నారు. చేనేతలు ఎక్కువగా ఉన్న మంగళగిరిలో మంత్రి లోకేష్ అనేక మంచి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నేత కార్మికులకు భరోసా కల్పించారన్నారు.

# దేవస్థానం కార్ పార్కింగ్ టెండర్ రద్దు



ఆలయం వద్ద పార్కింగ్ చేసిన వాహనాలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో టెండర్ల వ్యవస్థ ఇంకా కుదుట పడట లేదు. ఇందుకు నిదర్శనమే కార్‌పార్కింగ్ టెండర్ రద్దు.గత ప్రభుత్వంలో టెండర్ల వ్యవస్థ ప్రహసనంగా మారింది. అస్మదీయులకు కాంట్రాక్టులు కట్టబెట్టడానికి సంకోచించని నాయకుని దేవస్థానం అధికారులు దాసోహం అన్నారు. మొక్కుబడిగా టెండర్లు నిర్వహించి నాయకుడు చెప్పిన వారికి కాంట్రాక్టులు కట్టబెట్టి శివయ్య ఆదాయాలకు శఠగోపం పెట్టారు. ప్రస్తుతం ప్రభుత్వం మారింది.కానీ ఆలయంలో ఇంజనీరింగ్ విభాగం తీరుమాత్రం మారలేదు. రెండేళ్ళుగా మూడు సార్లు కార్‌పార్కింగ్‌కు టెండర్లు నిర్వహించిన ప్రైవేటు కాంట్రాక్టర్‌కు అప్పగించని వైనం. స్థానిక నాయకుల ప్రతిపాదనలకు దేవాదాయశాఖ అనుమతించటం లేదు. గత పాలనలో టెండర్లు నిర్వహించగా అస్మదీయ కాంట్రాక్టర్ రూ.97 లక్షలకు టెండర్ దాఖలు చేయగా దేవా దాయశాఖ తిరస్కరించింది. శ్రీకాళహస్తీశ్వ రాలయానికి సంబంధించిన కార్‌పార్కింగ్‌కు సంబందించి ప్రత్యేక స్థలం లేదు. పట్టణంలోనికి ప్రవేశిస్తూనే పొన్నాలమ్మగుడి వద్ద దేవస్థానం సిబ్బంది పార్కింగ్ ఫీజులను వసూలు చేస్తున్నారు.8 నెలల నుంచి దేవస్థానం సిబ్బంది వసూలు చేస్తుంటే సుమారు రూ.1.5కోట్లు వచ్చింది. దీనిని బట్టి ఏడాదికి కనీసం రూ.2.5కోట్లు ఉంటుంది. ఇందులో జియస్‌టి,సియస్‌టిలు మినహాయించిన కనీసం రూ.1.75కోట్లు దేవస్థానంకు ఆదాయం వస్తుంది. అయితే ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగిస్తే కనీసం రూ.1.5కోట్లు వస్తే తప్ప ఆమోదించేది లేదని గత పాలనలో దేవాదాయశాఖ స్పష్టం చేసింది.దాంతో దేవస్థానమే ఉద్యోగులను నియమించుకొని వసూళ్ళు చేస్తున్నారు.ఈ నేపధ్యంలో గత నెలలో నిర్వహించిన టెండర్లలో రెండు టెండర్లు దాఖలయ్యాయి.దానిలో ఒక టెండర్ రూ.97లక్షలకు దాఖలు చేసారు.

# జగన్ బొమ్మల పిచ్చితో రూ.700కోట్లు దుర్వినియోగం

## - సమాచార మంత్రి కొలుసు పార్థసారథి



**విజయవాడ.ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యక్తిగత బ్రాండు ఇమేజ్ పెంచుకోవడానికి మాజీ సీఎం జగన్ ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసారని ఏపీ సమాచార ,పౌరసంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్ధసారధి వ్యాఖ్యానించారు.ఎక్కడ పడితే అక్కడ,ఆఖరికి ఉండరాని చోట కుడా బొమ్మల పిచ్చితో జగన్ వ్యవహరించారన్నారు.తనను ప్రమోట్ చేసుకోవడానికి ల్యాండ్ సర్వే రాళ్ళపైన బొమ్మలు వేయించుకున్నారన్నారు. వీటి విలువ రూ.700కోట్లు అన్నారు.వీటిని తీసి పక్కపెడుతున్నామన్నారు. ప్రచారానికి పెట్టిన రూ.వేల కోట్లు పెడితే కొన్ని ప్రాజెక్టులు కట్టుకునే వాళ్ళం,మంచి రహదారులు నిర్మించుకునే వాళ్ళమన్నారు.సచివాలయం మీడియా ప్రచార ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడారు.మంత్రిమండలిలో జరిగిన అంశాలను వివరిస్తూ ఆయన గత ప్రభుత్వ విధానాలపై విరుచుకుని పడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజలను జగన్ భయపెట్టారన్నారు.

జగన్ బొమ్మతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు వెనక్కి తీసుకుంటా మన్నారు. మళ్ళీ కొత్తవి ఇస్తామన్నారు. భూముల సర్వేతో భూయాజ మానుల్లో ఆందోళన పెరిగి, గ్రామాల్లో వివాదాలకు దారి తీస్తాయన్నారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు పలు పంక్షేమ పథకాలను అందించాలని నిర్ణయించామన్నారు.

ఈ రోజు చేనేత కార్మికుల దినోత్సవమన్నారు. వారందరికి తన శుభాకాంక్షలన్నారు.అందురు చేనేత వస్త్రాలను ధరించాలన్నారు.

# బాడంగి ఎయిర్‌ఫోర్స్‌కు పూర్వవైభవం వచ్చేనా?

## - రెండవ ప్రపంచయుద్ధంలో కీలక పాత్ర - కేంద్ర దృష్టికి తీసుకువచ్చిన కూటమి ప్రభుత్వం

**(బొబ్బిలి/ప్రభాతవార్త)** రెండవ ప్రపంచయుద్ధంలో కీలకంగా వ్యహరించి దేశభద్రతకు వెన్నుదన్నుగా నిలిచిన బాడంగి రాయల్ ఎయిర్‌ఫోర్స్ స్థావరం కనుమరుగైంది. రన్‌వే, శిథిలాలు మాత్రమే గత వైభవానికి చిహ్నంగా నిలిచాయి. విజయనగరం జిల్లా బొబ్బిలి నియోజకవర్గంలోని బాడంగి ఎయిర్‌ఫోర్స్ స్థావరం గురించి గత తరాలు చెబితేనే గాని దాని ప్రాముఖ్యత వెలికి రాని దీనస్థితిలో ఉంది. ప్రస్తుతం కేంద్ర ఏవియేషన్ మంత్రిగా ఉత్తరాంధ్రకు చెందిన కింజరపు రామ్మోహన్‌నాయుడు బాధ్యతలు స్వీకరించడం, పార్లమెంటు సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు ఈ అంశాన్ని ప్రస్తావించడంతో ఈ స్థావరం తిరిగి ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్న ఆశలు చిగురిస్తున్నాయి. బొబ్బిలి నియోజకవర్గం రాజాం సాలూరు రహదారి



మార్గంలో ఆకులకట్ట అనే గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో బాడంగి ఉంది. మొదటి యుద్ధ సమయంలో బంగాళాఖాతం తీరం వెంబడి యుద్ధ విమానాలు సంచరిస్తూ ఉండేవి. భువనేశ్వర్, హైదరాబాద్ మినహా వేరే ప్రాంతాలు యుద్ధ విమానాలు దిగేందుకు అవకాశం ఉండేది కాదు. విశాఖపట్నం విమానాశ్రయం రక్షణ అవసరాల కోసం మాత్రమే ఉపయోగపడేది. ఈ సమయంలో శత్రు సైనికులకు తెలియకుండా కనీస ఆనవాళ్లు ఉనికి కనిపెట్టకుండా ఉండేలా తూర్పుతీరానికి సమీపంలో రాయల్ ఎన్‌ఫీల్డ్‌ను నిర్మించేందుకు అనువైన ప్రాంతంగా అప్పటి బ్రిటీష్ పాలకులు నిర్ణయించారు. 1939-45 మధ్య కాలంలో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైంది. ఐరోపా దేశాల్లో అగ్రరాజ్యాల కూటమి తరుపున జర్మనీ, ఇటలీ దేశాలు యుద్ధంలో భాగస్వామ్యం అయ్యాయి. అదే సమయంలో జపాన్ తూర్పు ఆసియా ఖండంపై దృష్టి సారించింది. అప్పటికే సింగపూర్ దాదాపుగా జపాన్ వశమైంది. అక్కడి నుంచి తూర్పు బంగాళాఖాతం తీరం వెంబడి బెంగాల్‌లో ఈస్ట్ ఇండియా స్థావరాలపై దాడి చేయాలన్నది జపాన్ వ్యూహం పన్నింది. ఈస్ట్ ఇండియా కంపెనీని తమ చేతుల్లోకి తీసుకుంటే భారత్ తమ వశం అవుతుందని జపాన్ భావించింది. ఈ తరుణంలో జపాన్ నుంచి ముప్పు తప్పదని భావించిన ఆంగ్లేయులు పెద్ద సంఖ్యలో యుద్ధ విమానాలను మోహరింపశారు. యుద్ధ విమానాల కదలికను గుర్తించే అత్యాధునిక రాడార్ యంత్రాలను జపాన్ సమకూర్చుకుంది. ఈ తరుణంలో 1940లో బాడంగి వద్ద ఎయిర్ ఫీల్డ్‌ను నిర్మిస్తే జపాన్‌ను ఎదుర్కొవచ్చని భావించిన ఆంగ్లేయులు పరిసర ప్రాంతాలకు చెందిన 600 మంది కూలీలతో ఎయిర్ ఫీల్డ్ నిర్మాణం చేపట్టింది. బ్రిటన్‌కు చెందిన ఇంజనీర్ల పర్యవేక్షణలో ఏడు అంగుళాల మందంతో రెండు రన్‌వేలను కేవలం సంవత్సర కాల వ్యవధిలో నిర్మించారు. రెండవ ప్రపంచ యుద్ధం చివర్లో ఈ ఎయిర్ ఫీల్డ్ పూర్తి స్థాయిలో అద్భుత సేవలందించింది.

# పాత బ్రాండ్లు తీసుకొచ్చేందుకు ప్రాధాన్యం:మంత్రి కొల్లు రవీంద్ర

**సచివాలయం,ఆగస్టు 07,ప్రభాతవార్త :** ప్రజల ప్రాణాలు హరిస్తున్న కల్తీ మద్యం బ్రాండ్ల నుండి విముక్తి కలిగించేలా త్వరలోనే మెరుగైన పాలసీ తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని రాష్ట్ర గనులు,భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.సచివాలయంలో మద్యం తయారీ ఎంఎన్‌సి కంపెనీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత నాటి పాలకులు మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకొని ప్రజల ప్రాణాలు హరించారు. సంక్షేమ పథకాలకు,మద్యం అమ్మకాలకు ముడివేసి ప్రజల ఆదాయాన్ని హరించారు. అమ్మకాలకు, కొనుగోళ్ళకు సంబంధమే లేకుండా వేలకోట్లు దోచుకున్నారన్నారు. దేశమంతా డిజిటల్ పేమెంట్ల వైపు వెళ్తుంటే ఏపిలో మాత్రం క్యాష్ అండ్ క్యారీ విధానంలో మద్యం అమ్మకాలతో వేలకోట్లు లూటీచేశారు.రాష్ట్రంలో జరిగిన మద్యం అక్రమాలను త్వరలోనే బయటపెడతాం.అక్టోబర్ 1నాటికి నూతన మద్యం పాలసీని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నాం.

అందుకోసం మెరుగైన పాలసీల కోసం అధ్యాయనం చేస్తున్నాం, నాణ్యమైన మద్యం బ్రాండ్లను అందుబాటులోనికి తీసుకొచ్చేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

వార్త

యువకులుగా ఉన్నప్పుడు తప్పులు చేయడం, పెద్దవారయ్యాక జీవనపోరాటం, వృద్ధాప్యంలో విచారం ఇదే సాధారణంగా అందరి జీవితం.

-డిస్రేలీ

# రాజకీయ అవినీతే అసలు సమస్య!

ధర్మాధర్మాలు తెలియవని కాదు, మొదటిది వంటబట్టడం లేదు. రెండోది వదిలిపెట్టడం లేదు అన్నట్లుగా ఉంది అవినీతి విషయంలో పాలకపెద్దలు వ్యవహరిస్తున్నతీరు. ఏ కోణంలో చూసినా అవినీతికి పాల్పడడం ధర్మం కాదని అందరికి తెలిసిందే. పైగా అది చట్టప్రకారం నేరం కూడా. కానీ అవినీతికి పాల్పడేవారు దేశంలో కోట్ల సంఖ్యలో ఉన్నారు. అవినీతి నిర్మూలనకు దశాబ్దాల తరబడి ప్రయత్నాలు చేస్తున్నామని పాలకపెద్దలు చెప్పుకుంటున్నా అది అంతకంతకు పెరుగుతున్నదే తప్ప ఏమాత్రం తగ్గడం లేదు. దేశ ప్రధాని నరేంద్రమోడీతోసహా అనేక మంది ముఖ్యమంత్రులు అవినీతిపై యుద్ధమే ప్రకటించారు. అవినీతికి పాల్పడినట్లు రుజువైతే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ప్రకటిస్తున్నారు. ఎంత మంది నేతలు ఎన్ని రకాల విన్యాసాలతో చెప్పినా, హెచ్చరికలు జారీ చేసినా దేశంలో అవినీతి అంతకంతకు పెరిగిపోతున్నది. ముఖ్యంగా ఉన్నత స్థాయిలో జరుగుతున్న అవినీతికి అడ్డులేకుండాపోతున్నది. ఆ స్థాయిలో అరికట్టేందుకు గతంలో కొన్ని ప్రయత్నాలు చేసినా నిలువరించలేకపోతున్నారు. కిందిస్థాయిలో అవినీతిని అరికట్టేముందు ఉన్నతస్థాయిలో ముఖ్యంగా రాజకీయాల్లో అవినీతిని నియంత్రించే ప్రయత్నం చేస్తే బాగుంటుందనే అభిప్రాయం వెల్లడవుతున్నది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక ముఖ్యమంత్రి వ్యూహం ప్రకారం ఏకంగా ప్రత్యక్షంగా ఒక ప్రముఖ నాయకుడికే లంచం ఇచ్చి ఇంటికి పంపారు. అప్పట్లో అది పెద్ద సంచలనం అయింది. ఆ చర్యతో ఆ నాయకుడి రాజకీయ జీవితానికి ఫుల్‌స్టాప్ పడింది. గతంలో కొంత కాలం అధికారుల్లో నేతల్లో అవినీతి పట్ల కొంత భయాందోళనలు ఉన్నా అది క్రమేపీ సన్నగిల్లి గతంలో కంటే ప్రబలిపోయింది. గత రెండు, మూడు దశాబ్దాలుగా పరిశీలిస్తే అదుపు తప్పిపోయిందేమోననిపిస్తున్నది. ఆశయం, నైతిక విలువలు, మానవత్వం వంటివి రానురాను అడుగంటిపోతున్నాయి. ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందుతున్నది. దీంతో చేయరాని, చేయకూడని పనులకు కూడా ఒడిగడుతున్నారు. ఈ డబ్బు సంపాదనలో మంచి, చెడులు పట్టించుకోవడం లేదు. అందుకే ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాలు క్షేత్ర స్థాయిలో సంపూర్ణంగా అమలుకు నోచుకోలేకపోతున్నాయి. ప్రభుత్వాలు మారి కొత్త ప్రభుత్వాలు వచ్చినప్పుడు అంతకుముందున్న పాలకులపై అవినీతి ఆరోపణలు చేయడం, విచారణలు చేయించడం సర్వసాధారణమైపోయింది. వాటిలో కూడా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి రుజువులతో న్యాయస్థానాల ముందు దోషులుగా నిలబెట్టి శిక్షలు వేయించలేకపోతున్నారు. ఇక ప్రభుత్వాల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఉన్నతాధికారుల్లో కొందరు చేయివాటానికి అలవాటుపడుతున్నారు. సంక్షేమ పథకాల్లో కానీ, ఇటు ప్రాజెక్టుల నిర్మాణాల్లో కానీ ఇలా ఏ కార్యక్రమాలు తీసుకున్నా దేశవ్యాప్తంగా దళారులతో ఈ అవినీతి అధికారులు చేతులు కలిపి ప్రజా సొమ్మును భోంచేస్తున్నారు. ఇంజినీరింగ్ కాంట్రాక్టుల్లో కింది నుంచి పైస్థాయి వరకు పర్సెంటేజీలను నిర్ణయించి వసూలు చేసుకుంటున్న విషయం బహిరంగ రహస్యమే. అందుకే అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అవినీతి పెరిగే కొద్దీ అభివృద్ధికి తూట్లు పడక తప్పదు. అభివృద్ధి ముందుకు నడిస్తే అవినీతి వెనక్కి గుంజుకుంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అక్కడే ఏదో ఒక రూపంలో అవినీతి ఉంటుంది. తెలుగు రాష్ట్రాలతో సహా దేశవ్యాప్తంగా పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. లక్షలాది కోట్లరూపాయల ప్రజాసొమ్మును గుమ్మరిస్తున్నారు. ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, ఒకటేమిటి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా అవినీతిని నియంత్రించకపోతే లక్ష్యాలను సాధించలేరనేది అందరికీ తెలిసిందే. అవినీతిని అడ్డుకొని ప్రజాధనాన్ని కాపాడేందుకు ఏనాటి నుంచో ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఇందుకోసం అవినీతి నిరోధకశాఖలో రాష్ట్రాల వారీగా కేంద్రస్థాయిలో కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) నెలకొల్పారు. ఇవికాక మరెన్నో నిఘా విభాగాలున్నాయి. ఎన్నో చట్టాలు చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేశారు, చేస్తున్నారు. వేలాది మంది అధికారులను వలపన్ని పట్టుకుంటున్నారు. మరెందరినో ఆదాయాలకు మించిన ఆస్తులు కూడబెట్టినందుకు అరెస్టు చేసి జైళ్లకు పంపారు. కానీ అవినీతి మాత్రం తగ్గడం లేదు. ఊదురు గొట్టం వాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టం వాడు చల్లార్పుతున్నట్టుగా ఎంతమంది అధికారులను నియమించినా, ఎంతమందిపై చర్యలు తీసుకున్నా అవినీతిని నియంత్రించలేకపోతున్నారు. గతంలో ఉన్న జంకుభయం ఈ అవినీతి అధికారుల్లో రానురాను సన్నగిల్లుతున్నది. కీలక పదవులు నిర్వహిస్తున్న కొందరు ఉన్నతాధికారులు, మరికొందరు రాజకీయ నేతల వల్లనే ఈ పరిస్థితి దాపురిస్తుందనే విమర్శలు కొట్టివేయలేం. ప్రజాసేవ ముసుగులో చెలామణి అవుతున్న కొందరు రాజకీయ నాయకులు అండదండలతో అవినీతి అధికారులు విజృంభిస్తున్నారనే వాదనను కూడా తోసిపుచ్చలేం. కొన్ని సందర్భాల్లో వారి రాజకీయ అధికార ధాటికి సమర్థులైన అధికారులు సైతం నిస్సహాయంగా ఉండిపోతున్నారు. దీనికితోడు ఎన్నో వ్యయప్రయాసలకులోనై ఎసిబి అధికారులు పట్టుకున్న కేసుల్లో అధికశాతం న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. ఇందుకు ఎన్నో కారణాలున్నాయి. అందుకే రాజకీయ అవినీతిని అరికట్టకుండా దేశం నుంచి దాన్ని పారద్రోలడం అంత సులభంకాదేమో.

నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయసంగతమైన మార్గం అవుతుంది.



తిరువళ్లువర్

వాణిజ్యం రాజ్యమేలేచోట నైతికత దిగజారుతుంది. వ్యాపారంలో వేసే తొలి తప్పటడుగు ఏమిటంటే వ్యాపారంలో అడుగు పెట్టడమే.



బెంజిమెన్ ఫ్రాంక్లిన్

# ప్రజావాక్కు



## పాడుబడ్డ 'బంగ్లా'తో జాగ్రత్త!

భారత్ పొరుగుదేశం, మిత్రదేశం అయినా బంగ్లాదేశ్‌లో తీవ్రఅస్థిరత్వంనెలకొంది. కొన్నినెలలుగా పౌరుల ఆందోళనలు కొనసాగి, ప్రభుత్వ నిర్వాకంతో తీవ్ర రూపం దాల్చి, చివరకు ఆ ప్రధాని షేక్‌హసీనా దేశం విడిచిపారిపోయేంతగా గాడితప్పాయి. ప్రభుత్వం అధ్యక్షుడి కోరిక మేరకు సైన్యంపరిస్థితిని అదుపులోకి తెచ్చుకొని, తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు దిశగా వివిధ పక్షాలతో, విద్యార్థి నాయకులతో సంప్రదింపులుజరుపుతోంది. పొరుగుదేశం రాజకీయ పాలనా అస్థిరత్వంలో ఉండడం భారత్‌కుచేటు. మంచి స్నేహ సంబంధాల్ని కొనసాగించడానికి మనదేశం చాలా జాగ్రత్తగా అడుగులు వేయాల్సి ఉంది. ఎందుకంటే ఇప్పుడే గద్దెదిగిన షేక్ హసీనా ప్రభుత్వం మన దేశంతో మిత్రత్వం నెరిపింది. ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడ్డాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

## జీవో 117ను రద్దు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 117వల్ల పాఠశాలవిద్య అన్నివిధాల నష్టపోయింది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేరే విద్యార్థులసంఖ్య తగ్గిపోయింది. అధిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయి. అనేక పాఠశాలలో విద్యార్థులు లేక మూతపడే స్థాయికి చేరుకొంటున్నాయి. ఈ జీవో నెంబర్ 117ను రద్దు చేయాలని దాదాపు అన్నిఉపాధ్యాయ సంఘాలు ముక్తకంఠంతో డిమాండ్‌చేస్తున్నాయి. ప్రస్తుత కూటమిప్రభుత్వ ప్రతినిధులు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జీవో నెం బర్ 117ను రద్దుచేస్తామని, ఉపాధ్యాయుల పనిఒత్తిడి తగ్గిస్తామన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చాక జీవో నెంబర్ 117ను రద్దు చేయకపోగా అదే జీఓతో టీచర్ల పని సర్దుబాటు చేయడానికి పూనుకోవడం సమంజసం కాదు.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## కాళ్లరిగేలా తిరిగినా ఫలితం శూన్యం

ప్రజాపాలనల దరఖాస్తుల డేటా ఎంట్రీలో చాలా వరకు లోపాలు దొర్లాయి. ప్రధానంగా డేటాఎంట్రీమండల ప్రజా పరిషత్‌లో ఎంపిడిఓఆఫీస్‌లో తప్పుల తడకలుగా ఎంట్రీని డిపిఓకు ఫిర్యాదు చేసిన క్లర్క్‌పై చర్యలు లేవు. దీంతో అర్హులైన బీద ప్రజలు అనేక మందికి ప్రభుత్వ పథకాలు, అందకుం డాపోయాయి. వాటికి పరిష్కారం చూపాలి.

-సింగు. లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్‌జిల్లా

## వర్షపు నీటిని ఒడిసి పట్టాలి

మానవ అవసరాల కోసం నగరాలు, పట్టణాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. దీంతో మానవ అవసరాలకు తగినంత నీరు లభించడం లేదు. దీంతో నీటి సమస్య కూడా తీవ్ర రూపం దాల్చుతోంది. దేశరాజధాని ఢిల్లీ, బెంగళూరు వంటి నగరాల్లో నీటి ఎద్దడి ఏర్పడింది. ఆ నగరాల్లో ప్రజల నీటి కష్టాలు వర్ణింపశక్యంకాదు. వాతావరణ మార్పుల వల్ల వర్షాలు పడకపోవడం, భూగర్భజలాలు ఇంకిపోవడం, నీటిని సంరక్షించుకునే ప్రయత్నాలు చేయకపోవడం, నీటిని వృధా చేయడం తదితర కారణాలవల్ల జల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో భూగర్భజలాల నిల్వ పెరిగేలా చర్యలు తీసుకోవాలని పర్యావరణవేత్తలు కోరుతున్నారు. చెరువులు, కుంటలలో నిల్వ చేసిన నీటిలో చాలాభాగం ఆవిరిరూపంలో వృధా అవుతుంది. నీటిని భూమిలోకి ఇంకేలా చేయాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించాలి

పర్యావరణానికి ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల వినియోగం రోజురోజుకు పెరిగిపోతోంది. వీటి నియంత్రణపై రాష్ట్ర ప్రభుత్వంచేతులెత్తేసిందని చెప్పవచ్చును. ఎక్కడా నిబంధనల ప్రకారం వీటి వినియోగం జరగడం లేదు. ప్రభుత్వం చేసినచట్టం కాగితాలకే పరిమితమైపోయిందని కూడా చెప్పవచ్చును. అప్పుడప్పుడు చట్టాన్ని గుర్తు చేస్తూ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు నామ్కేవాస్తేగా తోపుడు బండ్లపై పూలు, పండ్లు, మిఠాయి, చిల్లర అంగళ్లలాంటి చిన్నచిన్న వ్యాపారులపై కేసులు నమోదు చేస్తూ ఉన్నారు. వీటిలో కూడా అధికారుల చేతివాటం స్పష్టంగా కనిపిస్తుంది. ఉత్పత్తి పరిశ్రమలపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారు.

-ఎస్.జైనుల్లా ఆబెద్దీన్ బాష, రాయచోటి

## సమస్యలు తీర్చండి

ఆధునిక సమాజంలో ఓపెన్ డిఫికేషన్ సిగ్గుచేటైన విషయం. పాఠశాలలకు టాయిలెట్స్ వాష్రూమ్స్ కట్టించి, మంచినీటి సౌకర్యం కల్పించి, ఆంగ్లమాధ్యమం ప్రవేశపెట్టింది గత ప్రభుత్వం. వీటి నిర్వహణ బాధ్యతను ఉపాధ్యాయి ఉపాధ్యాయులమీద ఉండేది. ఇప్పటి కూటమి ప్రభుత్వంలో ఉన్న విద్యాశాఖ మంత్రి ఫొటోలు తీసి అప్లోడ్ చేసే బాధ్యత నుంచి ఉపాధ్యాయి ఉపాధ్యాయులను తప్పించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యలు తీర్చుతామన్నారు. ఈ సమస్యలన్నింటిని తీర్చాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి


# ఆర్థిక అసమానతలు తగ్గించే బడ్జెట్ అవసరం

**యూనియన్ టాక్స్ వనరులను రాష్ట్రాల మధ్య అంతరం లేకుండా ఎవరికీ అన్యాయం జరగకుండా ఏ బేసిస్‌ను ఆధారం చేసుకొని పెంచాలన్నది ప్రతి బడ్జెట్ సమర్పణలోనూ ముఖ్యఅంశంగానే పరిణమిస్తున్నది. ఎక్కువ టాక్స్ సొమ్మును కేంద్రానికి ఇచ్చే రాష్ట్రాలకు ఎక్కువ షేర్‌ను ఇవ్వాలా? లేక సరిసమానంగా అన్ని రాష్ట్రాలకు ఉండే రీతిలో పంచాల్నా? అన్నదే! 16వ ఫైనాన్స్ కమిషన్ ఈముఖ్యమైన అంశంలో సరైన పరిష్కారం దిశగా నిర్మాణాత్మక, పారదర్శక మార్గాన్ని సూచిస్తుందని ఆర్థికనిపుణులు ఆశావాహదృక్పథంతో ఎదురు చూస్తున్నారు. అయితే కేవలం ఒకేరకమైన పంచేసూత్రాన్ని అన్నిరాష్ట్రాలకు వర్తించడంకుదరదు. రాష్ట్రాల అవసరాల మేర ఇబ్బందుల మేర అన్నిరాష్ట్రాలను సమానంగా అభివృద్ధి పథంలో తీసుకొనివెళ్లాలనే ఏకైక లక్ష్యంతో గ్రాంట్స్‌ను న్యాయపరంగా పంచినప్పుడే ఫెడరిలజిమ్ మూలసూత్రానికి అర్థమూ, ప్రయోజనమూ చేకూర్చినట్లు అవుతుంది.**



రావులపాటి సీతారాంరావు

బడ్జెట్‌ను ఏవిధంగా బాలెన్స్ చేయాలో ప్రతి గృహిణికి తెలుసు. ఆదాయం ఎంత? ఖర్చు ఎంత? ఏమైనా మిగులుతున్నదా, అప్పులు చేసి ఇల్లు గడపాల్నా అన్నదే ప్రతి కుటుంబ ఆర్థిక స్థితిగతులను చక్కదిద్దే గృహిణి ప్రతినెలా చేసే పని. అదే జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో బడ్జెట్ వ్యవహారం హంగామాతో కూడుకున్నది. ప్రభుత్వాలూ, ప్రతి పక్షాలూ, బడ్జెట్ లెజిస్లేచర్‌లో ప్రవేశ పెట్టిన తర్వాత చేసే విశ్లేషణలూ అధ్యయనాలూ ఇంతా అంతా కాదు. అసలు కిటుకు తెలియనివారికి బడ్జెట్ ఒక బ్రహ్మపదార్థం. నిర్మలా సీతారామన్ కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత అటు మీడియా ఇటు ఆర్థిక నిపుణులు దేశంలో చర్చోపచర్చలతో తలలు వేడెక్కించుకుంటున్నారు. నిజానికి రచ్చబండ దగ్గర గ్రామస్తులు పంట కాలంలో పండిన ధాన్యం హెచ్చుతగ్గులు, పెరిగిన లేదా ఆదాయం తరిగినదా అని లెక్కలు చూసుకోవటం సులభంగా అర్థం అవుతాయి కానీ జాతీయ స్థాయిలో బడ్జెట్ లెక్కలు మహామహులకు కూడా అంతుపట్టడం కష్టం అని సామాన్యులు అనుకోవటాన్ని తప్పుపట్టాల్సిన అవసరం లేనే లేదు. బడ్జెట్ ఈ మధ్య ఆర్థిక మంత్రి లోక్‌సభలో ప్రవేశపెట్టిన తర్వాత ప్రతిపక్ష ముఖ్యమంత్రులు చివరకు నీతి ఆయోగ్ సమావేశాన్ని కూడా నాన్-ఎన్‌డియే రాష్ట్రాలను బడ్జెట్ ఎలకేషన్స్ విషయంలో ఎన్‌డియే ప్రభుత్వం వివక్ష చూపుతున్నదని బహిష్కరించాయి కూడా! ఆర్థిక విధానాలు సరళీకృతం అయిన తర్వాత, బడ్జెట్ రాష్ట్రాల వారీ పెంపకాల ప్రాధాన్యత తగ్గుమొహం పట్టింది. పబ్లిక్ సెక్టర్, ప్రైవేట్ సెక్టర్లను విడిగా ఆర్థిక నిపుణులు దాదాపు చూడడం తగ్గించారు. ఆర్థిక సరళీకృత విధానాలు (ఎకనామిక్ లిబరలైజేషన్)రంగంలో ప్రవేశించిన తర్వాతఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్, నాన్ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ ప్రాముఖ్యత రాష్ట్రాలకు కేంద్రం బడ్జెట్‌లో చేసే పంపకాల్లో పెరిగింది. టాక్స్‌ల ద్వారా కేంద్రానికి రాష్ట్రాల ద్వారా వచ్చే డబ్బులు కేంద్రం విచక్షణాధికార నిర్ణయాల ప్రకారం రాష్ట్రాలకు సమకూర్చిన అప్పులమీద వచ్చే వడ్డీ ఆదాయంప్రాముఖ్యతను సంతరించుకుంటున్నాయి. డిస్క్రిషనరీ గ్రాంట్స్‌లో ఏ లెక్క ప్రకారం రాష్ట్రాలకు ఇచ్చేది ఎంత మోతాదులో ఇచ్చేది, విధాన నిర్ణయాలు లేకపోవడం వల్ల కేంద్రం కొన్ని రాష్ట్రాలకు మరింత సహాయ పడే విధానం విమర్శల పాలవుతున్నది. ఈ పదేళ్లలో కొన్ని సెలెక్టడ్ రాష్ట్రాలకు మాత్రమే కేంద్రం ప్యాకేజీలు ఇచ్చినట్లుగా ప్రకటనలు ఉన్నాయి. ఎందుకు కేవలం ఈ రాష్ట్రాలకు మాత్రమే పాక్యేజీ రూపంలో ఆర్థిక సహకారం ఇవ్వడం జరిగిందనే విషయాన్ని తులనాత్మకంగా పరిశీలిస్తే కారణాలు అవగతం కావటం లేదు. కేవలం రాజకీయ నిర్ణయంగానే ఈ వెసులుబాటు జరిగిందని అనుకోకతప్పదు. పదేళ్లకు ముందున్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే ప్లానింగ్ కమిషన్ రాష్ట్రాల విషయాలలో కొన్ని రాష్ట్రాలకు మాత్రమే ఆర్థిక వెసులుబాటు అం



దించిన స్థితిలేదు. 42 శాతం రాష్ట్రాలకు ఆర్థిక షేరు పెంచడం నీతి అయోగ్‌ను ఎన్.డి.ఏ ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్ బదులుగా తీసుకొని వచ్చినతర్వాతనే జరిగింది. రాష్ట్రాలు డబ్బు ఒకేసారి పెద్దమొత్తంలో లభ్యపడటం వలన స్పష్టమైన ప్రణాళికలతో అవసరాలకు వినియోగించుకోవచ్చన్న వెసులుబాటు ఈవిధంగా కేంద్రం కల్పించినట్లయింది. ప్లానింగ్ కమిషన్ కానిస్టిట్యూషనల్ బాడీ కాకుండానే వ్యవహరించింది. అని ఇంతకు పూర్వం కూడా విమర్శలుండేవి. అంతమాత్రాన ప్లానింగ్ కమిషన్ అప్పట్లో చేసిన మంచి పనులు కాదనలేము. పబ్లిక్ ఇన్వెస్టిమెంట్ ద్వారా రాష్ట్రాలలోని అసమానతలను తొలగించడమే కాకుండా కేంద్రం రాష్ట్రాల మధ్య ఆర్థికవిషయాలలో వారధిగా ఉపయోగపడింది. ఏవైనా వ్యవహారాలు, ఆర్థిక సందేహాలు తలెత్తుతే రాష్ట్రాలు నివృత్తి చేసుకోవడానికి ప్లానింగ్ కమిషన్ ఒక 'ఫోరమ్'గా ఉపయోగపడింది. నీతి అయోగ్ రోల్ ఆవిధంగా లేదు. అప్పుడున్న నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌ను కూడా ఎన్.డి.ఏ ప్రభుత్వం తొలగించింది. నీతి అయోగ్ కేవలం సమాలోచనల వ్యవస్థగానే రూపుదిద్దుకున్నది. స్పష్టమైన అధికారాలు నీతి అయోగ్ విషయంలో ఎన్.డి.ఏ ప్రభుత్వం నిర్వచించలేదు. కొందరు ఆర్థిక నిపుణులు కొత్తగా విశ్వసనీయమైన సంస్థను నీతి అయోగ్ స్థానంలో కేంద్రప్రభుత్వం ఏర్పరచాలని కోరుతున్నారు. రాజకీయంగా ప్రభావితం కాకుండా రాష్ట్రాలూ, కేంద్రం మధ్య ఆర్థిక విభేదాలను సరిదిద్దటమేకాకుండా పారదర్శకంగా ట్రాన్స్‌పరెంట్‌గా సమస్యలను పరిష్కరించే సంస్థ ఉండాలని కొందరు అభిలషిస్తున్నారు. అన్నింటికంటే మించి రాష్ట్రాలకు ట్రాన్స్‌వర్ చేసే డబ్బుల షేర్ విషయంలో (ఫైనాన్స్ కమిషన్ సూచించనవికాకుండా) విచక్షణాధికారం లేని రూల్స్‌ప్రకారం నిర్ణయాలు జరగాలని కోరుతున్నారు. మేజర్‌పన్నుల కలెక్షన్సు కొన్ని ప్రముఖ బిజినెస్ ప్రాంతాలలోనే జరుగుతాయి. కలెక్షన్స్ ఆధారంచేసుకొని టాక్స్‌ల ద్వారా వచ్చే డబ్బును పంచడం జరుగుతే కొన్ని రాష్ట్రాలు అసమానతలకు గురిఅవక తప్పదు. పర్‌కాపిటా ఇన్‌కమ్‌ను ఆధారం చేసుకొని పన్నుల డబ్బును రాష్ట్రాలకు పంచినా వనరుల పంపకంలో పెద్దఎత్తున అసమానతలు చోటు చేసుకుంటాయి. రాష్ట్రాలలో అవసరాలు భిన్నంగా ఉంటాయి. అందుకే టాక్స్‌ల రూపంలో వచ్చే డబ్బును రాష్ట్రాల మధ్య, ఆర్థిక అవసరాలకు అనుగుణంగా పంచటం కేంద్రానికి బృహత్కరమైన సమస్యగానే ప్రతి సంవత్సరం బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడు తలెత్తుతున్నది. యూనియన్ టాక్స్ వనరులను రాష్ట్రాల మధ్య అంతరం లేకుండా ఎవరికీఅన్యాయం జరగకుండా ఏ బేసిస్‌ను ఆధారం చేసుకొని పెంచాలన్నది ప్రతి బడ్జెట్ సమర్పణలోనూ ముఖ్యఅంశంగానే పరిణమిస్తున్నది. ఎక్కువ టాక్స్ సొమ్మును కేంద్రానికి ఇచ్చే రాష్ట్రాలకు ఎక్కువ షేర్‌ను ఇవ్వాలా? లేక సరిసమానంగా అన్ని రాష్ట్రాలకు ఉండే రీతిలో పంచాల్నా? అన్నదే! 16వ ఫైనాన్స్ కమిషన్ ఈముఖ్యమైన అంశంలో సరైన పరిష్కారం దిశగా నిర్మాణాత్మక, పారదర్శక మార్గాన్ని సూచిస్తుందని ఆర్థికనిపుణులు ఆశావాహదృక్పథంతో ఎదురుచూస్తున్నారు. అయితే కేవలం ఒకేరకమైన పంచేసూత్రాన్ని అన్నిరాష్ట్రాలకు వర్తించడంకుదరదు. రాష్ట్రాల అవసరాల మేరఇబ్బందుల మేర అన్నిరాష్ట్రాలను సమానంగా అభివృద్ధి పథంలో తీసుకొనివెళ్లాలనే ఏకైక లక్ష్యంతో గ్రాంట్స్‌ను న్యాయపరంగా పంచినప్పుడే ఫెడరిలజిమ్ మూలసూత్రానికి అర్థమూ, ప్రయోజనమూ చేకూర్చినట్లు అవుతుంది. గృహంలో ఇల్లాలు సమదృష్టితో అందరిపిల్లలకూ ఆర్థిక అవసరాలు తీర్చటమే కాకుండా వారిఅభివృద్ధికి తెలియకుండానే ఆర్థిక ప్రణాళికను అమలు చేస్తుందో అదేవిధంగా కేంద్రం అమలుచేయాలి. అప్పుడే 2047లో ముందువరసలో మనదేశం ఉంటుంది. •

# అస్థిరతకు, సంక్షోభానికి భారత్ దూరం

కనుమ ఎల్లారెడ్డి

భారత్ ప్రపంచంలోనే ఓ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ప్రతిదీ క్రమశిక్షణ, నిబద్ధతతో జరుగుతాయి. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలే దానికి ఉదాహరణ. ఒక స్వయం ప్రతిపత్తి ఉన్న ఎన్నికల సంఘం భారత్‌లో జరిగే ఎన్నికలను పర్యవేక్షిస్తుంది. ఆసియా ఖండం చాలా పెద్దది. అది తూర్పు ఆసియా, ఆగ్నేయ, దక్షిణ, నైరుతి, యూరేషియా అని ఉంది. దక్షిణ ఆసియాలో మొత్తం ఏడు దేశాలు. వాటిలో భారత్ పెద్దది. మొత్తం ఆసియా ఖండంలో చైనా పెద్దదేశం. దక్షిణ ఆసియా వైపు చూస్తే మన పొరుగున ఉన్న పాక్, శ్రీలంక దేశాలలో రాజకీయ అస్థిరత, సంక్షోభం ఇటీవల చూశాం, చూస్తున్నాం. ఆయా దేశాలలో నిలకడలేని తనం గోచరిస్తుంది. పాలకులు పరిపాలన సామర్థ్యం లేనివారు అనిపిస్తోంది. ఇది క్రమంగా నేపాల్‌కు కూడా పాకింది. అక్కడ రాజకీయ సంక్షోభం వెలుగు చూసింది. ప్రపంచ దేశాలలో ఏదో ఒక చోట రాజకీయ పోకడలు కానవస్తున్నాయి. భారత్‌లో ఎన్నడూ అటువంటి నేపథ్యంలేదు. ప్రభుత్వాలు కూలిపోవడం, పాలకుల నివాసాలను నిర్బంధం చేయడం, దౌర్జన్యంగా జొరబడటం, పాలకులు పలయానం చేయడం ఎప్పుడూ జరగలేదు. ఏ సమస్యకైన చర్చలే పరిష్కారం. మాటలలో చిత్తశుద్ధి, సౌమ్యం అవసరం. అది సదరు దేశాలకు లేదు. ఇటీవల తాజాగా పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో తీవ్రఅస్థిరత్వం ఏర్పడింది. ఆదేశ మాజీ ప్రధాని హసీనా భారత్‌కు అత్యంత ఆప్తురాలు. హసీనా స్వయంకృతమే ఆమె మెడకు చుట్టుకుంది. స్వాతంత్ర్యసమర యోధుల కుటుంబాలలోని వారసులకు ఇచ్చే రిజర్వేషన్‌లో అక్రమాలు జరిగాయని, హసీనా పార్టీ వారే లబ్ధిపొందారు అని బంగ్లా ప్రజలు పెద్దఎత్తున నిరసన తెలియచేశారు. అది ప్రళయ జ్వాలగా మారి, విధ్వంసంగా రూపాంతరం చెందింది. ప్రజలు ఓ కెరటంలా హసీనా నివాస భవనంలోకి ప్రవేశించి నానా యాగి చేశారు. వారి ధాటికి తట్టుకోలేక హసీనా దేశం విడిచి, భారత్ చేరుకున్నారు. చేరుకున్నారు అని అనడం కంటే బంగ్లా ప్రజల మాటలలో పారిపోయింది అనడం సబబేమో. ప్రస్తుత బంగ్లాదేశ్ పరిస్థితులు అన్ని భారత్ నిశితంగా గమనిస్తోంది. హసీనా భారత్‌కే రావడం అంటే తలదాచుకోవడానికే దేశంలో కూడా ఆమెకు ప్రవేశం కష్టం. భారత్ అందరిని, అన్ని దేశాలను సమంగా చూస్తుంది. శరణార్థులకు భారత్ స్వర్గధామం. తలదాచుకోవడానికి వచ్చిన ఎవరిని భారత్ తిరస్కరించదు. వారికి ఆశ్రయం కల్పిస్తుంది. అయితే బంగ్లాలో జరిగిన రాజకీయ అస్థిరతలో భారత్ హస్తం లేనే లేదు అనేది నగ్నసత్యం. బంగ్లాలో రాజకీయ కారణాలుంటే, పాక్‌లో కరవు ఏర్పడింది. డబ్బు సహాయం కోసం భారత్‌ను అది అడగలేదు. భారత్ అభివృద్ధి పథంలో వెళుతుంటే మనం కరవుబారిన పడ్డామని ఆ దేశనాయకులు భావిస్తున్నారు. భారత్ మాత్రం మానవతాదృక్పథంతో వ్యవహరిస్తుంది. ఎన్నో దేశాలు భారత్ నుంచి లబ్ధిపొందాయి. కరోనా సమయంలో భారత్ చేసిన సహాయమెవరూ మరువరు. భూటాన్ దేశానికి సొంత నిధులతో అక్కడ వైద్యశాలను కట్టించింది. విశ్వంలో ఎక్కడ అస్థిరత, సంక్షోభం ఏర్పడినా భారత్‌లో అటువంటి పరిస్థితి ఉండదు, రాదు. ఎందుకంటే భారత్‌లో మంచిపాలనా సామర్థ్యం కలిగిన నాయకులున్నారు. దేశ సంక్షేమం, పౌరుల భద్రత ముఖ్యమనే దిశలో భారత్ సాగుతుంది. అదే దేశానికి పెద్ద ఆస్తి. •

# బడి భద్రత, బాలలకు భరోసా సాధ్యమేనా?



మల్లాడి శ్రీనగేష్

బడి అంటే నిండా పిల్లలతోనిండి కళకళలాడుతూ సంబరంగా ఉంటుంది. చదువుతోబాటు స్నేహితుల మధ్య ఓ ఆహ్లాదకర వాతావరణంలోఆడుతూ పాడుతూ ప్రపంచాన్నే మరచిపోయి ప్రగతి బాటలో వడివడిగా అడుగులు వేస్తూ బంగారు భవిష్యత్తును అందుకోవడానికి గురువులసమక్షంలో గురుతర బాధ్యతతో అక్షరాల సమూహంలా ఒకరికొకరు సంతోషాల సంబరాలతో పాఠశాలలోమధురమైన బాల్యాన్ని గడపడం ఇప్పటి పెద్దలకు పిల్లలకు నిత్యం నెమరు వేసుకొనే నిజమైన స్వేచ్ఛా సామ్రాజ్యం. స్నేహితులంటే ప్రాణం, గురువులంటే భయం, భక్తి, తల్లిదండ్రులకన్నాతన తోటి స్నేహితులే మిక్కిలి ఎక్కువ అనుకొని తమ కష్టాలను, ఇష్టాలను పంచుకొని తమ వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేసుకొనే ప్రాంగణం బడి. బడి భద్రంగా ఉంటేనే బాల్యం మరింత భరోసాగా ముందుకు సాగుతుంది. ఒకప్పటి పాఠశాలలు ఊరు చివరఉన్నా ఆ ఊరు ప్రజలంతా తమ బడిని గుడి కన్నా పదిలంగా కాపాడుకుంటూ ఒక సామాజిక బాధ్యత అనే కంచెతో ఎటువంటి స్వార్థచింతన లేకుండా కాపాడుకొనేవారు. అప్పట్లో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలే ప్రధానం. అందరినీ అక్షరాస్యతతో తీర్చిదిద్దే ఒకే ఒక్క సామాజిక చైతన్య కేంద్రం బడి. అందుకే బడి అంటే భావి భారత నిర్మాణానికి పునాది అని, భావి పౌరులను తీర్చిదిద్దే ఒక దివ్యమైన కేంద్రమని అందరూ భావించి సేవించేవారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలతో ప్రైవేట్ యాజమాన్య పాఠశాలలు మనుగడలోకి వచ్చాయి. అయితే ఈ మార్పు విలువలతో కూడిన చదువుకన్నా ఉపాధిసాధించే కేంద్రాలుగా వాణిజ్యధోరణిలో వ్యాప్తి చెందుతున్నాయి. ఈ పరిణామ క్రమంలో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు విద్య, విలువలు, జీవన నైపుణ్యాలు, సాంప్రదాయాల వంటి అదనపు సిలబస్‌తో పాఠ్యాంశాలనురూపొందించి నిర్వహిస్తున్నప్పటికీ బయట ఉన్న ప్రపంచం, పోటీ, వాణిజ్యం, మార్కెట్, డిమాండ్, విలువల కన్నా విలువైన ఉద్యోగం లేదా ఉపాధి వైపుపరుగెత్తడం వాస్తవానికి అందరికీ తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్యాలకు ఓపెద్ద పరీక్ష. ఈ క్రమంలో ఎన్నో తప్పిదాలు జరుగుతున్నాయి. పిల్లల రక్షణ, భద్రత, విలువల పట్ల అవగాహన, జీవన నైపుణ్యాల సాధన, అభిప్రాయ వ్యక్తీకరణ, భాగస్వామ్యం తనకు తాను తన భవిష్యత్తు నిర్ధారించుకునే వెసులుబాటు ఇవన్నీ కొరవడ్డాయి. పోటీ ప్రపంచానికి సంసిద్ధత తప్పితే విద్యార్థి ఇష్టాలకు, తాను ఎంచుకొన్నమార్గానికి, చదవదలచిన కోర్సు వంటి విషయాలు కనుమరుగైపోతున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాలభద్రత అనే విషయం అంత ముఖ్యమైన అంశంగా చాలా మంది భావించినప్పటికీ బాలల భవిష్యత్తరాల పౌరులుగా మలచబడేది పాఠశాలలోనే కనుక ప్రతి బడిభద్రతా అంశాలతో ముడిపడి ఉండాలి. అంతేకాదు పాఠశాల భద్రత పట్ల విజ్ఞానమే కాదు నైపుణ్యాలను కూడా ఆకళింపచేసుకొనేలా విద్యార్థులను, పాఠశాల యాజమాన్యాలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనా, ప్రభుత్వ పాఠశాల యాజమాన్యాలపైనా ఆధారపడి ఉంది. భద్రత లేదా జీవన నైపుణ్యాల నేర్పరితనాన్ని చిన్నప్రాయం నుండి అనగా కనీసం 3వ తరగతి నుండి ప్రారంభం కావాలి. ఎందుకనగా మునుపటి పరిస్థితులను పోల్చుకుంటే పాఠ



శాల భద్రత ప్రస్తుత కాలంలో చాలా ప్రధానంగా చూడాలి. ఎందుకంటే పిల్లలు బడిలో, బడి బయట ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని ఎలా ఎదుర్కోవాలి, రక్షణ సంబంధం అంశమైతే ఎవరిని సంప్రదించాలి అనే విషయాలు, వాటి సమాచారం చాలా ముఖ్యం. అయితే పాఠశాల భద్రతను హోమ్ టు స్కూల్, స్కూల్ టు హోమ్ అనే దృక్కోణంలో భద్రతను పరిశీలించాలి. పిల్లలు ఇంటి నుండి బయల్దేరినప్పటి నుండి బడికి చేరేవరకు, తిరిగి ఇంటికి చేరేవరకు భద్రతను పర్యవేక్షించడం అందరి బాధ్యతగా అనగా పాఠశాల యాజమాన్యం, విద్యాశాఖ, పోలీసు, ఆరోగ్యశాఖ, స్త్రీశిశు సంక్షేమ శాఖ, రవాణాశాఖ, ఆర్.టి.ఓ వంటి పలు శాఖలు కలసికట్టుగా పిల్లల భద్రత, రక్షణ విషయాల్లో పటిష్టమైన ప్రణాళికల ద్వారా పగడ్బంది ఏర్పాటుచేయడం తప్పనిసరి. కేంద్ర ప్రభుత్వ జాతీయ విపత్తుల నిర్వహణ యాజమాన్య సంస్థ2016లో విడుదలచేసిన మార్గదర్శకాల ప్రకారం పాఠశాల, విద్యార్థుల భద్రత అనేది ఇంటి నుండి బడికి, బడి నుండి ఇంటికి అనే దృక్కోణంలో చూడాలి అని తదనుగుణమైన సూచనలు చేశారు. దీనిని కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రణాళికలు సిద్ధం చేసి అమలుకు తగిన యంత్రాంగాలను ఏర్పరచడం తదనుగుణమైన ఉత్తర్వులను జారీ చేసింది. దీనికి ప్రధాన కారణాలు అనేకం. గతంలో జరిగిన ప్రమాదాలు, పెద్ద సంఖ్యలో పిల్లలు ప్రాణాలు కోల్పోవడం వంటి పరిస్థితులు. 2001లో గుజరాత్ భూకంపంవల్ల కుచ్ జిల్లాలో 400 మంది పిల్లలు రిపబ్లిక్ డే ర్యాలీ సందర్భంగా ప్రాణాలు కోల్పోవడం, 2004లో కుంభకోణంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటన ద్వారా 84 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. 2017లో ఉత్తరాదిలో వచ్చిన వరదలవలన 18వేల పాఠశాలలు ముప్పునకు గురయ్యాయి. 2017లో ర్యాన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఒక విద్యార్థి మర్డర్‌కారణంగా మరణించడం వంటి విపత్కర పరిస్థితులు పాఠశాల భద్రత చాలా ప్రధానమైనదిగా పరిగణించడమే కాక తగిన ప్రణాళికలను చేయడమే కాక ఆయా రాష్ట్రాలు వివిధ భద్రతా కార్యక్రమాల పట్ల నిమగ్నమయ్యారు. పాఠశాల ప్రధాన లక్ష్యం ప్రాణనష్టం లేకుండా చూడడం, పిల్లల పాఠశాల దినాలు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవడం తద్వారా పాఠశాలలు విపత్తులు అనగావరదలు వంటి పరిస్థితుల్లో కూడా పిల్లల చదువుకు ఆటంకం, వివిధ విపత్తులవల్ల భయభ్రాంతులై మానసిక ఆందోళనలకు గురయ్యే పిల్లలకు కౌన్సిలింగ్ ద్వారా మానసికస్థైర్యాన్ని అందించడమే కాకుండా వారి ఆరోగ్యం వంటి విషయాలపై పాఠశాలలు, స్థానిక సంస్థలు, సమాజం కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవశ్యకతను కూడా కేంద్రవిపత్తుల నిర్వహణ, యాజమాన్య సంస్థ వక్కాణించింది. విపత్తులలో పిల్లల ప్రాధాన్యతతో నష్టాన్ని తగ్గించేందుకు 'చైల్డ్ సెంట్రిక్ డిసాస్టర్ రిస్క్ రిడక్షన్' పేరిట ఒక ప్రత్యేక విభాగాన్ని కూడా ఏర్పరచి దేశ వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు, కీలకస్వచ్ఛంద సంస్థల కార్యకర్తలకు పాఠశాల భద్రతలో తీసుకోవాల్సిన కీలక అంశాలతోపాటు విపత్తులు సంభవించకముందు, సంభవించినప్పుడు బాలలను ఎలా రక్షించాలి అనే అంశాలతో పాటు బాలలులేదా సమాజం విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యాలను సంసిద్ధతను ప్రత్యేకంగా పొందుపరించింది. ప్రస్తుతం పిల్లలు సాధారణంగా పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరత వలన ఎదుర్కొంటున్న సమస్యలను పరిగణనలోకి తీసుకొని నివారణోపాయాలు తీసుకోవాల్సిన చర్యలను శిక్షణల ద్వారా ఆయా శాఖాధికారులకు సమాచారాన్ని తగిన నైపుణ్యాలను జాతీయ విపత్తునిర్వహణ యాజమాన్యసంస్థ, బాల్‌రక్షా భారత్‌గా పిలవబడే సేవ్ ది చిల్డ్రన్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా వివిధ శాఖాధికారులను చేపట్టాల్సిన కార్యక్రమాల పట్ల సమాయత్తపరుస్తున్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాలను పునరుద్ధరించేలా ప్రణాళికలు, నిధులు ఏర్పాటు, పిల్లలకు సురక్షిత తాగునీరు సరఫరా, పారిశుధ్య నిర్వహణలో భాగంగా బాలికలకు ప్రత్యేకంగా మరుగుదొడ్ల ఏర్పాటు, ఆటలకు అనుకూలంగా క్రీడా రంగాన్ని ప్రోత్సహించడం, పిల్లలకు రక్షణ కవచంగా ప్రహరీ గోడ ద్వారా ఒక ప్రత్యేక వాతావరణాన్ని కల్పించాలి. పాఠశాల భద్రత ప్రభుత్వానిదేకాదు అందరూ కలిసికట్టుగా కృషి చేసినప్పుడే బాలలకు భద్రత, భరోసా ఏర్పడుతుంది. •

ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఆధ్యాత్మిక చింతనే..హనుమజ్జయంతి వేడుక

**- దేదీప్యమానంగా వెలుగొందుతున్న సహస్రలింగేశ్వరాలయం -నేటి నుంచి హనుమజ్జయంతి వేడుకలు**

పొన్నూరు, ప్రభాతవార్త

ఆధ్యాత్మిక చింతనకు స్వర్ణపురి పేరు ప్రఖ్యాతులు గాంచింది. మొదటి నుంచి చతుర్వేదములను అవపోసన చేసిన మహా జ్ఞానులు నడయాడిన ప్రాంతముగా వాసికెక్కింది. తపశ్శక్తి సంపన్నులు, తపోనిష్ఠాగరిష్టులు ఈ ప్రాంతంలో విజ్ఞానాన్ని బోధించినట్లు చరిత్ర ఆనవాళ్ళు చెప్తున్నాయి. పొన్నూరుకు దక్షిణముగా మునికుదురు నేడు ములుకుదురుగా రూపాంతరము చెందినప్పటికీ మహా మునులకు ఆవాస కేంద్రమై వర్థిల్లినట్లు ఊరు చరిత్ర చెప్తుంది. అలాగే ప్రధాన పట్టణానికి ఉత్తర దిక్కుగా ఉన్న మునిపల్లె కూడా వేద విజ్ఞానాన్ని సముపార్జించిన గ్రామంగా చెప్తారు. వారందించిన విజ్ఞానంతోనే ఈ ప్రాంతం ఆధ్యాత్మిక చింతనకు కేంద్ర బిందువైంది. కొన్ని శతాబ్దాల క్రితం సాక్షి శ్రీ భావనారాయణస్వామి ఆలయ నిర్మాణము. పట్టణానికి కూతవేటు దూరంలోని నండూరు గ్రామంలో స్వయం భూగా కాశీవిశ్వనాథ స్వామివారు ఈ విధంగా చెప్పుకొంటూ వెళ్తే ఈ ప్రాంతము ఆధ్యాత్మిక చింతనకు బాటలు వేసిందని ప్రవచనాకారుల ద్వారా ఈ స్థలాల వైశిష్ట్యము తెలుస్తుంది. ఈ కోవకు చెందిన శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవాలయం కూడా ఒక తపో సంపన్నుని చేతుల మీదుగా ఆవిర్భవించింది. ఆయనే శ్రీ జగద్గురు జగన్నాథ స్వామిరు. శివ, కేశవుల అనుగ్రహాన్ని పొందిన జగన్నాథస్వామి సర్వస్వాన్ని ఆలయ నిర్మాణానికే వెచ్చిం చారు. యోగ నిష్ఠా శక్తితో వీరాంజనేయ స్వామి అను గ్రహాన్ని పొందిన జగన్నాథస్వామి పొన్నూరు పట్టణాన్ని ఆలయాలతో తీర్చిదిద్ది ఆధ్యాత్మిక చింతనను మరింత పెంపొందించి సఫలీకృతులయ్యారు. ఏక శిలా విగ్రహరూపుడైన శ్రీ వీరాంజనేయ స్వామివారి జయంతి వేడుకలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. హనుమజ్జయంతి వేడుకల్లో స్వామివారిని పూజించి, తరించడంలో ఈ ఆలయాలకు ప్రత్యేక చరిత్ర ఉంది. రాష్ట్ర నలుమూలల నుంచి స్వామివారి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నాలుగు రోజులపాటు జరిగే వివిధ విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని తరించడం ఆనవాయితి. శ్రీ వీరాంజనేయ స్వామివారికి జరిగే పాలాభిషేక కార్య క్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారు. ఈ వేడుక వేకువజామున 4గంటలకు ప్రారంభం కావడం విశేషం. స్వామివారికి చేసే పాలాభిషేకంలో భక్తులు పాల్గొని స్వామివారి పాదాలకు చేరువగా మౌన దీక్ష వహిస్తారు.


ప్రత్యేకాలంకరణలో శ్రీ వీరాంజనేయస్వామివారు.

24అడుగుల ఎత్తు నుంచి పాలు స్వామివారి దేహాన్ని తడుపుతూ భూమాతను తాకి ఎగసి పడతాయి. ఆ పంచామృతపు జల్లులు భక్తులను తాకిన మరుక్షణం భక్తిపారవశ్యంలో ఓలలాడతారు. అభిషేకానంతరం స్వామి వారికి నిర్వహించే విశిష్టాలంకారాలలో పూలదండలు ప్రత్యేక శోభగా నిలుస్తాయి. లక్ష తమలపాకుల పూజ కన్నుల పండువగా జరుపుతారు. స్వామి ప్రసాదాలలో అత్యంత ప్రాధాన్యత కలిగిన వడలను వడమాలగా అలంకరిస్తారు. అప్పాలను ప్రత్యేకంగా సమర్పించి భక్తులకు విరివిగా ప్రసాదాలను పంపిణీ చేస్తారు. చక్ర పొంగలి, పులిహోర, వడపప్పు, పానకం తదితర నైవేద్యాలు స్వామివారికి సమర్పిస్తారు. జూన్ ఒకటో తేదీన స్వామివారికి జయంతిని పురస్కరించుకొని ఆ రోజు రాత్రికి సూర్య పుత్రిక అయిన సువర్చలాదేవి, శ్రీ వీరాంజనేయ స్వామివారి వివాహాన్ని లోక కళ్యాణార్థం నిర్వహిం చడం విశేషం. ఈ వేడుకలను చూసి తరించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో రావడం ఆనవాయితి. రెండవ తేదీన నూతన వధూవరులైన స్వామి, అమ్మవారు రథోత్సవంలో స్వర్ణపురి పట్టణ పురవీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు.

ఈ వేడుకల సందర్భంగా స్వామివారు ఉష్ట్ర వాహనంపై ఊరేగుతారు. కీ.శే.మాతృశ్రీ లక్ష్మీకాంతమ్మ(అమ్మ) రూపుదిద్దిన ఆలయాలు ఈ ప్రాంగణంలో దేదీప్యమానమవుతు న్నాయి. శ్రీ సహస్రలింగేశ్వరస్వామి ఆలయం, శ్రీ కాలభైరవస్వామి ఆలయం, శ్రీ మహావిష్ణు దేవాలయము, శ్రీ మహావీర గరుత్మంతస్వామి దేవాలయం, శ్రీ స్వర్ణ వేంకటేశ్వరస్వామి దేవాలయం, కరాళి సమేత రాహువు, చిత్రా సమేత కేతువు మరియు బాలసుబ్రహ్మణ్యం స్వామివార్ల దేవాలయం, శ్రీ నాగేంద్రస్వామివారి పుట్టతో పాటు ఐదు అఖండ జ్యోతులను భక్తులు నిత్యం సందర్శిస్తారు. హనుమజ్జ యంతి ఉత్సవాలను పురస్కరించుకొని అన్ని ఆలయాల్లో భక్తులకు అవసరమైన ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ పర్యవేక్షిస్తున్నారు. ఆలయానికి చేరువులో ఉన్న శ్రీ జగన్నాథస్వామి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన నిత్యాన్నదానం దూరప్రాంత భక్తులకు సదుపాయాలను కలిగిస్తుంది.

# భక్తునికై సాక్ష్యమిచ్చిన భక్తవత్సలుడు

## పొన్నూరు సాక్షి భావనారాయణస్వామి

తన భక్తుని కోసం వైకుంఠం నుంచి దిగి వచ్చిన నారాయణుడు తిరుగులేని సాక్ష్యమిచ్చి 'సాక్షి' భావనారాయణస్వామిగా పొన్నూరులో అవతరించాడు. ఆయన మహిమలు అశేష భక్త జనకోటికి ప్రమోదం. సాక్షాత్ బ్రహ్మాది దేవతలే నడయాడిన ఈ ప్రాంతం ఆధ్యాత్మిక సరోవరం.

పొన్నూరు, ప్రభాతవార్త:

**"ప్రభుర్భావదేవ: ఫలాని ప్రదద్యాత్, విలసేక్షణై రాత్రితాళేం కృపాళు: విలోలాలక స్వర్ణపూరీశ్వరోవ్యాత్, కలౌ నాస్తి దైవం పరం భావదేవాత్"**

ఆంధ్రదేశంలో గల అనేక దివ్య క్షేత్రాలలో శ్రీ భావనారాయణస్వామి వెలసిన ఐదే క్షేత్రాలు జగత్ప్రసిద్ధాలు. అవి స్వర్ణపురి(పొన్నూరు), భావపురి(బాపట్ల), బావదేవరపల్లి, సర్పవరం, పట్టసం. సస్యశ్యామలమైన పంట భూములతో అలరారే పొన్నూరును గతంలో 'స్వర్ణపురి' అని పిలుస్తుండేవారు. వ్యవసాయకంగా, వ్యాపారపరంగా దినదినాభివృద్ధిని సాధిస్తున్న పొన్నూరుకు "స్వర్ణపురి" నామం సార్థకమేనని అంటున్నారు. అయితే పొన్నూరుకు 'స్వర్ణపురి' అనే పేరు రావడం వెనుక రకరకాల కథనాలు వినిపిస్తున్నాయి. సృష్టి చేయడానికి సంకల్పించిన బ్రహ్మ, ముందుగా శ్రీమన్నారాయణుని గూర్చి తీవ్రమైన తపస్సు చేశాడు. ఆ తపస్సు ఫలించి, నారా యణుని అనుగ్రహం పొందిన బ్రహ్మ, సృష్టి రహస్యాలను గ్రహిం చాడు. అలా తపస్సు చేస్తున్న సమయంలో బ్రహ్మ, స్నానపా నీయాలకై ఓ సరోవరాన్ని ఉపయో గిస్తుండేవాడు. కాలక్రమంలో అదే'శ్రీబ్రహ్మ సరోవర మని' పిలువబడి శ్రీవారి కోనేరుగా రూపొం దింది. ఇక్కడే వాణీపతికి, రమాపతికి గోష్ఠి జరిగినందున 'గోష్ఠీవనం' అనేపేరుతో కూడా పిలువబడుతోంది. అదే విధంగా పూర్వకాలంలో ఈ క్షేత్రం చక్రాకారంలో ఉండి, స్వామి ఆ చక్రాకార మధ్యభాగంలో ఉండటం వల్ల 'సుదర్శన క్షేత్రం' అని కూడా పిలువడుతుండేదట. సాక్షాత్ శ్రీమన్నారా యణుడే ఇక్కడకు వచ్చి స్థిరపడటం వల్ల ఈ ప్రాంతంలో పాడిపంటలకు, సిరిసంపదలకు లోటు ఉండే దికాదు. ఎటు చూసినా ఐశ్వర్యం తాండవ మాడు తుండేదట. అందుకనే ఈ ప్రాంతాన్ని 'స్వర్ణపురి 'గా పిలిచేవారని చెప్పబడుతోంది. క్రమంగా 'స్వర్ణపురి' అనే పేరు మరుగున పడి 'పొన్నూరు' గా పిలవడ ుతోంది. వైకుంఠవాసి అయిన శ్రీమన్నారాయణుడు కృతయుగంలో యజ్ఞేశ్వర రూపం లో పూజింప బడ్డాడు. ఆ నారాయణ ునే, కాశీపుర వాస్తవ్యుడైన అత్రి మహాముని తన మనోభావనా బలమున సాక్షాత్కరించు కొని భావనారా యణ స్వామిగా వేంచేయమని వేడుకున్నాడు. ఆ భావ నారాయణుడే ఇక్కడ 'సాక్షి' భావ నారాయణ స్వామిగా భక్తజన కోటిని అలరిస్తున్నాడు. ఈ స్వామిని 'సాక్షి' భావనారాయణ స్వామి అని పిలవడం వెనుక ఓ ఆసక్తికరమైన ఉదంతం ఉంది.



**సాక్ష్యమిచ్చిన స్వామి:** పూర్వం కేశవశర్మ అనే బ్రాహ్మణుడుండేవాడు. బహు కాలంగా సంతాన భాగ్యం లేని కేశవశర్మకు తీర్థయాత్రలు చేస్తే సంతాన సౌభాగ్యం కలుగు తుందని విప్రోత్త ములు చెప్పారు. వెంటనే భార్య, తన మేనల్లుడు 'గూని' గోవిందశర్మను తీసుకొని తీర్థయాత్రలకు బయలు దేరాడు. అలా దేశంలోని అతి ముఖ్య మైన క్షేత్రాలను దర్శించుకున్న కేశవశర్మ చివరకు వారణాసికి చేరాడు. అక్కడ గంగా స్నానం చేసి స్వామి దర్శనం చేస్తూ పూజాది కార్యక్రమా లను ముగించుకుని దానధర్మములు చేస్తుండగా కేశవశర్మ మేనల్లుడు ఓ కోరికను వెల్లడించాడు. ఆడపిల్ల పుడితే తనకిచ్చి పెళ్ళి చేయాల్సి ందిగా కోరిన గూని గోవిందుడిని చూసిన శర్మ నవ్వుతూ అలాగేనని తలాడించాడు. కేశవశర్మ ఆ విషయాన్ని తేలిగ్గా తీసుకున్నప్పటికీ గూని గోవిందుడు మాత్రం భావనారాయణ స్వామి సాక్షిగా కన్యాదాన బలమును దారాగ్రృహీతము చేయాల్సి ంది గా పటు ్టబట్టాడు. కేశవ శర్మ కూడా కన్యాదాన బల దారా గృహీతము చేశాడు. తర్వాత కొంత కాలానికి కేశవ శర్మ దంపతులకు ఓ అందమైన ఆడపిల్ల పుట్టింది. ఆమెకు 'అక్కలక్ష్మి' అనే పేరుపెట్టి ఎంతో అల్లారు ముద్దుగా పెంచసాగారు.అందాల బరిణె అక్కలక్ష్మికి

→ 6


వార్త 28వ వార్షికోత్సవ అభినందనలతో






























MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/01 7:54 AM Page 1



























# భక్తునికై సాక్షమిచ్చిన భక్తవత్సలుడు

5వ పేజీ తరువాయి

యుక్తవయసు రాగానే గూని గోవిందునికిచ్చిన మాటను మరచిపోయిన కేశవశర్మ వేరే సంబంధాలు చూడసాగాడు. ఈ సంగతి తెలుసుకొన్న గూని గోవిందుడు తనకిచ్చిన మాట గురించి, అందుకు భావదేవుడు సాక్ష్యమున్న సంగతిని ప్రస్తావించగా, వీలయితే ఆ భావదేవుడ్నే తీసుకునిరా...అప్పుడు చూసుకుందామని కేశవశర్మ అహంకారంతో పలికాడు. దిక్కుతోచని గూని గోవిందుడు ఆత్మశక్తితో కాశీకి చేరుకుని, పరమాత్ముని వేడుకొనగా, భక్తాభిమానంతో బయలుదేరిన భావనారాయణస్వామి, కాశీ విశ్వేశ్వర స్వామిని, పేరులేని పెద్దమ్మను, పొన్నమానును, తుంగభద్ర, అత్రి మొదలైన మహాఋషులను వెంటబెట్టుకుని, గోష్ఠీవనానికి వచ్చి, సకల లోకాలు ఆశ్చర్యపోయేవిధంగా వివాహ సాక్ష్యమిచ్చాడు. ఆనాటి నుంచి స్వామి 'సాక్షి భావనారాయణస్వామి'గా పిలువబడుతున్నాడు.

**రాజులసేవ:** కృతయుగంలో ఈ సంఘటన జరిగిన ప్రదేశంలోనే శ్రీమన్నారాయణుడు ఓ పుట్టలో నిగూఢంగా ఉండగా యుగాలు గడిచిపోయాయి. క్రీ.శ. 8వ శతాబ్దంలో రాయలసీమ, ఔకుసీమ జమీందారు అందెల నారపరాజు ఈ ప్రాంతానికి వచ్చారు. ఆ రోజు రాత్రి జమీందారు కలలో కనబడిన స్వామి తాను పుట్టలోనున్న సంగతిని వెల్లడించాడు. భక్తి ప్రపత్తులతో స్వామివారిని బయటకు రానించిన జమీందారు, స్వామి పాదపద్మములం దున్న చందన తులసీదళములతో వీపునున్న రాచపుండును నయం చేసుకున్నారు. తరువాత శ్రీవారికి దేవాలయ నిర్మాణం చేయించి ఆగమశాస్త్ర ప్రకారం శాశ్వత అర్చనాదికములు జరిగేందుకు తగు ఏర్పాట్లు చేసి, దైవపూజలందుకుంటున్న స్వామిని, మానవులు పూజ చేసుకునే



అవకాశాన్ని కల్పించారు. క్రీ.శ. 9వ శతాబ్దంలో రాజా కుళోత్తుంగ చోళుడు స్వామికి మండపాలని నిర్మించగా, ఆ తర్వాత అనేకమంది చక్రవర్తులు, రాజులు స్వామిని సేవించి తరించారు. 17వ శతాబ్దంలో గుంటూరు జిల్లాలోని రాచూరు జమీందారు మాణిక్యారాయనిం గారి పరిపాలన లోనున్న శ్రీవారి దేవాలయమును, అమరావతి ప్రభువులు శ్రీ రాజావాసిరెడ్డి వేంకటాద్రినాయుడు బహద్దూర్ మన్నెసుల్తాన్ దొర, దేవాలయ అనువంశిక ధర్మకర్తృత్వపు హక్కును రాచూరు వారి నుండి పొందారు. అప్పటి నుండి వాసిరెడ్డి వంశీకుల ధర్మకర్తృత్వము కొనసాగుతోంది. శ్రీవారి బ్రహ్మోత్సవములు వైశాఖ పౌర్ణమికి వైభవోపేతంగా జరుగుతుంటాయి. ఇంకా ఈ గోష్ఠీవన ప్రాంగణంలో శ్రీ కాశీవిశ్వేశ్వరాలయం, కాశీ విశాలాక్షి దేవాలయం, శ్రీ చెన్నకేశవస్వామి, శ్రీ లక్ష్మీ నృసింహస్వామి, సన్నిధ్ధరాళ్వార్లు, శ్రీ విఖనసాచార్యస్వామి, శ్రీ గరుడాళ్వారు, శ్రీ దాసాంజనేయస్వామి ఆలయాలున్నాయి.

# జైన మత ఆధ్యాత్మిక కేంద్రంగా మాచర్ల

**మాచర్ల, ప్రభాతవార్త**

పల్నాడంటే వీరుల పౌరుష పరాక్రమాలు గుర్తుకు వస్తాయి. కొంచెం వనక్కుపోతే శాతవాహనాలు, ఇక్ష్వాకులు, చాళుక్యులు గుర్తుకు వస్తారు. బౌద్ధారామాలు, చైత్యాలు, శిల్పాలు, నాగార్జునుడు, విశ్వ విద్యాలయం గుర్తుకు వస్తాయి. అయితే పల్నాడుకు ఇదే చరిత్ర కాదని, పల్నాడు గొప్ప జ్ఞానభూమి అని, సత్యం, అహింసను భోదించి అనుసరించిన ప్రాంతమని, మోక్షం కోసం జైనులు ధ్యానం చేసిన ఆధ్యాత్మిక కర్మ భూమి అని నిరూపించే ఆధారాలు దొరికాయి. పల్నాడు ప్రాంత చరిత్రపై పరిశోధన చేస్తున్న మాచర్ల పట్టణానికి చెందిన పావులూరి సతీష్‌బాబు జైన మతానికి సంబంధించిన విగ్రహాలు, ఆధారాలను వెలుగులోకి తెచ్చారు. నాగార్జున కొండ దగ్గర నుంచి అమరావతి వరకు బౌద్ధంకు సంబంధించిన ఆనవాళ్లే ఉన్నాయని, జైనానికి సంబంధించిన ఆనవాళ్లు ఇంత వరకు బయటపడలేదని, ప్రస్తుతం మాచర్ల పట్టణంలో వెలుగుచూసిన ఈ జైన ఆలయాలు అపురూపమైనవని సతీష్ పేర్కొన్నారు.

**పోతురాజుగా పూజలందుకుంటున్న తీర్థంకరుడు..**

పాత మాచర్ల నాగిరెడ్డి బజారు పోలేరమ్మ దేవాలయం చాలా పురాతనమైంది. క్రీ.శ. 1313 నాటి కాకతీయ దాన శాసనం ఉంది. ఈ దేవాలయం గర్భగుడి ఎదురు ఒక రాతిమ నాలుగు వైపులా నలుగురి దింగబరులు నిలబడి ఉన్న తీర్థం కరుడి చిత్రాలు చెక్కబడి ఉన్నాయి. ఈతీర్థంకరుడి విగ్రహాలు స్థానికులు పోతురాజుగా బావించి పూజలు చేస్తున్నారు. అయితే ఈ విగ్రహం పోతురాజుది కాదని, జైన తీర్థం చరులలో ఒకరిది అని, అక్కడ జైన పాదాల ముద్రలు కూడా ఉన్నాయని సతీష్ తెలిపారు.

**నాగమయ్య కాదు సుపార్శ్వనాథుడు..**

మాచర్ల రింగు రోడ్డు నుంచి సాగర్ రహదారిలో ప్రభుత్వ కాలేజీకి వెళ్లే రహదారి ఎదురుగా ఉన్న నాగబుద్ధుని శివాలయంలో భక్తులకే పూజలందుకుంటున్న నాగమయ్య (నాగబుద్ధుడు) స్వామి జైన తీర్థంకరులలో ఏడవ తీర్థం కరుడుఐన సుపార్శ్వనాథుడని సతీష్ పేర్కొన్నారు. దేవాలయంలో మూడు రాతి స్తంభాలు ఉన్నాయి. వాటిలో ఐదు పడగల నాగుపాము నీడలో కూర్చొని ధ్యాన ముద్రలో ఉన్న సుపార్శనాథుడి చిత్రాలు చెక్కబడి ఉన్నాయి. రెండు రాతి స్తంభాలపై ముందు భాగంలో మధ్యస్తంభలో ముందు



వెనుక భాగాలలో ఈ చిత్రాలు చెక్కబడి ఉన్నాయి.

**జైన బసతి...**

మాచర్ల మున్సిపల్ రిజర్వాయర్ పక్కన ఉన్న ఎస్సీ హాస్టల్ ఆవరణలో శిథిల కట్టడం ఒకప్పుడు జైన బసతి అని

**పోతురాజుగా పూజలందుకుంటున్న తీర్థంకరుడు**
**చెన్నకేశవాలయంగా మారిన జైనాలయం..?**



ప్రస్తుతం దానిని బాగు చేయించి శివాలయంగా మార్చారని సతీష్ తెలిపారు. ఐదేళ్ల కిందట శిథిలావస్థలో ఉన్న ఈ జైన బసతిని కొందరు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపి ధ్వంసం చేశారు. ఆ తరువాత 2013లో దీనిని బాగు చేయించి శివాలయంగా మార్చారు. జైనులు ధ్యానం చేసుకోవడానికి జైన బసదులు ఉపయోగించే వారు.

**చెన్నకేశాలయం.. జైనాలయమా..?**

ప్రసిద్ద మాచర్ల చెన్నకేశవాలయం అందుకు పూర్వం జైనాలయం కావొచ్చని పలువురు పరిశోధకుల అభిప్రాయం. 12వ శతాబ్దంలో శివాలయం చెన్నకేశవాలయంగా మార్చబడిందని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ దేవాలయం ముందు పెట్టిన బోర్డులో ఉంది. అయితే అంతకు పూర్వం జైనాలయమని ఇది శివాలయంగా మారి ఆ తరువాత చెన్నకేశవ ఆలయంగా మార్పు చెంది ఉంటుందనే విషయాన్ని పలువురు చరిత్ర కారులు అభిప్రాయ పడ్డారని, అయితే ఆధారాలు దొరకలేదని సతీష్ చెప్పారు.













# శైవాగమ సలహాదారుగా నాగలింగం

పొన్నూరు, ఆగస్టు 7,ప్రభాతవార్త: జిల్లా ఆదిశైవ అర్చక సంఘం శైవాగమ సలహాదారుగా పట్టణానికి చెందిన నాగలింగం హరిహరపంత్ శివాచార్యను నియమిస్తూ సంఘం అధ్యక్షుడు కొలకలూరి శ్రీనివాసశర్మ నియామక పత్రాన్ని అందజేశారు. సంఘం తరపున ఇరువురు వ్యక్తుల ను ఆగమ సలహాదారులుగా నియమిస్తే అందులో ఒకరు పొన్నూరుకు చెందిన నాగలింగం కాగా మరొకరు తెనాలికి చెందిన మామిళ్ళపల్లి మృత్యుంజయ ప్రసాద్ శివాచార్య ఉన్నారు. శైవాగ మంలో నిష్ణాతులైన



విశేషం. శైవాగమంపై మంచి పట్టున్న వ్యక్తిగా హరిహర పంత్‌ను నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. పట్టణంలో శైవాగమ విజ్ఞాన కేంద్రాన్ని నిర్వహించ డంతో పాటు తిరుమల తిరుపతి ఆధ్వర్యంలో జరిగే పలు సభల్లో హరిహరపంత్ పాల్గొనడం గుర్తింపడడంతో నాగలింగంను ఆగమ సలహాదారుగా ఎంపిక చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా బ్రాహ్మణ మహాసభ పూర్వ అధ్యక్షుడు పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్, కొలను మంగనాథరావు, దేశిరాజు శ్రీనివాసరాబు, బ్రాహ్మణ మహాసభ అధ్యక్ష, కార్యదర్శులు గణపవరపు రామశాస్త్రి, ఎఆర్‌కెవిస్టీ సాయి, కోశాధికారి దేశిరాజు బాలగంగాధర్ తిలక్, మామిళ్ళపల్లి విఠల్‌ప్రసాద్, సంస్కృత కళాశాల పూర్వవిద్యార్థులు పలువురు నాగలింగంకు అభినందనలు తెలిపారు.

# ఆదివాసీలపై హత్యాకాండ అమానుషం

## -పౌరహక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ తుమాటి

పొన్నూరు, ఆగస్టు 7,ప్రభాతవార్త: చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఆదివాసీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయుధ బలగాల హత్యాకాండ అమానుషమని పౌరహక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ తుమాటి రాజారావు అన్నారు. స్థానిక మానవ హక్కుల వేదిక కార్యాలయంలో బుధవారం అందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ ఆదివాసీల నివాస ప్రాంతంలో ఉన్న లక్షల కోట్ల విలువ చేసే ఖనిజ నిక్షేపాలను కార్పోరేట్ శక్తులైన అంబాని, ఆదానీలకు కట్టబెట్టేందుకే మోడి ప్రభుత్వం చత్తీస్‌ఘడ్ లో ఆపరేషన్ కగార్ పేరుతో దారుణ మారకాండలకు పాల్పడుతుందన్నారు. మావోయిస్టుల ఏరివేత పేరుతో ఆదివాసీలను హతమార్చడం దుర్మార్గమైన చర్యగా చెప్పారు. ఈ సంఘటనలను ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక వాదులను సైతం నిజనిర్ధారణకు వెళ్లకుండా అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఆదివాసీల మౌళిక సమస్యలను పరిష్కరించలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల పసిబిడ్డలను కూడా ఆధునిక ఆయుధాలతో కాల్చి తల్లిదండ్రులకు గర్భకోశానికి గురిచేస్తున్నారన్నారు. ఇందుకు నిరసనగా ఈ నెల 9,10తేదీలలో హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే అఖిల భారత సదస్సును విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కరపత్రాలను ఆవిష్కరించినవారిలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకుడు జియస్ రాయెల్,



కులనిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ, దేశ భక్త ప్రజాతంత్ర ఉద్యమం రాష్ట్ర కమిటి సభ్యుడు తమలపాకుల సుబ్బారావు, గుడిసెవాసుల సంఘం రాష్ట్ర నాయకులు బలగాని వెంకటేశ్వర్లు, అంబేద్కరిస్టు షేక్ సుబాని, తిరువీధుల కోటేశ్వరరావు, మన్నం కిషోర్, చలంచర్ల కిరణ్‌కుమార్, స్వామి, తదితరులున్నారు.

# ఈ నెల 10న మీటింగ్ హాలు ప్రారంభం

**పొన్నూరు, ఆగస్టు 7,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల యుటిఎఫ్ కార్యాలయంపై నూతనంగా నిర్మాణం చేసిన కామ్రేడ్ లగడపాటి కృష్ణ స్వరూప్ మీటింగ్ హాలను ఈ నెల 10వ తేదీన ప్రారంభించనున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు వై.రమేష్‌బాబు, డి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మండల కార్యాలయంలో ఆహ్వాన పత్రిలను ఆవిష్కరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ జిల్లా కమిటి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.కళాధర్, బి.ఆదిలక్ష్మి, జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు, దీప్తి పబ్లికేషన్స్ అధినేత అడ్డాల ఆంజనేయులు తదితరులు పాల్గొంటారని చెప్పారు. యుటిఎఫ్ సభ్యులందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




# రుణాల మంజూరులో పారదర్శకత అవసరం

## -మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వర్లు

**పొన్నూరు, ఆగస్టు 7,ప్రభాతవార్త:** పట్టణంలోని పొదుపు సంఘాలకు రుణాలు మంజూరు చేసే సమయంలో బ్యాంకు అధికారులు పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వర్లు కోరారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో బుధవారం వివిధ బ్యాంకుల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణంలోని పొదుపు సంఘాలకు రుణాలు మంజూరు చేసే సమయంలో తప్పని సరిగా ఇతర బ్యాంకుల నుంచి నో అబ్జక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాల్సిన అసవరం ఉందన్నారు. పొదుపు సంఘాలలో ఎంత మంది మహిళలు ఉన్నారు. వారికి సంబంధించిన ధృవీకరణ పత్రాలన్నీ సక్రమంగా ఉన్నాయా..?లేదా..?అనే విషయాలను తప్పని సరిగా చూడాలన్నారు. సంతకాలను కూడా ఒకటికి రెండుసార్లు పరిశీలించి మాత్రమే రుణాలు మంజూరు చేయాలన్నారు. రుణాల మంజూరులో పారదర్శకత లేకపోతే మోసపోయే ప్రమాదం ఉందన్నారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.



# 13 కొత్త బస్సు సర్వీసులు ప్రారంభించిన ఎమ్మెల్యే జీ.వీ

వినుకొండ, ఆగస్టు7, ప్రభాతవార్త: జగన్ ఐదేళ్ళ పాలనలో ఒక్క కొత్త బస్సు సర్వీసు కూడా వినుకొండకు రాలేదని, ప్రస్తుత చంద్రబాబు నాయుడు పాలనలో ఇప్పటి వరకు 13 కొత్త బస్సు సర్వీసులు వినుకొండకు వచ్చాయని ఇది ప్రజా పరి పాలనకు నిదర్శనమని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. బుధవారం ఆర్టిసి డిపోలు కొత్త సర్వీసులు ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీ.వీ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ ఆర్టిసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. సీఎం చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రంలో అన్ని రంగాల్లో ముందుకు దూసుకు పోతుందన్నారు. కార్యక్రమంలో తెదేపా, జనసేన నాయకులు పాల్గొన్నారు.












MN 7 PAGE-GNT:MN 7 PAGE-GNT 01/01/01 8:02 AM Page 1



**వార్త 28వ వార్షికోత్సవ ప్రత్యేకానుబంధం**






# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం : ఎమ్మెల్యే జీ.వీ



**వినుకొండ, ఆగస్టు7, ప్రభాతవార్త:** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించి వారి సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. బుధవారం నరసరావుపేట రోడ్డు నందు గల కళ్యాణ మండపంలో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ రాజవరపు ప్రకాష్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళు నిర్మించడం జరుగుతుందన్నారు. నివేశన స్థలాలు లేని జర్నలిస్టులు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. 25ఏళ్ల తన రాజకీయ జీవిత ప్రస్థానంలో జర్నలిస్టులు అందించిన సహాయ, సహకారాలు మరువలేనివన్నారు. వినుకొండ నియోజకవర్గ అభివృద్ధి చేసే ందుకు అవసరమైన సహాయ, సహకారాలు జర్నలిస్టులు అందించాలని కోరారు. సల హాలు, సూచనలు అందించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. శివశక్తి ఫౌండే షన్ ద్వారా ఏర్పాటు చేసిన ప్రమాద భీమా కార్డులను జర్నలిస్టులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెనను జర్నలిస్టు లు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి, సన్మానించారు. కార్యక్రమంలో వినుకొండ నియోజక వర్గంలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

**ఫోటోగ్రాఫర్ బ్రహ్మంకు అభినందనలు..**

గిరిజనుల జీవన విధానంపై తీసిన ఛాయాచిత్రాలకు గాను పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ వంగపల్లి బ్రహ్మంకు జాతీయ స్థాయి పురస్కారం లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు బ్రహ్మంను అభినందించి పూలమాలలుతో సన్మానించారు. పలువురు జర్నలిస్టులు, ఫోటో గ్రా ఫర్లు అభినందనలు తెలియజేశారు.






## రెండు గృహాల్లో చోరీ

**మాచర్ల, ఆగస్టు 7 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో మంగళవారం రెండు గృహాల్లో చోరీ జరిగింది. 14వ వార్డుకు చెందిన వ్యాపారి భవనాసి గోవిందు తన ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో కలిసి కాశీకి వెళ్లారు. బుధవారం ఇంటికి తిరిగి వచ్చి చూసే సరికి బీరువా తాళాలు పగులకొట్టి ఉన్నాయి. సుమారు నాలుగున్నర కేజీల వెండి వస్తువులు అపహరణకు గురయ్యాయి. కాగా గోవిందు ఇంటి ఎదురుగా ఉన్న ఉంటున్న అంజమ్మ అనారోగ్య కారణాలతో ఆసుపత్రికి వెళ్లి వచ్చేసరికి ఆమె గృహంలో దొంగలు పడ్డారు. బీరువాను పగులకొట్టి తెరిచారు. అయితే అంజమ్మ బీరువాలోని చీరలో నగదు దాచుకోగా ఆ నగదు దొంగల కంట్లో పడకపోవడంతో ఊపిరి పీల్చుకుంది. పట్టణంలో ఇటీవల కాలంలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. దీనిపై పోలీసులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.






## కేంద్ర మంత్రులను కలిసిన ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** సత్తెనపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో కీలకమైన ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ బుధవారం ఢిల్లీలోని పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. కొండమోడు - పేరేచర్ల జాతీయ రహదారి విస్తరణ అభివృద్ధికి నిధులు మంజూరుతో పాటు సత్తెనపల్లి పట్టణంలోని అచ్చంపేట రోడ్డులో గల రైల్వేగేట్ వద్ద ఆర్ఓబి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, జాతీయ రహదారి మార్గంలో సత్తెనపల్లి పట్టణ పరిధిలోని అమరావతి మేజర్ కాలువపై నూతన బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించాలని కేంద్ర రోడ్డు రవాణాశాఖా మంత్రి నితిన్ గడ్కరి, రైల్వేమంత్రి జేపీ నడ్డాలను కోరారు. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి సత్తెనపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు కోరుతూ కేంద్ర మంత్రులతో చర్చించారు. కేంద్ర పౌర విమానాయన మంత్రి రామ్మోహన్‌నాయుడు తదితరులు కన్నా ఢిల్లీ పర్యటనలో కలిశారు.











## చెన్నై షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవంలో తోపులాట

### సొమ్మసిల్లిపడిపోయిన వృద్ధురాలు

**పిడుగురాళ్ల, ఆగస్టు 7 ప్రభాతవార్త:** పిడుగురాళ్ల పట్టణంలో బుధవారం చెన్నై షాపింగ్‌మాల్ ప్రారం భోత్సవానికి పరిసర ప్రాంతాల ప్రజలు అధికంగా రావడంతో తోపులాట జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఒత్తిడికి ఓ వృద్ధురాలు సొమ్మసిల్లి పడిపోయినా షోరూం యాజమాన్యం గానీ, సిబ్బం దిగానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. పడిపోయిన వృద్ధురాలు ఆయాసంతో అవస్థపడుతున్నా యాజ మాన్యం పట్టించుకోలేదు. ప్రారంభోత్సవంలో భద్ర తా లోపం కళ్లకు కట్టినట్టుగా కనపడుతోంది. దీనిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.










## 76మంది రైతులకు బోనస్ పంపిణీ

**పొన్నూరు, ఆగస్టు 7,ప్రభాతవార్త:** సంగం డెయిరీకి పాలు పోస్తున్న పాల ఉత్పత్తిదారులకు బోనస్‌ను పంపిణీ చేసే కార్యక్రమంలో సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు పాల్గొన్నారు. మండల పరిధిలోని కొండముది గ్రామంలో 76మంది రైతులకు



రూ.1,16,403అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ సంగం డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. సంగం డెయిరీకి విరివిగా పాలను సరఫరా చేసి పెద్ద మొత్తంలో బోనస్, ఇతర సదుపాయాలను పొందాలని రామారావు కోరారు. కార్యక్రమంలో అప్పికట్ల చిల్లింగ్ సెంటర్ మేనేజర్ కాట్ర నరేష్‌బాబు, సూపర్‌వైజర్ బాలకృష్ణ, ఎంపిఐ అధ్యక్షుడు తాటివాక చెన్నయ్య, కానాల శంకర్, పాల ఉత్పత్తి దారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

**యడ్లపాడు, అగష్టు 7, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామంలోని బీసీ కాలనీలోని కోళ్లఫారం పక్కన పేకాట ఆడుతున్న వారిపై దాడులు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు వివరిస్తూ పక్కా సమాచారంతో దాడులు నిర్వ హించటం జరిగిందని, యడ్లపాడు గ్రామానికి చెందిన అరుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుండి 1970రూపాయల నగదు స్వాదీన పర్చుకొని వారిపై కేసు నమోదు చేయటం జరిగిం దన్నారు.

















## తిరుమలశెట్టికి ఘన సన్మానం

**పొన్నూరు, ఆగస్టు 7,ప్రభాతవార్త:** మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్‌ను కాపు జేఏసి ఛైర్మన్ అమ్మ శ్రీనవాస్ ఘనంగా సత్కరించారు. గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శ్రీకృష్ణదేవరాయ పట్టాభిషేక మహోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురిని సత్కరించారు. పొన్నూరు బ్లడ్ అసోసియేషన్ తరపున సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న తిరు మలశెట్టి ధన్యుడని కొనియాడారు. ఈ సందర్భంగా ఉమాశంకర్ మాట్లాడుతూ తనను ప్రోత్సహిస్తున్న మిత్రులు, అప్తులు, బంధువులు సహకారంతో బ్లడ్ అసోసియేషన్‌ను విజయవతంగా నిర్వహిస్తూ పదిమందికి సహాయ పడుతున్నానని, అందుకు గర్వంగా ఉంద న్నారు. నేపు పొందుతున్న సత్కారాలకు, సన్మానాలకు కారణం దాతలు, ఆప్తులు, మిత్రులేనని చెప్పారు. సత్కారాలు, సన్మానా లు పొందడం అంటే నా బాధ్యతను మరింత పెంచడంగానే భావిస్తున్నానన్నారు. అందరికీ సహాయ సహకారాలతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## గోలి గ్రామ సమీపంలో స్తంభించిన రాకపోకలు

**రెంటచింతల, ఆగస్టు 7 ప్రభాతవార్త:** మండలంలోని గోలి గ్రామ సమీపంలో గోలి వాగు పొంగి పొర్లడంతో రాకపోకలు నిలిచిపోయా యి. వాగు చప్టా మీద నుంచి నీళ్లు ప్రవహిస్తుండ డంతో సత్రశాలలోని జెన్‌కో సిమెంట్ ఫ్యాక్టరీ, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన వారంతా తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. 6 కి.మీ.ల దూరం లోని పాలువాయి జంక్షన్‌కు వెళ్లి అక్కడి నుంచి గమ్యస్థానాలకు బయలు



దేరారు. ఈ వాగు చిన్నపాటి వర్షానికే పొంగడం, ట్రాఫిక్ నిలిచి పో వడం పరిపాటిగా మారింది. ఈ వాగులో ఏడు మంగళం, గోలి, పిల్లి వాగుల నీళ్లు చేరడం వలన ప్రవాహం అధికంగా ఉంటుంది. గత ప్రభుత్వ హయాం లో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలనే ప్రతిపాదన కార్య రూపం దాల్చలేదు. కూటమి ప్రభు త్వమైనా ఆ దిశగా చర్యలు చేపట్టా లని గ్రామస్తులు కోరుతు న్నారు. వాగులో గుర్రపుడెక్క కొట్టు కురావడంతో వంతెనకు అడ్డుపడి నీరు నిలిచిపోయింది.











## రైతాంగ సమస్యలపై సత్వరమే స్పందించండి

**యడ్లపాడు, అగష్టు 7, ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామాలలో ఉన్న రైతుల సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలుగు దేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు దివ్య కోటేశ్వరరావు కోరారు. బుధవారం తశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జి విజయశ్రీని మర్యాదక పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ వివిధ సమస్యలపై కార్యాలయానికి విచ్చేసి రైతులకు ఎటువ ంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు సత్వరమే చర్యలు చే పట్టాలని కోరటమైందన్నారు. అయనతోపాటు ఉన్నవ గ్రామానికి చెందిన నాగయ్య తదితరులు పాల్గొన్నారు.






MN 8 PAGE-GNT :MN 8 PAGE-GNT 01/01/01 8:11 AM Page 1



# భూదాహంతోనే పాస్‌పుస్తకాలు, సర్వేరాళ్లపై జగన్ బొమ్మలు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,ఆగస్టు7,ప్రభాతవార్త: అంతులేని భూదాహంతోనే మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రజల ఆస్తుల పాస్‌పుస్తకాలు, సర్వేరాళ్లపై తన బొమ్మలు వేసుకున్నారని, కూటమి ప్రభుత్వం ఆ తప్పులన్నీ సరిచేస్తుందని మాజీమంత్రి, టిడిపి సీనియర్ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కూడిన కొత్త పాస్ పుస్తకాలు ఎవరి భూములు వారివే అన్న నమ్మకాన్ని కలిగిస్తాయని ఆ దిశగా నిర్ణయం తీసుకున్న మంత్రి వర్గానికి ధన్యవాదాలు ప్రత్తిపాటి తెలియచేశారు. ఇప్పటికే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుచేశామని తాజా నిర్ణయంతో ఇక ప్రజలంతా నిశ్చింతగా ఉండవచ్చునని అన్నారు. అదే సమయంలో ఇచ్చిన మాట మేరకే స్థానిక సంస్థలలో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధనను తొలగించడం కూడా ఎంతో మందికి మేలు చేయనున్నదని అన్నారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని మూడు అన్నక్యాంటిన్ల పనులను అధికారులతో కలసి పరిశీలించారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం వచ్చేవరకు చిలకలూరిపేటలో తన స్వంత నిధులతో రెండు అన్నక్యాంటిన్లను ఏర్పాటుచేసి పేదవాడి కడుపుకూడా నింపడం జరిగిందని ఈ సందర్భంగా వివరించారు. ఒక పట్టణంలో మూడు అన్నక్యాంటిన్లను ఏర్పాటు చేయడం అరుదని, ఆనాడు తాను మంత్రిగా ఉన్నప్పుడు చిలకలూరిపేటకు మూడు అన్నక్యాంటిన్లను తీసుకురావడం జరిగిందన్నారు. అలాగే త్వరలోనే ప్రత్యేక డ్రైవ్ ద్వారా చిలకలూరిపేట పట్టణంలో ఆక్రమణలను తొలగిస్తామని అన్నారు. వార్డులలో రోడ్లపై అక్రమణలు ఉన్నాయో వాటన్నింటిని కూడా తొలగిస్తామని వివరించారు. ఇప్పటికే ఆక్రమణల తొలగింపుకు కార్యాచరణ మొదలుపెట్టామని అన్నారు. ఆక్రమణ దారులు స్వచ్చందంగా ముందుకు వచ్చి అక్రమ నిర్మాణాలను తొలగించుకోవాలని సూచించారు. లేకపోతే మున్సిపల్ సిబ్బందే వాటిని తొలగిస్తారని తెలిపారు. రెండు, మూడు రోజులలో అన్ని సచివాలయాల సిబ్బంది కలిసి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏ వార్డులో ప్రజల సౌకర్యార్థం ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు. 10మందికి బాధకలిగిస్తాయేమోకానీ, 90శాతం మంది ప్రజలు సంతోషంగా ఉండే అవకాశం ఉందన్నారు. రోడ్లపైకి వచ్చి ఆక్రమించుకున్నారో వాట న్నింటిని కూడా తీయించడంతోపాటు, రోడ్లపై వాహనాలకు ఎటు వంటి అసౌకర్యం, ఆటంకాలు లేకుండా తిరిగేలా వాహనదారులకు ఇబ్బంది లేకుండా సచివాలయాల ద్వారా కమీషనర్ ఆధ్వర్యంలో, అవసరమైతే పోలీస్ సహాయంతో రాజకీయాలకు అతీతంగా ఆక్రమణలు తొలగించే ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు వివరించారు. పేదవాడికి మూడుపూటలా నాణ్యమైన భోజనాన్ని తక్కువ ధరతో అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. ఈ నెల 15వ తేదినుంచి నరసరావుపేట సెంటర్, అడ్డరోడ్‌సెంటర్, గడియారస్థంభం సెంటర్ వద్దనున్న మూడు అన్నక్యాంటిన్ల ద్వారా పేదలకు రూ5కే నాణ్యమైన భోజనాన్ని అందివ్వనున్నట్లు ప్రత్తిపాటి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకట రమణ, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, గంగా శ్రీనివాసరావు, మురకొండ మల్లిబాబు, బత్తినేని శ్రీనివాసరావు, తోట సత్యనారాయణ, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# చేనేతలకు కూటమి ప్రభుత్వంలో మంచిరోజులు : జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట,ఆగస్టు7,ప్రభాతవార్త:** చిన్నచిన్న పోగులను అతికించి అందమైన వస్త్రానికి ప్రాణం పోసే నేతన్నలకు కూటమి ప్రభుత్వంలో మంచిరోజులు వచ్చాయని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు శుభాకాంక్షలు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో మానవాళికి వస్త్రాన్ని అందించి నాగరికతను నేర్పిన చేనేత రంగం కష్టాలకన్నీళ్లు కలబోత అయిందని, దేశంలో వ్యవసాయ రంగం తర్వాత రెండవ స్థానాన్ని అక్రమించిన చేనేత రంగాన్ని పూర్తిగా గాలికి వదిలేశారని ఆరోపించారు. చేనేత రంగానికి అండగా నిలిచి నేతన్నలకు భరోసా ఇస్తామని, సమగ్ర చేనేత విధానం తీసుకువచ్చి, సబ్సిడీలు పునరుద్ధరించి చేనేత రంగాన్ని నిలబెడతామని కూటమి ప్రభుత్వం ఇప్పటికే హామీ ఇచ్చిందని ఆ దిశగా ప్రయత్నాలు కొనసా గుతు న్నాయని వెల్లడించారు. ఎన్నికల హామీలలో బాగంగా చేనేతలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. చేనేతల మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేసే విధంగా ప్రణాళికలు రచిస్తున్నారని అన్నారు. సబ్సిడీపై ముడిసరుకు, పనిముట్లు అంద చేయనున్నారని వెల్లడించారు. సొసైటీలను ఏర్పాటుచేసి చేనేతలను ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తుందని బాలాజీ వివరించారు.



జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ




# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

### -ఆపదలో ఉన్న పేదవారికి అండగా నిలుస్తున్న సీఎం సహాయనిధి

మంగళగిరి,ఆగస్టు 7,ప్రభాతవార్త : ఆపదలో ఉన్న పేదవారికి ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని పట్టణ అధ్యక్షుడు దామర్ల రాజు అన్నారు. బుధవారం మంగళగిరి పట్టణానికి చెందిన పలువురికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెకు ్కలను టిడిపి నాయకులు



స్వయంగా వారికి ఇళ్ళకు వెళ్ళి పంపిణీ చేశారు. అందులో కొప్పురావుకాలనీకి చెందిన కారంపూడి సామ్రాజ్యంకు రూ.40,786లు,28వ వార్డుకు చెందిన వడ్డే నరసింహారావుకు రూ.50లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులను వారికి అందజేశారు. ఈ సందర్భంగా దామర్ల రాజు మాట్లాడుతూ వైద్యానికి ఖర్చు చేయలేని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట పెన్నిధిగా ఉంటుందని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడేవారు,వైధ్యానికి ఖర్చు పెట్టే సో ్థమత లేని వారు సాయం కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. మెరుగైన వైద్యానికి అయ్యే ఖరు ్చను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసిసెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయ రావు,నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు,దిడ్ల సత్యానందం,వాకా మాధవరావు,చెల్లూరి సత్య నారాయణ,తురక వీరశేఖర్‌బాబు, తాటిచెర్ల వీరన్న,దామర్ల భిక్షారావు పాల్గొన్నారు.

# రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి

**వినుకొండ,ఆగస్టు7,ప్రభాతవార్త:** పట్టణంలోని రేషన్ డీలర్ల్లతో తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ



ప్రజలకు సక్రమంగా రేషన్ సరుకులు అందజేయాలని ఎటువంటి అవకతవకలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పంపిణీలో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని చెప్పారు.







# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

**సత్తెనపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు బుధవారం దాత పిక్కిలి రత్తయ్య సహకారంతో టిడిపి సీనియర్ నాయకులు దరువూరి నాగేశ్వరరావు పుట్టిన రోజు సందర్భంగా నోట్ పుస్తకాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలన్నారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంస్థ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.శివన్నారాయణ, సంస్థ సభ్యులు గొట్టం వెంకటేష్, ప్రత్తిపాటి హరేకృష్ణ, చింకా అంకమ్మరావు, చావల కొండ, పిక్కిలి శివ తదితరులు పాల్గొన్నారు.




# సమాచార హక్కుచట్టంపై అవగాహన

**సత్తెనపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ నందు సమాచార హక్కుచట్టం - 2005 పై వ్యవసాయశాఖ సిబ్బందికి, రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల శాఖలలోని సమాచారం ప్రజలకు తెలియటం కోసం ప్రభుత్వ యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీ తనం తీసుకురావటం కొరకు పౌరుల కొరకు ఈ సమాచార హక్కుచట్టం తీసుకురావటం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలశాఖలలోని సమాచారం కొరకు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి, ఎంత రుసుం చెల్లించాలి, ఎన్ని రోజులలో సమాచారం పొందవచ్చు వంటి వివరాలు తెలియజేశారు. అధికార యంత్రాంగం వద్ద ఉన్న సమాచారాన్ని పౌరులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఈ సమాచార హక్కుచట్టం రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సత్తెన పల్లి మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




# పమిడిపాడు పోలేరమ్మ అమ్మవారి ఆలయంలో చోరీ

**నూజెండ్ల,ఆగస్టు7,ప్రభాతవార్త:** మండలంలోని పమిడిపాడు గ్రామంలోని పోలేరమ ్మ అమ్మవారి ఆలయంలో చోరీ జరిగింది. దుండగులు ఆలయం తాళాలు పగులకొట్టి హుండీలోని నగదు అపహరించుకుపోయారు. ఈ ఘటనపై ఐనవోలు పోలీసులు విచారణ చేపట్టారు. ఆలయాల్లో వరుస చోరీలు జరుగుతుండటం పట్ల భక్తులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత కొద్ది రోజుల క్రితం శావల్యాపురం అడవి పేరంటాలమ్మ ఆలయంలో దుండగులు పడి నగదు సిసి కెమెరాలు దొంగిలించారు.




# కళ్ళం ఇంజనీరింగ్ కళాశాల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు

**గుంటూరు విద్య,ఆగస్టు 7,ప్రభాతవార్త :** కళ్ళం హరనాథరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల్లో బిటెక్ మొదటి సంవత్సరం తరగతులు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు జరిగినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమా శంకరరెడ్డి తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు కళాశాల చైర్మన్ కళ్ళం మోహనరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ కళ్ళం గ్రూపు సంస్థలు స్థాపించిన కళ్ళం హరనాథరెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రవేశం పొందిన విద్యార్థులు, విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. అత్యున్నత సాంకేటిక విద్య, ఉపాధి కల్పన ముఖ్యోద్దే యం గా మా కళాశాల పని చేస్తుందని చెప్పా రు. ఈ విద్య సంవత్సరంలో 1200 మందికి పైగా ఇంజనీరింగ్ డిగ్రీలో ప్రవేశాలు జరిగా యని, గుంటూరు జిల్లాలోనే ఉన్న ఇంజ నీరింగ్ కళాశాల్లో కళ్ళం ఇంజనీ రింగ్ కళాశాల అత్యున్నత సాంకేతిక విద్యను అందిస్తున్న ఏకైక స్వయం ప్రతిపత్తి హోదా కలిగిన కళాశాలగా ఉండటం చాలా గొప్పదనం అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్. బి.రెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం మా కళాశాల్లో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం ప్రవేశాలు పొందిన సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు 7వ తేదిన మరియు కంప్యూటర్ ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలి జన్స్ మెషిన్ లెర్నింగ్, అర్టిఫిషీయల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు 8వ తేది న అవగాహన సదస్సు జరుపుకు న్నారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం. ఉమాశంకరరెడ్డి తెలిపారు. అవగాహన సదస్సులో కళాశాల వైస్ చైర్మన్ పి.వేంకటేశ్వ రరెడ్డి, కళాశాల అడ్మిని స్ట్రే టివ్ అధికారి కళ్ళం నవ్య, కళాశా ల ఉపాధి కల్పనాది. కారి డాక్ట ర్ పి. ఎల్. మాధవరావు, ఇంజ నీరింగ్ విభాగాధిపతులు,విద్యా ర్థులు, తల్లి దండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.






8-8pg5.qxd:8-8pg5.qxd 01/01/01 8:34 AM Page 1



# కొనసాగుతున్న 'కోటా' మంటలు



## మొత్తం 440 మంది మృతి...వేలాది ఇళ్లు ధ్వంసం

## హిందూ వాణిజ్యసంస్థలు, దేవాలయాలపై దాడులు

## ప్రభుత్వ మార్పిడి తరుణంలో పెచ్చుమీరిన ఆందోళనలు

**ఢాకా, ఆగస్టు 7:** బంగ్లాదేశ్‌లో నెలకొన్న రిజర్వేషన్ కోటా మంటలు ఇప్పటికీ చల్లారలేదు. కోటా రిజర్వేషన్లను ఐదుశాతానికి కుదించినా ప్రధాని షేక్ హసీనా రాజీనామాచేయాలని, ఆప్రభుత్వాన్ని రద్దుచేయాలన్న ఏకైక డిమాండ్‌తో సాగిన ఈనిరసనలు పలు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసంచేసాయి. బంగ్లా ప్రధాని నివాసాన్ని సైతం ఛిద్రంచేసాయి. అలాగే పలు హిందువుల ఆస్తులు, హిందుప్రముఖులు, దేవాలయాలపైనా దాడులు జరిగాయి. అవామీ లీగ్‌ప్రభుత్వానికి మద్దతున్న నాయకులను కూడా అదుపులోకి తీసుకుంటున్నారు. అలాగే మరి కొందరు అప్పటికే దేశాన్ని వీడి వెళ్లిపోగా హసీనా ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసిన వారిని దేశం వీడకుండా వారిని ఎయిర్‌పోర్టులోనే అదుపులోకి తీసుకుంటున్నారు. సముద్ర మార్గంలో వెళ్లాలని భావించినా ఎక్కడికీ పోనీయకుండా గట్టిభద్రత ఏర్పాటుచేసారు. హిందూ మైనార్టీ వర్గాలే లక్ష్యంగా ఆందోళనకారులు రెచ్చిపోతున్నట్లు అక్కడ పరిస్థితులు వెల్లడి అవుతునానయి. అయితే కొన్ని ప్రాంతాల్లో హిందువులకు మద్దతుగా ప్రజలు బయటకి వచ్చారు. అలాగే దేవాలయాలను కూడా ముస్లింలు, హిందువులు కలిసి సమిష్టిగా భద్రత కల్పిస్తున్నట్లు తెలియవచ్చింది. బంగ్లాదేశ్‌లోని 17 కోట్ల జనాభాలో ఎనిమిదిశాతం వరకూ హిందువులున్నారు. ఎక్కువ మంది షేక్ హసీనా ఆవామి లీగ్‌నే బలపరుస్తూ వచ్చారు. అందువల్లనే హసీనా భారత్‌లో పటిష్టమైన బంధం ఏర్పాటుచేసుకున్నారు. ప్రభుత్వం కూలిపోయి కొత్త పాలన యాత్రంగా ఛార్జితీసుకున్న తరుణంలో అల్లరిమూకలు మళ్లీ రెచ్చిపోయాయి. పోలీస్ స్టేషన్లు, జైళ్లు, అవామీ లీగ్ నాయకుల ఇళ్లు, హిందూ వ్యవస్థలనే టార్గెట్‌చేసుకుంటున్నారు. మాజీ ప్రధాని ఖలీదా జియా కుమారుడు బిఎన్‌పి నాయకుడు తారిక్ రహమాన్ ఇప్పటికే అల్లర్లకు కారణం కావద్దంటూ నిరసనకారులను శాంతిపచేసే ప్రయత్నాలుచేస్తున్నారు. కులం మతం ప్రాతిపదికన కాకుండా రాజకీయ రహితంగా బంగ్లాదేశీయులందరినీ రక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎవ్వరిపైనా ప్రతీకారం ఉండకూడదని, ముస్లింలు, హిందూలు, క్రైస్తవులు, బౌద్ధులు, నాస్తికులు, ఆస్తికులు ఎవ్వరైనా సరే అందరినీ సమాన ప్రాతిపదికన పరిగణించాలని అందు వల్లనే మనం ఈరోజు సర్వమత సమానత్వంతో కొనసాగుతున్నట్లు తెలిపారు. సుమారు 300కు పైగా హిందూమతస్తులకు చెందిన వ్యాపార సంస్థలు, ఇళ్లు టార్గెట్‌గా దాడులు జరిగాయి. 15 నుంచి 20 వరకూ హిందూ దేవాలయాలను ధ్వంసంచేసారని, 40మందికిపైగా తీవ్రగాయాల పాలయినట్లు హెచ్‌బిసియూనిటీ మండలి రాణాదాస్‌గుప్త అన్నారు. పలువురు జర్నలిస్టులు, కళాకారులను కూడా లక్ష్యంగాచేసుకుని దాడులుచేసినట్లు తెలిపారు. 25 మంది జర్నలిస్టులను తీవ్రంగా గాయపరిచారని అన్నారు. వారిలో ఎక్కువమంది ముస్లింలే కావడం గమనార్హం.బంగ్లా గాయకుడు రాహుల్ ఆనాంద పూర్వీకుల ఇంటిని దగ్ధంచేసారు. ఆతని సంగీతపరికరాలు, ఫర్నిచర్ మొత్తం కాలి బూడి అయ్యాయి. కుటుంబసభ్యులు ఎలాగో తప్పించుకుని బయటపడ్డారు. 19 వేలమందివరకూ భారతీయులు ప్రస్తుతం ఉన్నారని, వారిలో తొమ్మిదివేలమంది విద్యార్థులేనని తేలింది. వారందరినీ సరిహద్దులద్వారా భారత్‌లోకి పంపించే ఏర్పాట్లుచేసారు. ఎయిర్ ఇండియా ఛార్టర్డ్ విమానం కూడా ఇందుకోసం సర్వీసులు నడిపింది.

ఇదిలా ఉంటే సైన్యంలో మేజర్ జనరల్‌గా ఉన్న జియావుల్ అహసాన్‌పై వేటువేసారు. లెఫ్టినెంట్ జనరల్ మహ్మద్ సైఫుల్ అలాంను విదేశాంగమంత్రిత్వశాఖకు కేటాయించారు. కొందరు లెఫ్టినెంట్ జనరల్లను వారిస్థానాలనుంచి తప్పించారు. భారత్‌కువెళ్లేందుకు ప్రయత్నించిన ఐటి మంత్రి జునైద్ అహ్మద్ పలక్‌ను విదేశాంగ శాఖమాజీ మంత్రి హసన్ మహమూద్‌ను అధికారులు ఢాకా విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. సముద్రమార్గంగుండా భారత్‌కు వెళ్లాలని తొలుత మహమూద్ విఫల యత్నం చేసారు. హసీనా కంటే ముందే పలువురునేతలు వీడివెళ్లిపోయారు. హసీనాను ఆమె సోదరిని అరెస్టుచేసి బంగ్లాకు అప్పగించాలని బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మహబూబ్ ఉద్దీన్ ఖోఖోన్ భారత్‌కు విజ్ఞప్తి చేయడం గమనార్హం. కాగామూడు వారాల ఆందోళనల్లో 440మందికిపైగా చనిపోతే సోమవారం ఒక్కరోజే 109 మంది మృతిచెందారు. సరిహద్దులవద్దభారత్ గట్టినిఘా ఏర్పాటు చేసింది. విమానసర్వీసులన్నీ రద్దయ్యాయి. ఢాకావైపు వెళ్లే రైళ్లన్నింటినీ భారతీయ రైల్వే రద్దుచేసింది.



# గంగా నదికి భారీ వరదలు

## గంటకు నాలుగు సెంటీమీటర్లు పెరుగుతున్న నీటిమట్టం

**వారణాసి, ఆగస్టు 7:** గంగానదిలో ఉప్పొంగిన వరదలకు నీటిమట్టాలు పెరుగుతున్నాయి. అకాల వర్షాలతో కొండప్రాంతాలనుంచి భారీగా వర్షాలు రావడంతో గంగానదికి వరదలు ఉప్పొంగాయి. కేంద్ర జలవనరుల సంఘం అంచనాల మేరకు గంటకు నాలుగు సెంటీమీటర్ల చొప్పున వరదలు పెరుగుతున్నట్లు తేలింది. గంగానదీ తీరంలోని ప్రముఖ ఘాట్‌లలో కూడా వరద జలాలు భారీ ఎత్తున ఉప్పొంగడంతో గంగాఆర్తికి ఆటంకాలు ఏర్పడ్డాయి. చిన్న చిన్న పడవలన్నింటినీ నదిలో తిరగకుండా ఆంక్షలు విధించారు. మాఝి కులానికి చెందిన ప్రజానీకం ఈ నదీ తీరంలో ఎక్కువ నివసిస్తుంటారు. వీరందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రయాగరాజ్‌లోని ఘాట్‌లలోనికి కూడా గంగా వరద నీటిప్రవాహం పెరిగిపోవడంతో ఆప్రాంత వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గంగా, యమున వరదలతో యుపిలోని నదీ తీరప్రాంత వాసులు అల్లాడిపోయారు. అంతేకాకుండా నదిలోకి ఎక్కువగా ప్లాస్టిక్ ఉత్పత్తులు పడేస్తుండటంతో వాతావరణ కాలుష్యానికి కూడా ఎక్కువ కారణం అవుతునన్నదని చెపుతున్నారు. ముందు నదీతీరంలో పారవేస్తున్న ప్లాస్టిక్ ఉత్పత్తులను నివారిస్తే గంగా కాలుష్యం కొంత మేర నివారించవచ్చని అంచనా. ప్రస్తుతం యుపిలో కురుస్తున్న భారీ వర్షాలతో గంగా, యమునా నదులకు వరదలు వెల్లువెత్తినట్లు సమాచారం. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం వారణాసి కావడంలో అధికారులు యుద్ధప్రాతిపదికన అక్కడ సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. వరద ఉధృతి తగ్గేంతవరకూ మత్స్యకారులను చేపల వేటకు వెళ్లవద్దని అధికార యంత్రాంగం ఉత్తర్వులు జారీచేసింది.



# వయనాడ్ ఉపద్రవాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి

## - రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** కేరళలోని వాయనాడు జిల్లాలో వరదలతో కొండచరియలు విరిగిపడిన ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని లోక్‌సభప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్రాన్ని కోరారు. రాహుల్ బుధవారం లోక్‌సభలో జీరో అవర్‌లో మాట్లాడుతూ కొండ చరియలు విరిగిపడినప్రాంతాలను సందర్శించానని ఈ ఉత్పాతం జరిగిన ప్రదేశంలో కీలకమైన రహదారులన్నీ దెబ్బతిన్నాయని అన్నారు. ఈఘటనలో 200 మందికిపైగా మృతిచెందగా వందలమంది ఆచూకీ ఇప్పటికీ గల్లంతయిందని ఆయన అన్నారు. మృతులసంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని, బాధితుల్లో కుటుంబ సభ్యులందరినీ కోల్పోయి ఒంటరిగా మిగిలినవారుసైతం ఉన్నారన్నారు. ఇటువంటి సందర్భాల్లో కేంద్రం బాధిత కుటుంబాలకు అండగా నిలవాలి. ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని వారికి ఇచ్చే పరిహారంపెంచి సమగ్ర పునరావాసం కల్పించాలనికోరారు. సంక్షోభ సమయంలో బాధితులకు సాయం చేసిన వారికి రాహుల్ కృతజ్ఞతలు తెలిపారు. సహాయక చర్యల్లో సహకరించిన కేంద్రబలగాలు సైనికులతోపాటు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రప్రభుత్వాలను ఆయన ప్రశంసించారు.



## బంగ్లా మాజీ ప్రధాని హసీనా తండ్రి బయోపిక్‌లో నటించిన

# యువ నటుడి దారుణ హత్య!



**ఢాకా, ఆగస్టు 7:** రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లో నెలకొన్న అల్లకల్లోల పరిస్థితుల కారణంగా షేక్ హసీనా ప్రధాని పీఠం నుంచి దిగిపోయి, దేశాన్ని వీడాల్సి వచ్చింది. ఆమె రాజీనామా చేయగానే అవామీలీగ్ మద్దతుదారులను లక్ష్యం చేసుకుని అల్లరిమూకలు హింసాకాండకు పాల్పడ్డాయి. ఈ క్రమంలోనే ఓ యువ నటుడు, దర్శకుడైన అతడి తండ్రిని నిరసనకారులు అతికిరాతకంగా చంపేశారు. కాగా ఈ నటుడు గతంలో హసీనా తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ బయోపిక్‌లో నటించడం గమనార్హం. బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ జీవితం, కెరీర్ తొలినాళ్లలో జరిగిన సంఘటనల ఆధారంగా బంగ్లాదేశ్‌కు చెందిన దర్శకనిర్మాత సలీమ్‌ఖాన్ 2021లో ఓ సినిమాను తెరకెక్కించారు. తుంగిపరార్ మియా భాయ్ పేరుతో నిర్మించిన ఈ సినిమాలో సలీమ్ కుమారుడు, నటుడు శాంతోఖాన్ హసీనా తండ్రి రెహమాన్ యుక్తవయసు పాత్రను పోషించాడు.

ఈ సినిమాతో శాంతోఖాన్ కెరీర్ మలుపు తిరిగింది. చిత్రానికి కూడా ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ పెరిగింది. అయితే హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేశారన్న వార్త బయటకు రాగానే శాంతో, సలీమ్‌ను ఆందోళనకారులు లక్ష్యంగా చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న తండ్రికుమారులు చాంద్‌పుర్‌లోని తమ స్వగ్రామానికి పారియేందుకు ప్రయత్నించారు. మార్గమధ్యంలో ఆందోళనకారులు వీరిని అడ్డుకున్నారు. ఆత్మరక్షణ కోసం వీరు కాల్పులు జరిపేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే నిరసనకారులు వీరిని చుట్టుముట్టి కర్రలతో కొట్టి చంపినట్లు స్థానిక పోలీసులు ధ్రువీకరించారు. ఈ తండ్రీకొడుకులకు భారత సినీరంగంతోనూ అనుబంధంఉంది. పశ్చిమబెంగాల్‌లోని టాలీవుడ్‌లో సలీమ్‌ఖాన్ పలు సినిమాలను నిర్మించారు. శాంతోకూడా కొన్ని బెంగాలీ చిత్రాల్లో నటించి భారత ప్రేక్షకులకు చేరువయ్యారు. వీరి మృతి గురించి తెలియగానే పలువురు బెంగాలీ సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సలీమ్‌ఖాన్ స్థానికంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహించేవారు.

హసీనా, ఆమె పార్టీతో ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఢాకాలోని ప్రముఖ బంగ్లాదేశీ జానపద గాయకుడు రాహుల్ ఆనందో నివాసానికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. నిరసనకారులు దాడి చేయగానే రాహుల్ కుటుంబం అక్కడి నుంచి పారిపోవడంతో వారు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం వారు రహస్య ప్రాంతంలో తలదాచుకున్నట్లు తెలుస్తోంది.

# రెజ్లర్ ఫొగట్‌పై అనర్హత వేటు..

## పార్లమెంటులో విపక్షాలు చర్చకు డిమాండ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** ప్యారిస్ ఒలింపిక్స్‌లో రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగట్ పతకం ఆశలుగల్లంతయ్యాయి. అధిక బరువు కారణంగా ఆమెపై అనర్హత వేటు పడింది. నంబర్‌వన్ రెజ్లర్ సుసాకిపై విజయం సాధించి ఫైనల్‌కు చేరిన ఫొగట్‌పై అనర్హత వేటు పడటంతో భారత రాజకీయాల్లో కూడా దుమారం రేగింది. వినేశ్ అనర్హతపై లోక్‌సభలో కేంద్రంప్రకటనచేసింది. విపక్ష ఇండియా కూటమి పార్టీల ఎంపిలు చర్చ జరపాలని పట్టుబట్టాయి. కేంద్ర క్రీడల మంత్రి మన్సుక్ మాండవీయమాట్లాడుతూ వంద గ్రాముల అదనపు బరువు కారణంగా వినేశ్ అనర్హతకు గురైనట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ వద్ద భారత ఒలింపిక్‌సంఘం తీవ్రనిరసన వ్యక్తంచేసిందని తెలిపారు. వినేశ్ ఫొగట్ బరువు 50 కిలోల 100 గ్రాములు ఉన్నట్లు గుర్తించారు. దీనితో రెజ్లర్ అనర్హతకు గురయ్యారు. ఈ వ్యవహారంపై అంతర్జాతీయ సంఘం వద్ద భారత ఐఎఒ తీవ్ర నిరసన వ్యక్తంచేసింది.

ఐఒఎ అధ్యక్షురాలు పిటి ఉష ప్రస్తుతం పారిస్ లోనే ఉన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ కూడా అంతర్జాతీయ ఒలిం పిక్ అసోసియేషన్ చీఫ్‌తో మాట్లాడారు. అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు వినేశ్‌ఫొగట్ సన్నద్ధత కోసం కేంద్రం అన్ని విధాలుగా సాయం అందించిందని మాండవీయ అన్నారు. అనర్హత వేటు వెనుక కుట్ర ఉందని ఫొగట్ తండ్రి ప్రకటించారు. పప్పుయాదవ్, చంద్రశేఖర్, అసదుద్దీన్ ఒవైసీ, హరేంద్ర మాలిక్‌లు లోక్‌సభలో కేంద్రాన్ని ప్రశ్నించారు. వినేష్‌ను కావాలని టార్గెట్‌చేసారని ఎంపిలు ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారం ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని ఆప్‌ఎంపి సంజయ్ సింగ్ కోరారు. సమాజ్‌వాదినేత అఖిలేష్‌యాదవ్ ఈమొత్తం ఉదంతంపై విచారణజరిపించాలని పట్టుబట్టారు. సాంకేతిక కారణాలను లోతుగా అధ్యయనంచేసి నిర్ధారించాలని కోరారు. ఆమె కోసం ప్రభుత్వం 70.45 లక్షలు ఖర్చుచేసిందని మంత్రి వివరించారు. టోక్యో స్వర్ణపతక విజేత సుసాకిని ఓడించి రికార్డు సాధించిందన్నారు.

**ప్రధాని మోడీ ఓదార్పు**

వినేష్ ఫొగట్‌పై అనర్హత వేటు వేయడంపై భారత ప్రధాని నరేంద్రమోడీ స్పందించారు. వినేశ్ నువ్వుఛాంపియన్లకే ఛాంపియన్. నీవు భారత్‌కే గర్వకారణం. ప్రతిభారతీయుడికి నీవు స్ఫూర్తిదాయకం. ఈరోజు నీకు తగిలిన ఎదురుదెబ్బ బాగాబాధిస్తుంది. నిన్ను ఓదార్చేందుకు నావద్ద మాటలు కూడా లేవని ఈ బాధనుంచి సత్వరమే బయటకు రాగలవని ఆకాక్షిస్తున్నట్లు ఆయన ట్వీట్‌చేసారు. సవాళ్లను ఎదిరించడం నీకు బాగా తెలుసని అన్నారు. అలాగే అంతర్జాతీయ ఒలింపిక్‌సంఘం ప్రతినిధులతో కూడా మాట్లాడిన మోడీ ప్యారిస్‌లోనే ఉన్న భారత ఒలింపిక్‌సంఘం చీఫ్ పిటిఉషతో మాట్లాడి అవసరమైన చర్యలుతీసుకోవాలని సూచించారు.




# అడుగేస్తే కరెంటు!

## విద్యుదుత్పత్తి చేసే బూట్లు

**ఇండోర్, ఆగస్టు 7:** సైనిక దళాల కోసం ఇండోర్ ఐఐటి పరిశోధకులు వినూత్న బూట్లను డిజైన్ చేశారు. ఇవి నడక నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలవు. అంతేకాదు వీటిని ధరించినవారి ప్రస్తుత ప్రదేశాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయగలవు. ఇప్పటికే 10 జతల బూట్లను రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థకు సరఫరా చేసినట్లు ఐఐటి అధికారులు తెలిపారు. వీటివల్ల సైనికుల భద్రత, సమర్థత, వారి మధ్య సమన్వయం మరింత మెరుగవుతాయని వివరించారు. ఈ బూట్లలో ట్రిబోఎలక్ట్రిక్ నానోజనరేటర్ పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. ఫలితంగా వీటిని ధరించిన సైనికుడు వేసే ప్రతి అడుగుకీ విద్యుదుత్పత్తి జరుగుతుంది. ఈ కరెంటును బూట్లలోని ఒక సాధనం నిల్వ చేస్తుంది. చిన్నపాటి ఉపకరణాల నిర్వహణకు ఈ విద్యుత్‌ను వాడవచ్చు.

# ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు కేజ్రీవాల్ లేఖ

## పంద్రాగస్టు వేడుకలకు ఆప్ మంత్రి అతిషి జెండావందనం



**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 వేడుకల్లో జెండా వందన కార్యనరకమం నిర్వహించేందుకు మంత్రి అతిషికి అనుమతి ఇవ్వాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాకు సిఎం అరవింద్‌కేజ్రీవాల్ లేఖరాసారు. ఈమేరకు ఆమ్ ఆద్మీపార్టీ ప్రకటన కూడా విడుదలచేసింది. ప్రతి ఏడాది ఆగస్టు 15న ఛత్రసాల్‌స్టేడియం వేదికగా కేజ్రీవాల్ ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులోను, మనీలాండరింగ్ జరిగిందన్న కేసులు ఎదుర్కొనడంతో ఈ ఏడాది మార్చినెలలో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టుచేసారు. అప్పటినుంచి ఆయన తీహార్‌జైలులోనే ఉన్నారు. సార్వత్రిక ఎన్నికలవేళ తాను ఎన్నికల ప్రచారం నిర్వహించుకోవాలని సుప్రీంకోర్టులో ఆయన పిటిషన్ దాఖలుచేసారు. దీనితో ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరుచేసింది. ఎన్నికల ప్రచారం పూర్తికాగానే సిఎం కేజ్రీవాల్ మళ్లీ జైలులోకి వెళ్లిపోయారు. అప్పటినుంచి ఆయన తీహార్‌జైలులోనే ఉన్నారు. ఇదే కేసులో ఇటీవలే స్థానిక కోర్టు కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరుచేసింది.

దాంతో ఆయన విడుదలవుతారని అంతా భావించారు. కానీ ఇదే కేసులో ఆయన్ని సిబిఐ సైతం అరెస్టుచేసింది. దీనితో బెయిల్ వచ్చినా బయటకు రాలేని పరిస్థితిలో అరవింద్ కేజ్రీవాల్ జైలులోనే ఉండిపోయారు. బెయిల్‌కోసం ఆయన ప్రస్తుతం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ ఆయనకు బెయిల్ రానిపరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో ఆగస్టు 15 జెండా వందన కార్యక్రమంలో ఢిల్లీ ఆప్ ప్రభుత్వం నిర్వహించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఏటా హాజరవుతున్నారు. ఈఏడు ఆ పరిస్థితి లేదు. ఇక ఢిల్లీ డిప్యూటి సిఎం మనీశ్ సిసోడియా కూడా తీహార్ జైలులోనే ఉన్నారు. ఆయన కూడా ఇదే కేసులో అరెస్టు అయ్యారు. ఈపరిస్థితుల్లో మరో వారం రోజుల్లో జెండా పండుగవేడుకల్లో ఎవరూ పాల్గొంటారంటూ ఓ చర్చ సైతం మొదలయింది.

ఆ క్రమంలో మంత్రి అతిషి పేరును పార్టీలోని నేతలు తెరపైకి తీసుకువచ్చినట్లు సమాచారం. అదీకాక ప్రభుత్వ పరంగా ఏమైనా నిర్ణయాలు వెల్లడించాల్సి ఉన్నా మోడీ ప్రభుత్వంపై నిప్పులు చెరగాలన్నా అతిషి ముందుంటారనే అంశం అందరికీ తెలిసిందే. దీనితో త్రివర్ణ పతాకం ఎగరవేసే బాధ్యతలు ఆమెకు అప్పగించాలని ఆమ్ ఆద్మీపార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ ఎల్జీ నిర్ణయంపైనే ఆమ్ ఆద్మీపార్టీ ఎదురుచూస్తోంది.

# ఎలాన్ మస్క్ నన్ను ఇంటర్వ్యూ చేస్తారు: ట్రంప్



**వాషింగ్టన్, ఆగస్టు 7:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. అటు డెమొక్రటిక్, ఇటు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులు హోరాహోరీగా ర్యాలీలు చేస్తున్నారు. వివిధ కార్యక్రమాలతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ పరంపరలో వివిధ టివి ఛానెళ్లకు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ప్రముఖులతో చర్చిస్తూ తమ అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. ఈ క్రమంలో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఓ కీలక విషయం వెల్లడించారు.

టెస్లా, స్పేస్‌ఎక్స్ సంస్థల అధినేత, బిలియనీర్ ఎలాన్ మస్క్ తనని ఇంటర్వ్యూ చేయబోతున్నట్లు ట్రంప్ వెల్లడించారు. బుధవారం ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మస్క్ మాత్రం దీనిపై ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ ఇంటర్వ్యూ ఎక్స్‌లో ప్రసారమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ట్రంప్‌ను ఎక్స్ నిషేధించిన విషయం తెలిసిందే. మరోవైపు మస్క్ తానే సృష్టించినట్లుగా చెబుతున్న పొలిటికల్ యాక్షన్ కమిటీపై మిషిగన్, నార్త్ కరొలినా ఎన్నికల బోర్డు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

ఈ కమిటీ ఓటర్ల సమాచారాన్ని దుర్వినియోగం చేస్తోందని, అనేక మందిపై నిఘా వేస్తోందని ఆరోపణలున్నాయి. ఓటర్ల వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తోందనే వాదన ఉంది. వీటన్నింటిపై తాజాగా ఎన్నికల అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ పిఎసి ట్రంప్‌కు మద్దతుగా పనిచేస్తోంది. ఈ తరుణంలో మస్క్‌తో ఇంటర్వ్యూ ప్రకటన వెలువడడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# అమెరికా జాతీయ పక్షిగా 'బాల్డ్ ఈగిల్'

**వాషింగ్టన్,ఆగస్టు 7:** రెండుశతాబ్దాల తర్వాత అమెరికా ఇపుడు తన జాతీయ పక్షిని ఎంపిక చేసుకుంది. దశాబ్దాలుగాఈ పక్షిని గుర్తుగా వాడుతున్నా హోదా మాత్రం రాలేదు. ది బాల్డ్ ఈగిల్ పక్షిని అమెరికానుసూచించేచిహ్నంగా అమెరికా సెనేట్ ఆమోదించింది. అధికారపక్షిగా ఎంపిక చేసిన బిల్లుకు వమోంలభించింది. మిన్నెసోటాకు చెందిన డెమ్రాట్ సెనేటర్ అమీ క్లోబుచర్ ఈ ప్రతిపాదనచేస్తే సెనేట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. సుమారు 240 ఏళ్లుగా బాల్డ్ ఈగిల్ (ప్రత్యేక తరహా గద్ద)ను అమెరికాప్రభుత్వంలో కూడా అనేక సందర్భాల్లో గుర్తుగాను, ప్రత్యేక చిహ్నంగాను వాడుతున్నారు.అయితే అధికారిక హోదా మాత్రం రాలేదు. రోమన్ హయాంనుంచి కూడా ఈ గుర్తును కొనసాగిస్తున్నా, రోమన్ సామ్రాజ్యం పతనం అయినా కూడా ఈ గద్దలు తిరుగుతూనే ఉన్నాయి. తలభాగంమొత్తం తెల్లగాను, మిగిలిన భాగం మొత్తం నలుపురంగుతో ఉండే ఈ గద్ద ఇపుడు అధికారిక చిహ్నంగా మారింది. అమెరికా వ్యవస్థాపకులప్పటినుంచి కూడా ఈ గద్దను గుర్తుగా కొనసాగించారు. అయితే సరిహద్దులు దాటి ఈ పక్షులు వెళ్లిపోయాయి. ప్రాథమికంగా అమెరికాలోను, కెనడా, మెక్సికో ప్రాంతాల్లో ఈగద్దలు తిరుగుతుంటాయి. 1782 ప్రాంతంనుంచి కూడా అధికార పక్షి క ఆకపోయినా ఈ గద్దను పలుపర్యాయాలు వాడుతూనే వచ్చారు. కాంగ్రెస్‌ప్రతినిదుల సభ కార్యదర్శి ఛార్లెస్ థామస్సన్‌కూడా వైట్ ఈగల్‌ను అధికార పక్షిగా ప్రకటించేందుకు సాగించిప ఏకాభిప్రాయంలో విఫలం అయ్యారు. ఇపుడు అమెరికా గ్రేట్ సీల్ అంటే రాజముద్రగా కూడా వ్యవహరిస్తారు. రెండోప్రపంచ యుద్ధం తర్వాత కొన్ని జంతుజాలాలను తరిమేసేందుకు అమెరికా యంత్రాంగం రసాయనాలను వాడింది. ఈ పక్షులనుప్రమాదకర పక్షులుగా పరిగణించారు.



8-8Pg6exHMNWJQE.qxd:8-8Pg6exHMNWJQE.qxd 01/01/01 9:31 AM Page 1



# నష్టపరిహారం చెల్లించకుండా వైఎస్సార్సీ ప్రభుత్వం ఇంటిని కూల్చేసింది

## - 22వ రోజు మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్' కు వినతుల వెల్లువ



**మంగళగిరి,ఆగస్టు 07,ప్రభాతవార్త :** సమస్యలు పరిష్కరించాలంటూ ఉండవల్లిలోని విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజా దర్బార్"కు వినతులు వెల్లువెత్తాయి.మంత్రి లోకేష్ ను నేరుగా కలసి సమస్యలు విన్నవించేందుకు జోరువానను సైతం లెక్కచేయకుండా ఉదయం నుంచే ప్రజలు బారులు తీరారు.22వ రోజు "ప్రజాదర్బార్" లో ప్రతి ఒక్కరి కష్టాన్ని విన్న మంత్రి..ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.పలు విజ్ఞప్తులపై అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మంగళగిరి 17వ వార్డుకి చెందిన ఓసూరి వెంకయ్య మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. గౌతమ బుద్ధా రోడ్డులో నివాసముండే తన ఇంటిని గత వైసీపీ ప్రభుత్వంలో రోడ్డు వెడల్పు పేరుతో సగ భాగం కూల్చారని, ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్ ట్రాన్స్ఫారమ్ కూడా ఏర్పాటు చేశారు.తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లి హరిజనవాడకు చెందిన జే.ప్రియాంక మంత్రి లోకేష్‌ను కలిసి,తన భర్త చనిపోయి ఇబ్బందులు పడుతున్నానని,తన ఇద్దరు పిల్లల భవిష్యత్ కోసం సీఆర్‌డిఏ రైతు కూలీ పెన్షన్ అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పుట్టుకతో దివ్యాంగుడైన తనకు ఎలాంటి ఆధారం లేదని,అంగన్‌వాడీ ఉద్యోగం చేసే తన సతీమణి గతేడాది మరణించిందని ఉండవల్లికి చెందిన శిఖా శేఖర్‌బాబు మంత్రిని కలసి కన్నీటి పర్యంతమయ్యారు. తన ఇద్దరు కుమార్తెలకు ఉద్యోగం కల్పించడంతో పాటు టిడ్కో ఇంటిని మంజూరు చేసి ఆదుకోవాలని విన్నవించారు. మంగళగిరికి చెందిన ఆర్.అశోక్‌బాబు అనే కాంట్రాక్టర్ మంత్రి నారా లోకేష్‌ను కలసి తన సమస్యను వివరించారు.తాడేపల్లి,తెనాలి మున్సిపాలిటీ పరిధిలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద పూర్తిచేసిన సివిల్ పనులకు గత వైసీపీ ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్రంగా నష్టపోయానని తెలిపారు.అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. బిల్లులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న తాను అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నానని,స్థలం మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం చినకాకాని కి చెందిన కె.ధనరాజ్ విజ్ఞప్తి చేశారు.

పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. రేషన్ కార్డులో తన ఇద్దరి పిల్లల పేర్లు నమోదుచేసేలా ఆదేశాలు జారీ చేయాలని మంగళగిరికి చెందిన కె.పూర్ణశేఖర్ మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.గతంలోఎన్నిసార్లు అర్జీలు పెట్టినా పట్టించుకోలేదన్నారు.

ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

# రాష్ట్రం సుభిక్షంగా సురక్షితంగా ఉండాలి



## - పసుపు - కుంకుమలతో కృష్ణమ్మకు చీర, సారె సమర్పణ

## - పులిచింతల గేట్లు లిఫ్ట్‌చేసిన ఎమ్మెల్యేలు రాజగోపాల్, ప్రవీణ్

**జగ్గయ్యపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపాడిపంటలతో సుభిక్షంగా-సురక్షంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), గుంటూరు జిల్లా పెద్దకూరపాడు ఎంఎల్ఏ భాష్యం ప్రవీణ్ ఆకాంక్షిస్తూ కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం పులిచింతల ప్రాజెక్టును సందర్శించిన ఎంఎల్ఏలు ఇరువురు జలహారతి కార్యక్రమంలో పాల్గొని కృష్ణమ్మకు పసుపు-కుంకుమలతో సారె, చీరలను సమర్పించారు. తొలుత ఎంఎల్ఏలకు పులిచింతల ప్రాజెక్టు అధికారులు చేసిన ఏర్పాట్లతో వేదపండితులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అధికారులు సూచించిన విధంగా గేట్లు లిఫ్ట్‌చేశారు. తదనంతరం పులిచింతల అతిథి గృహంలో వరద నీటి ప్రవాహంపై అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏలు మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రావటంతోనే మొట్టమొదటగా రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులపై అధికారులతో సమీక్షలు నిర్వహించారన్నారు. ప్రాజెక్టుకు ఎగువ నుండి భారీగా వరదనీరు వచ్చే అవకాశాలున్నాయన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు చెప్పారు. గత పాలకులు ప్రాజెక్టు నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ప్రాజెక్టు మరమ్మతులకు కూడా నిధులు లేకుండా చేశారని విమర్శించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల అనుసంధానంగా త్వరలో కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మించనున్నట్లు వెల్లడించారు.

ఇందుకు టెండర్ ప్రక్రియ కూడా ముగిసిందని, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయన్నారు. వీలైనంత త్వరగా బ్రిడ్జి నిర్మిస్తామని తద్వారా ప్రజలకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని తెలిపారు.

# జిల్లా అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలి

## - అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి: కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త బ్యూరో** విజన్ ఆంధ్ర-2047లో భాగంగా జిల్లా అభివృద్ధికి విజన్ అనంతపురం కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. బుధవారం రాత్రి అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఈ నెల 5వ తేదిన ఏపి సెక్రటేరియట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌పై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 5వ తేదిన ఏపి సెక్రటేరియట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్స్‌తో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ వికసిత్ భారత్-2047కి అనుగుణంగా వికసిత్ ఆంధ్ర-2047 అనే విజన్ ప్లాన్‌ను సిద్ధం చేస్తోందని, అందులో భాగంగా జిల్లాలోని అన్ని శాఖల డిపార్ట్‌మెంట్ గురించి సంక్షిప్త వివరాలు, ప్రత్యేకత, 100 రోజుల యాక్షన్‌ప్లాన్, ఒక సంవత్సరం కార్యచరణ ప్రణాళిక, విజన్ 2047కు సంబంధించి రాష్ట్ర పిపిటిని అనుసరించి జిల్లా పిపిటిని తయారు చేసి గురువారంలోపు అందజేయాలన్నారు. ఇందుకు నోడల్ అధికారిగా సిపిఓని నియమించడం జరిగిందన్నారు. విజన్ 2047కు సంబంధించి ఆన్‌లైన్ పోర్టల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేలా పని చేయాలని, ప్రతి ఒక్కరూ పోటీ స్ఫూర్తిని తీసుకోవాలని, చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో అందరూ పని చేయాలన్నారు. విజన్-2047కు సంబంధించి గురువారం నుంచి డైలీ రిపోర్టింగ్ మొదలవుతుందని, ప్రతిరోజు డైలీ రిపోర్టింగ్ చూడాలన్నారు. అధికారులకు పని తీరుపై స్పష్టత ఉండాలని, మండల అధికారులతో విజన్ డాక్యుమెంట్, మండల ప్లానింగ్ తయారు చేయించాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు రాష్ట్రస్థాయిలోని హెచ్ఓడిలు వాట్సాప్ గ్రూపులలో పెట్టిన రిపోర్టులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ముందంజలో ఉండేలా అధికారుల పనితీరు ఉండాలన్నారు. జిల్లాలో ఈ పంట రిజిస్ట్రేషన్‌పై పురోగతి చూపించాలని, సిసిఆర్‌సి కార్డుల మంజూరు మరింత పెంచాలన్నారు. పశుసంవర్ధక శాఖ పరిధిలో వ్యాక్సినేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎస్ఆర్ఈజిఎస్ కింద క్యాటిల్ సీసడ్స్ ఏర్పాటుపై శ్రద్ధ పెట్టాలన్నారు. ఉద్యాన శాఖ కింద అరటి, డ్రాగన్ ఫ్రూట్స్, ఇతర ఉద్యాన పంటల క్లస్టర్‌లని మరింత అభివృద్ధి చేయాలని, ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని మరింత పెరిగేలా చూడాలని, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. హెచ్ఎల్‌సి, హెచ్ఎన్ఎస్ఎస్ పరిధిలో కాలువలను నింపుతామనే దానిపై ప్రణాళిక తయారు చేయాలని, తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి ఉందని, వచ్చే వంద రోజుల ప్రణాళికపై



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

అధికారులంతా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రతి సోమవారం సాయంత్రం 30 నిమిషాలు ఆల్ ఇండియా రేడియో కార్యక్రమంలో రైతులు, ప్రజలకు ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా అందుబాటులో ఉండి వారి సమస్యలకు పరిష్కారం చూపించాలన్నారు. జిల్లాలో అటవీ ప్రాంతంలో ప్లాంటేషన్ మరింత పెంచాలని, అధికారులంతా ఫైళ్లను ఈ ఆఫీస్‌లోనే పంపాలన్నారు. ఇతర జిల్లాలకు చెందిన వారు జిల్లాలకు వచ్చి ఇసుకకు తీసుకెళ్తున్నారని, ఇది మంచిదని, జిల్లాలో ఎక్కడ అక్రమ ఇసుక మైనింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని, కొత్త ఇసుక రీచ్‌లను గుర్తించాలన్నారు.

# ఎమ్మెల్సీగా బొత్సను గెలిపించండి

## - మాజీ సిఎం వైఎస్ జగన్



**విజయవాడ.ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజాప్రతిధులతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమావేశమయ్యారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను గెలిపించాలన్నారు.ఈ ఎన్నికల్లో గెలిచిన వారు పోటీ చేసిన వారు అందరు ఏకగ్రీవంగా బొత్స సత్యనారాయణను పోటీకి నిలపాలన్నారు.ఆయన గెలుపుకు మీరంతా అండగా ఉండాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీకి తగిన సంఖ్యాబలం లేదన్నారు.నైతిక విలువలు పాటిస్తే గనుక టీడీపీ పోటీ పెట్టకూడదన్నారు.మనం అధికారంలో ఉంటే విలువలు పాటిస్తూ పోటీ పెట్టె వాళ్ళం కాదన్నారు.ఇక్కడ 380పై చిలుకు ఓట్ల అధికత్యత ఉందని తెలిసినా టీడీపీకి పెటీకి దిగుతోందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో చంద్రబాబ తన నైజం చూపించారన్నారు. చంద్రబాబు అధర్మ యుద్ధం చేసే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. డబ్బుతో ప్రలోభ పెట్టాలని చూస్తున్నాడని,రాజకీయాల్లో విలువలను మరింత దిగజారుస్తున్నాడని ఆరోపించారు. విలువలు విశ్వసనీయ కలిగిఇన రాజకీయాలు చిరకాలం నిలుస్తాయన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెట్టి తరువాత మనల్ని అందరు వెక్కిరించారన్నారు. రాజకీయాల్లో ఇద్దరుతో ఆరంభమైన తన ప్రయాణాన్ని అధికారాన్ని సాధించే స్దితికి చేరిందని వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.కాంగ్రెస్ పార్టీ నుంచి తాను బయటకు వచ్చిన తన వెంట అమ్మనడిచిందన్నారు. తరువాత తనను నమ్మిన వాళ్ళు రాజీనామాలు చేసి బయటకు వచ్చారు.

మళ్ళీ పోటీ చేసి గెలిచారు.2014లోని మనం అబద్దాలు చెబితే గెలిచే వాళ్ళం, మనం చేయలేని పనులు చేయలేమని స్పష్టం చేసారు.చంద్రబాబు అధికారంలోకి రుణమాఫీ తదితర వాగ్దానాలతో వచ్చారు.

# సిపిఐ సీనియర్ నేత ఎం.వి.రమణ కన్నుమూత

**అనంతపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లా సీపిఐ సీనియర్ నేత మాలపాటి వెంకటరమణ (ఏం.వి.రమణ) (82) బుధవారం అనారోగ్యం మృతి చెందారు. గత వారం రోజుల నుంచి చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో తుది శ్వాస విడిచారు. నీతి నిజాయితీతో విలువల కోసం కమ్యునిస్టు పార్టీలో పార్టీలో వివిధ హోదాల్లో పని చేశారు. నిరాడంబరమైన జీవితాన్ని కొనసాగుతూ ప్రజా సమస్యలు ముఖ్యంగా రైతు సమస్యలపై సిపిఐ తరపున ఎంవీ రమణ పని చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కళ్యాణదుర్గం తాలూకా బెలుగుప్ప మండలం వెంకటాద్రి పల్లి గ్రామంలో జన్మించిన కామ్రేడ్ రమణ విద్యార్థి దశలోనే కమ్యునిస్టు భావాజాలం పట్ల ఆకర్షితులై విద్యార్థి దశ నుంచే ఏ.ఐ.ఎస్.ఎఫ్‌లో చురుకుగా పని చేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమానికి కన్వీనర్‌గా నాయకత్వం వహజంచారు. ఆ తర్వాత సిపిఐ అగ్ర నాయకులు స్వర్గీయ నీలం రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం తాలూకా పార్టీ కార్యదర్శిగా పని చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులుగా ఆ తర్వాత జిల్లా పార్టీ కార్యదర్శిగా, రాష్ట్ర సమితి సభ్యులుగా, కంట్రోల్ కమిషన్ సభ్యులుగా ప్రస్తుతం రాష్ట్ర సమితి ప్రత్యేక ఆహ్వానితులుగా కొనసాగుతున్నారు. ఆయన నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఎన్నో ఆటుపోట్లు ఎదురైన మొక్కవోని ధైర్యంతో అనంతపురం జిల్లాలో పార్టీ ఉన్నతికి ఎంతో కృషి పార్టీ క్రమశిక్షణ గల నాయకునికి పార్టీలో గుర్తింపు పొందారు. కళ్యాణదుర్గం సిపిఐ నాయకులుగా పని చేసినప్పుడు పార్టీ బలోపేతం కోసం భూ పోరాటాలకు నాయకత్వం కామ్రేడ్ ఎంవి.రమణ వహించారు. కామ్రేడ్ సదాశివన్, నీలం రాజశేఖర్‌రెడ్డి, వి.కె.ఆదినారాయణరెడ్డి, పిఎస్.శర్మ, బంగి ఎర్రిస్వామిల నాయకత్వంలో గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం పని చేసి వారి మన్నాలు పొందారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు సురవరం సుధాకర్‌రెడ్డితోపాటు ఉద్యమం పాల్గొన్నారు. కామ్రేడ్ రమణకు కుమారుడు, కోడలు, మనవడు, మనవరాళ్లు ఉన్నారు. వీరి అంతిమ సంస్కారాలు రేపు మధ్యాహ్నం నిర్వహిస్తాం అని ఆయన కుమారుడైన వేణుగోపాల్ తెలిపారు.

# తిరుమల ఘాట్‌లో జెట్‌స్పీడ్‌తో విద్యుత్ బస్సులు !

**తిరుమల,ఆగస్ట్ 7ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా తిరుమల-తిరుపతి మధ్య నడుస్తున్న ఆర్టీసి విద్యుత్ బస్సులు జెట్‌స్పీడ్‌తో దూసుకెళుతున్నాయి. ఈ బస్సుల వేగనియంత్రణలో అటు ఆర్టీసి అధికారులుగానీ ఇటు విద్యుత్ బస్సులు నడువుతున్న ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లుగానీ అవగాహన లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. బుధవారం ఉదయం తిరుమల కొండపై జిఎన్‌సి టోల్‌గేట్‌కు చేరుకోకముందే పైకి వచ్చే ఘాట్‌లో విద్యుత్ ఆర్టీసి బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీ కొనడంతో ఇద్దరు యువకులు దుర్మణం చెందారు. టిటిడి అటవీశాఖ నర్సరీ పక్కన ఘాట్‌రోడ్డుపై వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొనడంతోనే ఈ ప్రమాదం జరిగిందని తిరుమల ట్రాఫిక్ పోలీసుల ప్రాథమిక అంచనా. ఈ సంఘటనలో తమిళనాడు తిరువళ్ళూరు జిల్లా పళ్ళిపట్టుకు సమీపంలోని వెలిఅగరంకు చెందిన ఏఎస్ కార్తీక్(28),అతనితో బాటు వచ్చిన మరో యువతి(26) అక్కడికక్కడే దుర్మణం చెందారు. ఈ దారుణసంఘటనకు ఆర్టీసి విద్యుత్ బస్సు డ్రైవర్ వేగమే కారణంగా పోలీసులు అనుమానిస్తున్నారు. సరిగ్గా ఏడాది క్రిందట తిరుమల మొదటిఘాట్‌లో విద్యుత్ ఆర్టీసి బస్సు డ్రైవర్ అజాగ్రత్తతో అదుపుతప్పి చిన్నపాటి లోయలోకి బోల్తాపడిన ఘటన విదితమే. ప్రయాణీకులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. తిరుమలకొండపైన,తిరుపతి నగరంలోనూ విద్యుత్ ఆర్టీసి బస్సులు జెట్‌ల్లా అత్యంత వేగంతో రోడ్లపై దూసుకుపోతున్నాయి. ఘాట్‌లో విద్యుత్ బస్సుల సమయపాలన, వేగనియంత్రణలేని విషయాలపై ఇప్పటికే ఆర్టీసి అధికారులకు టిటిడి విజిలెన్స్ అధికారులు ఫిర్యాదులు చేసిన సందర్భాలు ఉన్నాయి. తిరుమల-తిరుపతి మధ్య ఆర్టీసి విద్యుత్ బస్సులు పూర్తిగా ఆ సంస్థ ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లే బస్సులు నడువుతున్నారు. దీంతో ఆర్టీసి అధికారులు కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉంది. బుధవారం జరిగిన దారుణప్రమాదం తొలికేసుగా నమోదైంది. ఇద్దరు యాత్రికుల ప్రాణాలు బలిగొంది. విద్యుత్ బస్సులు వేగంగా వెళ్లడంతోనే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయనేది తెలుస్తోంది. తిరుమలలో కాలుష్యంలేని పర్యావరణ పరిరక్షణకు విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సులను ఒప్పందంమేరకు ఓ ప్రైవేట్ సంస్థ 70వరకు బస్సులను ఆర్టీసికి అప్పగించింది. ఈ బస్సులు రెండు సంవత్సరాల క్రిందట తిరుమల-తిరుపతి మధ్య ప్రవేశపెట్టారు. అప్పటినుండి ప్రయాణీకులను సురక్షితంగానే గమ్యస్థానాలకు చేర్చుతున్నాయి. గతంలోనూ అదుపుతప్పి బోల్తాపడింది. తాజాగా బుధవారం ఉదయం అలిపిరి డిపోకు అనుబంధంగా ఉన్న ఓ ఎలక్ట్రికల్ బస్సును డ్రైవర్ కాంతారావు నడిపే సమయంలో తిరుమలలో ఇద్దరు యాత్రికుల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. ఇప్పటికైనా ఆర్టీసి ఉన్నతాధికారులు ఆర్టీసి సంస్థకు చెందిన విద్యుత్‌తో నడిచే బస్సులను ప్రవేశపెట్టి డ్రైవర్లకు శిక్షణ ఇవ్వడం మంచిదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



# రాష్ట్రంలో వరల్డ్ క్లాస్ ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు

## - ఉన్నత విద్యశాఖ అధికారులతో మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,ఆగస్టు 07,ప్రభాతవార్త :** ఏపిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ హబ్‌గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ ధ్యేయమని ఇందులో భాగంగా ప్రతిష్టాత్మక గ్లోబల్ యూనివర్సిటీ ఏర్పాటుచేస్తామని రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.రాష్ట్రంలో హయ్యర్ ఎడ్యుకేషన్ విభాగం పనితీరు,ర్యాంకింగ్ మెరుగుదల, ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఏర్పాటు తదితర అంశాలపై అధికారులతో మంత్రి లోకేష్ బుధవారం సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఏఐ వర్సిటీని రాష్ట్రంలో ఒక్కడ ఏర్పాటుచేయాలి,ఇతర అంశాలపై అధ్యాయనం చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు.ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమైనందున వచ్చే ఏడాది నుంచి యూనివర్సిటీలు,డిగ్రీ కళాశాలల్లో అకడమిక్ క్యాలెండర్ పక్కగా అమలు చేయాలని ఆదేశించారు.ర్యాంకింగ్ విషయంలో ఆంధ్రా యూనివర్సిటీ వెంకటేశ్వర యూనివర్సిటీ జెఎన్‌టియు మాత్రమే సంతృప్తికర పనితీరు కనబరుస్తున్నాయన్నారు.పిజీ విద్యార్థులకు పీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు.విద్యార్థులు కుల ధృవీకరణ పత్రాల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని త్వరలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పారు.సమర్థవంతమైన నిర్వహణకోసం నిపుణులతో ఎక్స్‌ఫర్ట్ కమిటీ నియామకం, ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఏర్పాటు ద్వారా సమీకృత సేవలు అందించడం,అప్రెంటిస్ ఎంబడెడ్ డిగ్రీ ప్రోగ్రామ పనితీరు తదితర అంశాలపై మంత్రి లోకేష్ సమీక్షించారు.సమావేశంలో ఉన్నత విద్య కార్యదర్శి సాగర్ ,హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జి చైర్మన్ రామ్మోహనరావు,కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా భాస్కర్,స్కిల్ డెవలప్‌మెంట్ విసి అండ్ ఎండి గణేష్‌కుమార్ పాల్గొన్నారు.



రాజధాని అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులను ఎమ్మెల్యేలతో కలసి ప్రారంభిస్తున్న మంత్రి నారాయణ

# అమరావతికి కొత్తకళ, జంగిల్ క్లియరెన్స్ పనులకు శ్రీకారం

## - పురపాలక శాఖ మంత్రి నారాయణ

**సచివాలయం,ఆగస్టు 07,ప్రభాతవార్త :** రాజధాని అమరావతికి కొత్త కళ రానుందని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎలాంటి పనులు చేపట్టకపోవడంతో దట్టమైన అడవిని తలపించేలా ఏపుగా పెరిగిపోయిన తుమ్మచెట్లు,ముళ్ళకంపలతో భూములిచ్చిన రైతులు కూడా తమ భూమి ఎక్కడుందో తెలుసుకోలేని పరిస్థితి ఏర్పడింది.సీఎం చంద్రబాబు ఆదేశాలతో పురపాలక శాఖ మంత్రి నారాయణ అమరావతి స్థితిగతులపై రోజువారి సమీక్షలు చేస్తూ పనులను ఎలా మొదలెట్టాలనే దానిపై దృష్టి పెట్టారు.దీంట్లో భాగంగానే ముందుగా అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులకు శ్రీకారం చుట్టారు.మొత్తం 36.5కోట్లతో నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌సీసీ) సంస్థ ఈ పనులను టెండర్ ద్వారా దక్కించుకుంది.మొత్తం 23వేల 429ఎకరాల్లో జంగిల్ క్లియరెన్స్ పనలను యుద్ధప్రాతిపదికన చేపట్టింది.ఇవాళ ఉదయం 9గంటలకు అమరావతిలోని రహదారిని ఆనుకొని ప్రస్తుత సచివాలయం ఉన్న వెనుకవైపు జంగిల్ క్లియరెన్స్ పనులను ప్రారంభించారు.స్థానిక ఎమ్మెల్యే తాడికొండ శ్రావణ్‌కుమార్ తో కలసి ప్రత్యేక పూజలు అనంతరం స్వయంగా పొక్లెయిన్ ను ఆపరేట్ చేసి పనులను ఉత్సాహంగా ప్రారంభించారు మంత్రి నారాయణ.

# వైఎస్సార్సీకి రాజీనామా చేస్తున్నా!

## - పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 7, (ప్రభాతవార్త) :** 25 ఏళ్ళుగా పిఠాపురం ప్రజానీకంతో మమేకం అయి ఉన్నానని, నా కింద క్యాడర్ కోసమే వైసీపీకి రాజీనామా చేస్తున్నానని మీడియా ముఖంగా మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడారు. పిఠాపురం ప్రజలు నన్ను రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని తెలిపారు. వారికి నేను రుణపడి ఉంటానన్నారు. నాకు వెన్నుపోటు రాజకీయాలు తెలియవన్నారు. జగన్‌తో నాకు ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. నాకు ఎవరితో ఎటువంటి ఇబ్బంది అనేది మీకు తెలుసని అన్నారు. అనుచరులతో చర్చించి భవిష్యత్తుపై ఓ నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. పిఠాపురంలోనే ఉంటానన్నారు. అందరికీ అండగా నిలుస్తానన్నారు. కూటమిలో అన్ని పార్టీలు నుంచి ఆహ్వానం ఉందన్నారు.

కూటమి పార్టీలో చేరతానన్నారు. ఏ పార్టీ అనేది క్యాడర్‌తో కలిసి నిర్ణయం తీసుకుంటానన్నారు. పెత్తనం చేయడానికి మాత్రం వెళ్లడం లేదన్నారు.

# నేతన్న చేయూతకై ప్రత్యేక ప్రణాళిక: టిఎస్ మంత్రి తుమ్మల

## నేతన్నలకు,డిజైనర్లకు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులు అందజేత

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** చేనేత కార్మికులకు చేయూత నిచ్చేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించనున్నట్లు చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. అలాగే నేత రంగం అభివృద్ధికి శాశ్వత పథకాలు అమలు చేస్తామన్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులను 32 మంది నేత, డిజైనర్లకు బుధవారం మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేత కార్మికులకు మేలైన జీవితం కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు.

చేనేత కార్మికుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. ప్రతీ చేనేత కళాకారునికి ప్రభుత్వ సహ కారం అందాలన్నారు. నేతలన్నల జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత ప్రభుత్వానిదేనిని తేల్చి చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఉత్పత్తులు తయారు చేయాలని





సూచించారు. 36,133 మంది నేత కార్మికులకు చేయూత నిచ్చేందుకు

బడ్జెట్‌లో 90 కోట్ల రూపాయలు, నేతన్న బీమా కింద 36,777 మంది కార్మికులకు 15 కోట్ల రూపాయలు కేటాయించామని వివరించారు. బీమా నిమిత్తం ఇప్పటి వరకూ 124 మరణాలకు సంబంధించిన

క్లైమ్‌లకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయలు చొప్పున 20 కోట్లు వారి కుటుం బసభ్యులకు అందించినట్లు తెలిపారు.

# భగవద్గీతపై షార్ట్ విడియో.. నటుడు బిత్తిరి సత్తిపై కేసు

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** తెలంగాణ యాసతో గుర్తింపు పొందిన నటుడు బిత్తిరి సత్తి (చేవెళ్ల రవి) భగవద్గీతపై తీసిన ఓ చిన్నపాటి షాట్ వీడియోపై వివాదం ఏర్పడింది. ఈ వీడియో హిందువులకు పవిత్రమైన భగవద్గీతను అపవిత్రం చేసేలా వుందని రాష్ట్రీయ వానరసేన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మేరకు బిత్తిరి సత్తిపై సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. భగవద్గీతను బిల్లు గీత అంటూ బిత్తిరి సత్తి పేరడీ చేస్తూ షాట్ వీడియో రూపొందించాడు. ఇందులో భగవద్గీతను అనుకరిస్తూ తనదైన శైలిలో వ్యంగంగా సత్తి తెలంగాణ యాసలో పదాలు కలిపాడు. ఇది సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. దీనిపై మొదట హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేయగా తాజాగా రాష్ట్రీయ వానరసేన హైదరాబాద్ సైబర్ క్రైంపోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. మరోవైపు సోషల్ మీడియాలో భగవద్గీతను కించపరిచే విధంగా వున్న ఈ వీడియోను తొలగించడంతో పాటు సత్తి క్షమాపణ చెప్పాలన్నారు.

MN 11PAGE-GNT:MN 11PAGE-GNT 01/01/01 9:06 AM Page 1



గుంటూరు వార్త

## రాష్ట్రంలో చేనేతలకు స్వర్ణయుగం: మంత్రి సవిత

**బాపట్ల, ఆగస్టు 7,(ప్రభాతవార్త):** చేనేత కష్టాలు, సమస్యలు పరిష్కరించడానికి కేంద్రంలో ఎన్డీఏ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి ఎస్ సవిత తెలిపారు. 10వ జాతీయ చేనేత దినోత్సవాన్ని బాపట్ల జిల్లా చీరాలలోని జాండ్రపేట బట్టివీరన్న అండ్ బీరక నాగయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా



చేనేత మగ్గాన్ని ఆడిస్తున్న మంత్రి సవిత

నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సవిత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేతలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్వర్ణయుగం ప్రారంభమైందన్నారు. గత తెలుగుదేశం పాలనలో ఉన్న సంక్షేమ పథకాల న్నిటిని పునరుద్ధరిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం చేనేతలకు పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలో బిసిలు టీ.డీ.పికి వెన్నెముకగా వుంటే చేనేతలు కుటుంబ సభ్యులుగా ఉన్నారన్నారు. చీరాలలో చేనేత పార్కు ఏర్పాటు చేస్తామని ఆన్‌లైన్ మార్కెటింగ్ ప్రారంభిస్తామన్నారు. 365రోజులూ పాటు చేనేతలకు పనిదినాలు కల్పించటం జరుగుతుందన్నారు. చేనేత వస్త్రాల మార్కెటింగ్ కోసం రాష్ట్రస్థాయిలో టాటా కన్సల్టెన్సీ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఏర్పాటు చేశారు. చేనేతలకు సంపూర్ణ న్యాయం జరిగేలా సిఎం చంద్రబాబు నాయుడు అంకితభావతో పనిచేస్తున్నారనారు. గత పాలనలో ఆప్కోదోపిడికి గురైందని ప్రస్తుతం బకాయిలన్ని తీర్చి నేతన్నకు నాయ్యం జరిగేవిధంగా చూస్తామన్నారు. గాంధీ స్ఫూర్తితో జనతా వస్త్రాలను పంపిణీ చేసిన ఎన్టీఆర్ చేనేతల అభివృద్ధికి బాటలు వేశారన్నారు. బాపట్ల ఎంపి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ చీరాల కుప్పడం పట్టు చీరలకు జియోట్యాగ్ వచ్చేవిధంగా కృషి చేస్తామన్నారు. రిసోర్స్ డెవలప్ సెంటర్ ద్వారా మరింత అభివృద్ధిలోకి తీసుకువచ్చేలా కృషి చేస్తామన్నారు. చేనేత పార్కు చీరాలలో ఏర్పాటు అయ్యేవిధంగా పార్లమెంట్‌లో చర్చిస్తామని హామీఇస్తున్నారు. దేశం నుంచి రూ.10వేల కోట్లు విలువైన ఎగుమతులు చేనేత ఉత్పత్తులేన్నారు. చేనేత కార్మికులను కళాకారుడు గా మార్చి వారి మొఖంలో ఆనందం ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారు. సాంకేతిక ను అందిపుచ్చుకు నేలా చేనేతలు నూతన విధా నాలపై దృష్టి సారించాలన్నారు. దేశంలో 65లక్షల మంది చేనేత కార్మికులు ఉండగా అందులో 70శాతం మహిళ కార్మికులే ఉన్నారన్నారు. చేనేత కుటుంబాలలో చదువుతున్న విద్యార్థుల నైపుణ్యాలను పెంచి ఆ రంగంలో మర్చి అవ కాశాలు కల్పించేవిధంగా కృషి చేస్తామన్నారు. స్వదేశీ వస్త్రాలు ధరించాలని చేపట్టిన ఉద్యమాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తు చేస్తూ చేనేత జాతీయ పండుగ జరుపటం అభినందనీయ న్నారు. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ చేనేత సమస్యలన్నిటిని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి చేనేత సమస్యలను పరిష్కరిస్తా మన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం ప్రధమ స్థానంలో ఉండగా చేనేత రంగం రెండవ స్థానంలో నిలిచిందన్నారు. చీరాలలో ఉత్పత్తి చేస్తున్న ఉప్పడంపట్టు చీరల దేశంలోనే ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. చీరాల శాసన సభ్యుడు ఎం.ఎం. కొండయ్య మాట్లాడుతూ వరికలపాలెం చేనేత వృత్తిని తిరిగి అభివృద్ధి చేస్తామన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో చేనేతలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ చేనేతల కష్టాలను తీర్చడానికి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, హానయండ్లుమ్స్ డైరెక్టర్ పావన మూర్తి, మాజీ మంత్రి పాలెటి రామారావు, మాజీ శాసనసభ్యులు బి గరటయ్య తదితరులు పాల్గొన్నారు.

## తపాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**బాపట్ల, ఆగస్టు7, ప్రభాతవార్త:** తపాల శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని హెడ్ పోస్ట్‌మాస్టర్ సత్యనారాయణ తెలిపారు. స్థానిక ప్రధాన తపాల కార్యాలయంఆధ్వర్యంలో తపాల శాఖ సిబ్బంది వివిధ రకాల పొదుపు ఖాతాలపై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ పోస్ట్‌మాస్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ తపాల శాఖ అందించే వివిధ రకాల పొదుపు ఖాతాలలో డబ్బుదాచుకొని అధిక ఆదాయాన్ని పొందాలన్నారు. ఈ ఖాతాల వలన ఎటువంటి భయం వుండదని దిని వలన ఆదాయపు పన్ను రాయితీ కూడ లభిసుందన్నారు. ప్రజలందరూ పూర్తి భద్రత కలిగిన తపాల శాఖ పొదుపు ఖాతాలలో పెట్టుబడులు పెట్టి విస్తృతమైన ప్రయోజనాలను పొందాలన్నారు. ఈ సేవలన్ని పోస్ట్‌మ్యాన్ మీకు మీ ఇంటి వద్దనే అందించడం జరుగుతుందన్నారు. అందువలన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ర్యాలీలో కరపత్రాలను పంచుతూ, ప్లకార్డులను చేతబూని పట్టణ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పోస్టల్ ఫోరం సభ్యులు పిసి సాయిబాబు, అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్ జిలాని, సుజాత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్" కు వినతుల వెల్లువ

**మంగళగిరి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** సమస్యలు పరిష్కరించాలంటూ ఉండవల్లిలోని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజా దర్బార్"కు వినతులు వెల్లువెత్తాయి. మంత్రి లోకేష్ ను నేరుగా కలసి సమస్యలు విన్నవించేందుకు జోరువానను సైతం లెక్కచేయకుండా ఉదయం నుంచే ప్రజలు బారులు తీరారు. 22వ రోజు "ప్రజాదర్బార్" లో ప్రతి ఒక్కరి కష్టాన్ని విన్న మంత్రి.. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. పలు విజ్ఞప్తులపై అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

-మంగళగిరి 17వ వార్డుకి చెందిన ఓసూరి వెంకయ్య మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. గౌతమబుద్ధారోడ్డులో నివాసముండే తన ఇంటిని గత వైసీపీ ప్రభుత్వంలో రోడ్డు వెడల్పు పేరుతో సగభాగం కూల్చారని, ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్ ట్రాన్స్‌ఫారమ్ కూడా ఏర్పాటుచేశారు. తమ సమస్యను పరిష్క రించాలని విజ్ఞప్తి చేశారు.

-మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లి హరిజనవాడకు చెందిన జే. ప్రియాంక మంత్రి లోకేష్‌ను కలిసి, తన భర్త చనిపోయి ఇబ్బందులు పడుతున్నానని, తన ఇద్దరు పిల్లల భవిష్యత్ కోసం సీఆర్‌డిఏ రైతు కూలీ పెన్షన్ అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



-పుట్టుకతో దివ్యాంగుడైన తనకు ఎలాంటి ఆధారం లేదని, అంగన్‌వాడీ ఉద్యోగం చేసే తన సతీమణి గతేడాది మరణిం చిందని ఉండవల్లికి చెందిన శిఖా శేఖర్‌బాబు మంత్రిని కలిసి కన్నీటి పర్యంతమయ్యారు. తన ఇద్దరు కుమార్తెలకు ఉద్యోగం కల్పించడంతో పాటు టిడ్కో ఇంటిని మంజూరు చేసి ఆదుకోవాలని విన్నవించారు.

-మంగళగిరికి చెందిన ఆర్. అశోక్‌బాబు అనే కాంట్రాక్టర్ మంత్రి నారా లోకేష్‌ను కలసి తన సమస్యను వివరించారు. తాడేపల్లి, తెనాలి మున్సిపాలిటీ పరిధిలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద పూర్తిచేసిన సివిల్ పనులకు గత వైసీపీ ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్రంగా నష్టపోయానని తెలిపారు. అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. బిల్లులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు.

-ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న తాను అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నానని, స్థలం మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం చినకాకానికి చెందిన కె. ధనరాజ్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు.

-రేషన్ కార్డులో తన ఇద్దరి పిల్లల పేర్లు నమోదుచేసేలా ఆదేశాలు జారీ చేయాలని మంగళగిరికి చెందిన కె. పూర్ణశేఖర్ మంత్రి నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. గతంలోఎన్నిసార్లు అర్జీలు పెట్టినా పట్టించుకోలేదన్నారు. ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తా నని మంత్రి హామీ ఇచ్చారు.

## సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరు-ఎమ్మెల్యే జీవి ఆగ్రహం

**నూజెండ్ల, ఆగస్టు7, ప్రభాతవార్త:** మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులపై ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి మేడం జయ రామిరెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపర్చాలని పంచాయితీ సిబ్బందిని ఆదేశించారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులకు మెమోలు జారీ చేయాలని ఎంపిడివోను ఆదేశించారు.



నిర్లక్ష్యంగా వ్యవహరించి వ్యక్తి ప్రాణాలు పోవడానికి కారణమైన పమిడిపాడు లైన్మెన్‌ను సస్పెండ్ చేయాలని విద్యుత్ డీఈని ఆదేశించారు. గ్రామాల్లో నాసిరకం విద్యుత్ లైన్లు ఉంటే వెంటనే తొలగించి నాణ్యమైన విద్యుత్ లైన్లు నిర్మించాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడివో వీరభద్రాచారి, తహశీల్దార్ జి. రమేష్‌కుమార్, ఈవోపిఆర్డి రవికుమార్, ఎంఈవో రవిచంద్ర, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్ళం ఇంజనీరింగ్ కళాశాల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు

**గుంటూరు విద్య, ఆగస్టు 7, ప్రభాతవార్త :** కళ్ళం హరనాధరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల్లో బిటెక్ మొదటి సంవత్సరం తరగతులు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు జరిగినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం. ఉమాశంకరరెడ్డి తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు కళాశాల చైర్మన్ కళ్ళం మోహనరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ కళ్ళం గ్రూపు సంస్థలుస్థాపించిన కళ్ళం హరనాధరెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రవేశం పొందిన విద్యార్థులు, విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. అతు న్యన్నత సాంకేతిక విద్య, ఉపాధి కల్పన ముఖ్యద్యేయంగా మా కళాశాల పనిచేస్తుందని చెప్పారు. ఈ విద్య సంవత్సరంలో 1200మందికి పైగా ఇంజనీరింగ్ డిగ్రీలో ప్రవేశాలు జరిగాయని, గుంటూరు జిల్లాలోనే ఉన్న ఇంజనీరింగ్ కళాశాల్లో కళ్ళం ఇంజనీరింగ్ కళాశాల అత్యున్నత సాంకేతిక విద్యను అందిస్తున్న ఏకైక స్వయం ప్రతిపత్తి హోదా కలిగిన కళాశాలగా ఉండటం చాలా గొప్పదనం అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.బి. రెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం మా కళాశాల్లో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం ప్రవేశాలు పొందిన సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు 7వ తేదిన మరియు కంప్యూటర్ ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ మెషిన్ లెర్నింగ్, అర్టిఫిషీయల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు 8వ తేదిన అవగాహన సదస్సు జరుపుకున్నారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం. ఉమాశంకరరెడ్డి తెలిపారు. అవగాహన సదస్సులో కళాశాల వైస్ చైర్మన్ పి. వేంకటేశ్వరరెడ్డి, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి కళ్ళం నవ్య, కళాశాల ఉపాధి కల్పనాధికారి డాక్టర్ పి.ఎల్. మాధవరావు, ఇంజనీరింగ్ విభాగాధిపతులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** వర్ష ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అధికారులు, పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను ఆయన పలకరించారు. పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నీటమునిగిన ప్రాంతాలను పరిశీలించి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షం, వరదనీరు కారణంగా ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదన్నారు. ప్రతి రోజూ వరదనీటిపై సమీక్షిస్తుండాలన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉండవద్దన్నారు. వర్షపు నీరు ఎప్పటిక ప్పుడు కాలువల ద్వారా బయటకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించాల న్నారు. బురద, ఇతర వ్యర్థాలు పేరుకు పోతే వ్యాధులు వ్యాపిస్తా యన్నా రు. మరో వైపు త్రాగునీటి సమస్య లు తలెత్తకుండా చూసుకోవాలని ఎమ్మె ల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అధికారులను ఆదేశించారు.



**ఆరోగ్యవంతమైన పట్టణంగా నరసరావుపేటను తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే అరవింద్‌బాబు**

ఆరోగ్యవంతమైన పట్టణంగా నరసరావుపేటను తీర్దిదిద్దుతామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పారిశుధ్య నిర్వహణలో ఇతర రాష్ట్రాలతో పోటీ పడతామన్నారు. బుధవారం 13,16,23,32 వార్డులలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో ఆయన పాల్గొన్నారు. పిచ్చిమొక్కలను స్వయంగా ఆయన తొలగించారు. కాలువలలో పేరుకుపోయిన చెత్తను కార్మికులతో కలిసి తరలించారు. ప్రజల ఆరోగ్యం విషయంలో శ్రద్ధ చూపాలని అధికారులకు తగిన సూచనలు చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే కాలువలలో చెత్త పేరుకుపోయిందన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యక్రమాలకు సహకారం అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కమిషనర్ సి. రవిచంద్రారెడ్డి, పార్టీ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా, కొట్టా కిరణ్, క్రాంతికుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత రంగాన్ని అభివృద్ధి పథంలో నడుపుతాం : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** చేనేత రంగాన్ని అభివృద్ధి పథంలో నడుపుతామని వారంలో ఒక రోజైనా ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన 10వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. చేనేత కార్మికులు నేసిన బట్టలను పరిశీలించారు. వారికి చేనేత దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. సిఎం చంద్రబాబునాయుడు చేనేత వర్గాలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అన్నివర్గాలకు అండగా ఉంటుందన్నారు. మంత్రి నారా లోకేష్ చేనేత రంగాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతో పాటు పార్టీ



సీనియర్ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## స్పర్శలోని తేడాలను విద్యార్థినిలు గమనించాలి : ఎస్ఐ

**చిలకలూరిపేట, ఆగస్టు7, ప్రభాతవార్త:** స్పర్శలోని తేడాలను విద్యార్దినిలు గమనించాలని పట్టణ ఎస్ఐ ఎస్ సుమన్ అన్నారు. బుధవారం పట్టణంలోని సెయింట్‌ఛార్లెస్ ఇంగ్లీషు మీడియం పాఠశాలనందు జరిగిన కార్యక్రమానికి పధానోపాధ్యాయురాలు సిస్టర్ మేరి విమల అధ్యక్షత వహించారు. గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ అనే అనే అంశం గురించి సోషల్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుమన్ ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్దులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అపరిచిత వ్యక్తులతో మాట్లాడవద్దని, అటువంటి వారివద్దనుండి తినుబండా రాలు తీసుకోరాదని తెలిపారు. గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ మరియు ఫోక్సో చట్టంపై అవగాహన కల్పిం చారు. తదనంతరం మహిళా పోలీసుల ఆధ్వర్యం లో గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, సైబర్ క్రైమ్స్, ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ నెంబర్స్‌కు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు. పాఠశాల కరస్పాం డెంట్ సిస్టర్ సుందరి, ఉపాధ్యాయుడు షేక్ జాఫర్, మహిళా పోలీసులు కె శ్రీరంజని, జి సౌమ్య, రేచల్, ఆర్ శరణ్య, జి శ్రీదేవి, బస వలీల, రేణుక, ప్రైవేట్ ఉపాధ్యాయులు అంజ య్య, సుబ్బారావు, లూర్దుమనీ, హిమబిందు, ఇందిరా, ఆరుణ, కళావతి పాల్గొన్నారు.

## జెడ్పీ పాఠశాలలో జాతీయ మానసిక ఆరోగ్య అవగాహన దినోత్సవం

**నకరికల్లు, ఆగస్టు 7 ప్రభాతవార్త :** స్థానిక లింగంగుంట్ల శంకరభారతీపురం జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం జాతీయ మానసిక ఆరోగ్య అవగాహన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్‌సిడి అధికారిణి డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ సతీష్, డాక్టర్ పవిత్ర, డాక్టర్ సుస్మిత, కిరణ్మయి, షారోన్ పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. బాలికలకు మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమన్నారు. మంచి అలవాట్లు, నడవడిక ఉండాలన్నారు. మానసిక ధృఢత్వంతో ఒత్తిడిని జయించాలన్నారు. సెల్‌ఫోన్ వలన కలిగే అనర్ధాలను, నష్టాలను ఈ సందర్భంగా వారు వివరించారు.

## 10 లీటర్ల నాటుసారా స్వాధీనం

**వెల్దుర్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో బుధవారం ఎక్సైజ్ శాఖ సీఐ కె.పి. కిషోర్ సిబ్బందితో చేసిన దాడులలో 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నాటుసారా తయారీ నేరమని, విక్రయిం చినా కఠి నంగా శిక్ష



ఉంటుందని హెచ్చరించారు. నాటుసారా సేవించడం వల్ల ఆరోగ్యాలు పాడవటమే కాకుండా కుటుంబాలు వీధిపాలవు తాయని హితవు పలికారు. గ్రామస్థులు ఎవరైనా నాటుసారా తయారు చేస్తున్నా, అమ్మినా సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. నిందితుడు మండ్లి నాగరాజును కోర్టుకు హాజరుపర్చగా మాచర్ల మున్సిఫ్ మెజిస్ట్రేట్ నిందితుడికి రిమాండ్ విధిం చారు. ఈ దాడులలో ఆయనతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు

**కారంపూడి, ఆగస్టు 7 ప్రభాతవార్త:** జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడం జరుగుతుందని జలజీవన్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ తేజ్‌సంగీత్ అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేసి 55 లీటర్ల తాగునీరు అందుబాటులోకి తెస్తామన్నారు. గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ, పాఠశాలలు, సంరక్షణ కేంద్రాలకు ఉచితంగా మంచినీటిని



మాట్లాడుతున్న అధికారులు

అందించాలని అన్నారు. మౌలిక సదుపాయాలు నీటి వనరులను పెంపొందించడానికి అదనపు ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం చేయడం జరుగుందన్నారు. మండల విస్తరణాధికారి సత్యప్రసాద్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ కె. సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి పి. శ్రీకాంత్, వైద్య ఆరోగ్య సిబ్బంది, సెల్ఫ్‌హెల్ప్ గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## కాపునాడు నియోజకవర్గ అధ్యక్షులుగా కస్తూరి

దుర్గి, ఆగస్టు 7, ప్రభాతవార్త : కాపునాడు మాచర్ల నియోజకవర్గ అధ్యక్షులుగా కస్తూరి శ్రీనివాసరావు నియమితులయ్యారు. కాపునాడు జాతీయ అధ్యక్షులు గల్లా సుబ్రమణ్యం నుంచి ఈ మేరకు ఉత్తర్వులు అందాయి. తన నియామకానికి సహకరించిన కాపునాడు నాయకులకు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. కాపులకు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

# కృష్ణమ్మకు పెరుగుతున్న వరద

## ఆందోళన చెందుతున్న లంకవాసులు

కొల్లిపర, అగస్టు 7 ప్రభాతవార్త: ప్రకాశం బ్యారేజి నుంచి దిగువకు బుధవారం సాయంత్రానికి ఒక లక్షా 27 వేలు క్యూసెక్కుల నీటిని విడుదల చేసారు కృష్ణనదిలో నీటి మట్టం పెరుగుతుండటంతో వల్లభాపురం, మున్నంగి, పిడపర్తి పాలెం, కొల్లిపర, కొత్తూరు లంక, అన్నవరం లంక గ్రామాల పరిధిలో నది ఒడ్డున పల్లపు ప్రాంతాల్లో సాగు చేసిన పసుపు, కంద, అరటి, మినుము పంటల్లోకి వరద నీరు మరింత చేరితే పంటలు ఎక్కడ దెబ్బతింటాయోమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండల పరిధిలోని కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో తహశీల్ధార్ జి. సిద్ధార్థ, ఇన్‌చార్జి ఎంపిడిఓ చంద్రమోహన్ ఎప్పటికప్పుడు వరద ఉధృతిని పరిశీలిస్తున్నారు. లంక వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు ఇస్తున్నారు. పడవ నడిపే జాలర్లు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



## వరి విత్తనాల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి : మాజీ ఎమ్మెల్యే

**నరసరావుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో వరి విత్తనాల కొరత ఎక్కువగా ఉందని, సాగర్‌కు నీరు రావడంతో రైతులు విత్తనాల కొరకు ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా వరి సాగవుతుందని ప్రభుత్వం అంచనాలు ఉన్నాయన్నారు. అయితే అందుకు తగిన విధంగా రైతులకు వరి విత్తనాలను ఎందుకు అందుబాటులోకి తీసుకురాలేదన్నారు. కేవలం నాలుగు వేల క్వింటాళ్ళను మాత్రమే ఇప్పటివరకు పంపిణీ చేశారని, దాదాపు 25 వేల క్వింటాళ్ళకు పైగా రైతులకు అవసరం ఉందన్నారు. ముఖ్యంగా జేజేఎల్ వరి రకం విత్తనాల కోసం క్యూలైన్లలో రోజుల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. 15-20 రోజుల నుండి సాగర్ ఆయకట్టుకు నీరు వస్తుందని తెలిసి వ్యవసాయానికి సంబంధించి ఎందుకు సమీక్ష చేయలేదన్నారు. గ్రామాలలోనే ఉన్న ఆర్‌బికేల ద్వారా వైకాపా ప్రభుత్వం విత్తనాలు, ఎరువులు రైతులకు అందించిం దని గుర్తు చేశారు. అటువంటి ఆర్‌బికేలను టిడిపి వచ్చిన రెండు నెలలకే నిర్వీర్యం చేశారన్నారు. వైకాపా ప్రభుత్వం జూన్ మాసంలో పెట్టుబడి సాయంగా రూ.13,500లు ఇచ్చిందన్నారు. అయితే ఈ ప్రభుత్వం మాత్రం తల్లికి వందనం, గ్యాస్ ఉచిత సిలెండర్లు వంటి పథకాలను ఎత్తివేసినట్లు, పెట్టుబడి సాయాన్ని కూడా ఎగొట్టిందన్నారు. వైకాపా వారిని ఎలా వేధించాలి, తప్పుడు కేసులు ఎలా పెట్టాలి, ఎలా చంపాలి అనే ఆలోచన మినహా రైతులను ఆదుకొని విత్తనాలు, ఎరువులు వారికి అందించే కార్యక్రమాలను చేయడం లేదన్నారు. అదే విధంగా ఇసుక గతంలో ఉన్న ధర కన్నా రూ.200ల నుండి రూ.400ల వరకు అధికంగా అమ్ముతున్నారని, ఫ్రీ ఇసుక ఎక్కడ ఇస్తున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు.



## ఔషధ రంగంలో ఉన్నతవిద్య, ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు

**గుంటూరు విద్య, ఆగస్టు 7, ప్రభాతవార్త :** స్థానిక అమరావతి రోడ్డు లోని హిందూ ఫార్మసీ కళాశాల్లో క్రిస్టల్ ఓవర్‌సీస్ కన్సల్ట్స్ హన్మకొండ, తెలంగాణ సహకారంతో ఫార్మసీ రంగంలో ఉన్నతవిద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం తెలిపారు. సదస్సుకు ముఖ్యఅతిధిగా సంస్థ సిఈఓ డాక్టర్ మహేష్ మాట్లాడుతూ బి.ఫార్మసీ, ఫార్మా డి విద్యార్థులకు అమెరికా, యుకే, ఐర్లాండ్ దేశాల్లో ఉన్నత విద్యని అభ్యసించడానికి అందుబాటులో ఉన్న కోర్సు లు, అడ్మిషన్‌కు అవసరమైన అర్హతలు, వివిధ యూనివర్సిటీల్లో విద్యార్థులకు ఇవ్వనున్న స్కాలర్‌షిప్‌ల గురించి సవివరంగా తెలియజేశారు. గౌరవాతిధిగా



విచ్చేసిన క్లిన్‌ఫోర్మ్డ్ ప్రై లిమిటెడ్ హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ వి. మహేష్ మాట్లాడుతూ బి.ఫార్మసీ, ఫార్మా డి తర్వాత మనదేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. ఆయా సంస్థలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం తెలిపారు. కార్యక్రమం అనంతరం కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ మధుసూదన రావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి. సీతారామయ్య, డాక్టర్ ప్రత్యూష, కేరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ బ్రహ్మ శ్రీనివాస రావు, తదితర అధ్యాపకులు కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు, పాల్గొన్న విద్యార్థులకు అభినం దనలు తెలియజేశారు.

## నడిచి దారి లేక ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు

**దుర్గి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** దుర్గి ఇంది రమ్మకాలనీ చినుకుపడితే చిత్తడిగా మారుతుంది. నడిచి దారికూడా లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. కాలనీ ఏర్పాటై 15 సంవత్సరాలవుతున్నా సరైన రోడ్లు లేక కాలనీవాసులు తీవ్ర



ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షం పడితే బయటకు రావటానికి కూడా అవకాశం లేక రహదారులు వర్షపునీటితో నిండి ఉంటాయి. దీనికితోడు కాలనీ సమీపంలోని ఉర్దూ పాఠశాల వద్ద చెత్త చెదారం, వేయటంతో ఈగలు, దోమలు వ్యాపించి కాలనీవాసులు తరుచూ అనారోగ్యాలకు గురవుతున్నారు. రహదారుల చుట్టూ చెట్లు చేమలు పెరగటంతో పాములు సంచరిస్తు న్నాయి. కనీసం వీధిలైట్లు వెలగకపోవటంతో రాత్రి సమయంలో బయటకు రావటానికే కాలనీవాసులు భయపడుతున్నారు. అధికారు లు కాలనీలోని సమస్య లను గుర్తించి సరైన రహదారి మార్గం కల్పిం చాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, కాలనీ సమీపంలో చెత్తచెదారం వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## తల్లిపాలే బిడ్డలకు ఆరోగ్యకరం

కర్లపాలెం, ఆగస్టు7, ప్రభాతవార్త: తల్లిపాలను పిల్లలకు ఇవ్వటం వలన వారు ఎంతో ఆరోగ్యకరంగా ఉంటారని అంగన్వాడి సూపర్వై జర్ నాగలక్ష్మి తెలిపారు. కర్లపాలెం పంచాయితీలోని కర్లపాలెం12 అంగన్వాడి సెంటర్ నందు తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగమల్లేశ్వరి ముఖ్యఅతిధిగా పాల్గొని గ్రామంలోని ప్రత తల్లికి తల్లిపాల ప్రాముఖ్యత గురిచి తెలియజేశారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టాలని, బిడ్డకు 6నెలలు వచ్చేవరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని డబ్బా పాలు పట్టకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఎస్. పద్మ, వాణి, బివి నాగలక్ష్మి, తల్లులు పాల్గొన్నారు.

8-8pg10.qxd:8-8pg10.qxd 01/01/01 8:38 AM Page 1



# పాకిస్థాన్ టెస్ట్ సిరీస్ రద్దు!

### పిసిబి ఆఫర్‌కు బంగ్లా నో రిప్లై

**ఢిల్లీ:** పాకిస్థాన్-బంగ్లాదేశ్ మధ్య త్వరలో జరగనున్న టెస్టు సిరీస్ క్యానిల్స్ చేయాలని దాదాపు నిర్ణయం ఖరారైంది. బంగ్లాదేశ్‌లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో ఆ జట్టు పర్యటన ప్రశ్నార్థకంగా మారింది. నిరసనకారుతో బంగ్లాదేశ్‌లో ఆందోళనలు మిన్నుంటుతున్నాయి. ఆందోళనకారులు దేశ వ్యాప్తంగా విధ్వంసం సృష్టిస్తున్నారు. ఇప్పటికీ అక్కడ ఇంకా పరిస్థితులు పూర్తి స్థాయిలో అదుపులోకి రాలేదు. ఇదే సమయంలో ఈ



నెల 21వ తేదీ నుండి బంగ్లాదేశ్-పాకిస్థాన్ జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ నిర్వహించేందుకు గతంలోనే షెడ్యూల్ ఖరారైంది. రావల్పిండి వేదికగా తొలి టెస్టు ఈ నెల 21 నుండి 25 తేదీ వరకూ, 30 నుండి సెప్టెంబరు 3వ తేదీ వరకూ కరాచీలో రెండో టెస్టు జరగాల్సి ఉంది. అయితే బాంగ్లాదేశ్‌లో ప్రస్తుతం జరుగుతున్న అల్లర్లు, ఆందోళనలతో విమానాల రాకపోకలు సైతం నిలిపివేశారు. ఈ పరిస్థితుల్లో బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు పాకిస్థాన్ పర్యటన జరపడంలో భద్రతాపరమైన సమస్యలు ఎదురవుతాయని, ఈ సమయంలో దేశం వదలి వెళ్లేంత రిస్క్ చేయడం ప్లేయర్లకు ఏ మాత్రం శ్రేయస్కరం కాదనే దిశగా ఆలోచన జరుగుతోంది. దీనికి తగినట్లుగా ఇప్పటికే బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మొర్తజా ఇంటిని ఆందోళన కారులు ధ్వంసం చేసి, నిప్పంటించారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ విడిచి వెళ్లడం కరెక్ట్ కాదని బంగ్లా జట్టు భావిస్తోంది. ఈ విషయమై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) స్పందిస్తూ బంగ్లాదేశ్ క్రికెటర్లను సురక్షితంగా పాక్‌కు తీసుకెళ్లడంతో పాటు, అదనంగా మరికొన్ని రోజులు ఆతిథ్యం ఇచ్చేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు పాక్ క్రికెట్ బోర్డు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు లేఖ రాసింది. రావల్పిండిలో బాంగ్లాదేశ్ ఆటగాళ్ల కోసం ప్రత్యేక సదుపాయాలు కూడా ఏర్పాటు చేస్తామని ఆఫర్ ఇచ్చింది. అయితే పాక్ క్రికెట్ బోర్డు రాసిన లేఖపై ఇంత వరకూ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డునుండి ఎటువంటి స్పందన రాలేదు. బంగ్లా బోర్డు అధ్యక్షుడు కూడా దేశం విడిచి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో, బోర్డు కార్యకలాపాలకు కూడా అంతరాయం ఏర్పడింది. కాగా 2019-2020లో బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు చివరిసారిగా పాకిస్థాన్‌లో పర్యటించింది





# భారత్‌కు భారీ షాక్

## వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు

### పసిడి పతక ఆశలు ఆవిరి

### 100 గ్రాముల బరువు ఎక్కువతో నిర్ణయం

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు భారీ షాక్ తగిలింది. పతకం సాధించే దిశగా చివరి అంచుకు చేరిన భారత్ స్టార్ రెజ్లర్ల వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు పడింది. ఫైనల్ పోరుకు ముందు బరువు కొలతల్లో తేడా ఉన్నట్లు ఒలింపిక్ సంఘం బుధవారం ఈ మేరకు నిర్ణయాన్ని తీసుకుంది. దీంతో పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన ఫొగాట్ పతకం సాధిస్తుందని భారీ ఆశలు, అంచనాలతో ఎదురు చూస్తున్న భారత్ అభిమానులకు అవన్నీ ఆవిరయ్యాయి. నంబర్ వన్ రెజ్లర్ సుసాకిపై విజయం సాధించి ఫైనల్‌కు చేరిన ఫొగాట్‌పై అనర్హత వేటు పడటం సర్వత్రా షాక్‌కు గురి చేసింది. 50 కేజీల విభాగంలో బుధవారం రాత్రి ఫైనల్‌లో ఫొగాట్ గోదాలోకి దిగాల్సి ఉంది. ఈ క్రమంలో ఆమె బరువును చూసిన ఒలింపిక్ నిర్వహాకులు 100 గ్రాములు అదనంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో వినేశ్‌పై అనర్హత వేటు వేస్తూ ఒలింపిక్స్ కమిటీ, రెజ్లింగ్ కమిటీలు నిర్ణయం తీసుకున్నాయి. "వినేశ్ ఫొగాట్ 50 కేజీల విభాగం నుండి అనర్హత వేటును ఎదుర్కోవాల్సి వచ్చింది. కేవలం కొన్ని గ్రాముల బరువు పెరగడంతో వేటు పడుపడింది. దయచేసి వినేశ్ ప్రైవసీకి భంగం కలగకుండా ప్రవర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అనర్హత వేటు వార్తను పంచుకోవడం అత్యంత బాధాకర్ణం అని భారత్ ఒలింపిక్ అసోసియేషన్ (ఐఒఎ) ప్రకటించింది.

**అనర్హత వేటును సవాల్ చేసిన ఐఒఎ**

భారత్ స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌పై అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం, రెజ్లింగ్ కమిటీలు తీసుకున్న అనర్హత వేటు నిర్ణయంపై ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ సవాల్ చేసింది. ఒలింపిక్ అసోసియేషన్ నిబంధనల ప్రకారం పోటీ జరిగే రోజున బరువుతో పాటు, వైద్య పరీక్షలను నిర్వహించడం ఆనవాయితి. అయితే మంగళవారం రాత్రి సెమీస్ పోరులో తలపడిన ఫొగాట్ బుధవారం ఉదయానికే 100 గ్రాములు బరువు పెరగడంపైనా ఐఒఎ అనుమానాలు వ్యక్తం చేసింది. ఒక వేళ దీనిపై ఒలింపిక్ కమిటీ పున్ససమీక్షించకపోయినట్లయితే మాత్రం ఫొగాట్‌పై అనర్హత వేటు కొనసాగుతుంది. కాగా ఒలింపిక్ సంఘం నియమ, నిబంధనల ప్రకారం ఫైనల్ సమయంలో రెజ్లర్‌పై వేటు పడటంతో తన ప్రత్యర్థి అయిన మరో ఫైనలిస్ట్‌కు స్వర్ణం దక్కనుంది. అయితే రెండో స్థానంలో ఉన్న వారికి సిల్వర్ మెడల్‌ను మాత్రం ఎవరికీ కేటాయించకుండా అలాగే వదిలేస్తారు. రెండు కాంస్య పతాలను అందచేస్తారు. అందులో ఒకటి సెమీస్‌లో ఓడిన ఇద్దరు రెజర్లు కాంస్యం కోసం తలపడాల్సి ఉంటుంది. మరొకటి రెపిఛేజ్ రౌండ్‌లో ఢీకొట్టుకుని విజేతగా నిలిచిన రెజ్లర్‌కు దక్కనుంది. ఫైనల్‌కు చేరిన తొలి భారత రెజ్లర్‌గా ఘన సాధించిన ఫొగాట్ ఒలింపిక్ సంఘం నిర్ణయంతో పతకం లేకుండానే స్వదేశానికి తిరిగి రావాల్సిన పరిస్థితి ఎదురైంది.

**అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన ఫొగాట్**

ఒలింపిక్స్ సంఘంచే అనర్హత వేటు పడిని ఫొగాట్ అస్వస్థకు గురైంది. అనర్హత వేటు విషయం తెలియగానే అక్కడే కుప్పకూలిపోయింది. ఈ నేపథ్యంలో ఆమె అనారోగ్యానికి గురి కావడంతో ఆసుపత్రిలో చేర్పించినట్లు సమాచారం. డీ హైడ్రేషన్ కారణంగా స్పృహ కోల్పోవడంతో ఈ పరిస్థితి కలిగింది.

**నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్: ప్రధాని నరేంద్ర మోడీ ఓదార్పు**

వినేశ్ ఫొగాట్‌పై అనర్మత వేటు వార్తపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించారు. ఈ నిర్ణయం తనను ఎంతగానో బాధించిందని విచారం వ్యక్తం చేశారు. "వినేశ్.. నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్!. నీ ప్రతిభ దేశానికి గర్వకారణం. భారతీయులందరికీ నువ్వు స్ఫూర్తిదాయకం. ఈ రోజు నీకు తగిలిన ఎదురు దెబ్బ ఎంతో బాధించింది. దీనిపై వ్యక్తం చేయడానికి నా దగ్గర మాటల్లేవు. కానీ, ఈ బాధ నుండి బయటపడి నువ్వు బలంగా తిరిగి రాగలవని నేను నమ్ముతున్నా. సవాళ్లను ఎదిరించడం నీ నైజం. నీకు మేమంతా అండగా ఉన్నాం" అని ప్రధానమంత్రి మోడీ భరోసా ఇచ్చారు.

# క్వార్టర్స్‌లో టేబుల్ టెన్నిస్ మహిళా టీమ్ ఓటమి

### ఒలింపిక్స్‌లో పతకం వేట నుండి నిష్క్రమణ

### మహిళల రెజ్లింగ్, జావెలిన్, పురుషుల హైజంప్‌లో నిరాశ

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల టేబుల్ టెన్నిస్ ఈవెంట్‌లో భారత్ టీమ్ పోరాటం ముగిసింది. ఇప్పటికే పురుషుల టేబుల్ టెన్నిస్‌లో భారత్ ఆటగాళ్లు ఓటమి పాలై ప్రిక్వార్టర్స్‌లోనే ఇంటిదారి పట్టగా, తాజాగా బుధవారం జరిగిన క్వార్టర్స్‌లో మహిళల జట్టు కూడా ఓటమి పాలైంది. దీంతో పతక వేట నుండి నిష్క్రమించక తప్ప లేదు. ఈ మహిళల టేబుల్ టెన్నిస్ క్వార్టర్స్‌లో జర్మనీ 3-1తేడాతో భారత్‌పై విజయం సాధించింది. తొలుత డబుల్స్‌లో ఆకుల శ్రీజ, అర్చనా కామత్1-3 (5-11, 11-8, 10-12, 6-11)తో యువాన్, జియోనా జట్టు చేతిలో పరాజయం చెందింది. దీంతో జర్మనీ ఆధిక్యంలోకి వెళ్లింది. ఇక సింగిల్స్ తొలి మ్యాచ్‌లో మనికా బత్రా 1-3 ( 11-8, 5-11, 7-11, 5-11)తో కౌఫ్మాన్ అన్నెట్ చేతిలోఓటమి చవిచూసింది. మూడో మ్యాచ్‌లో అర్చనా కామత్ 3-1 (19-17, 1-11, 11-5, 11-9)తో అద్భుతంగా పోరాడి షాన్ జియోనాపై విజయం కైవసం చేసుకుంది. నాగులో మ్యాచ్‌లో శ్రీజ 0-3 (6-11, 7-11, 7-11)తో నిరాశపర్చడంతో భారత్ ఎట్టకేలకు ఓటమి పాలైంది. కాగా మహిళల రెజ్లింగ్‌లో భారత్ రెజ్లర్ అంతిమ్ ఫంగల్ నిరాశపరిచింది. మహిళల 53 కేజీల ప్రిక్వార్టర్స్‌లో అంతిమ్‌పై 0-10తో తుర్కియేకు చెందిన యెట్గిల్ విజయం సాధించింది. ఇందులో ఓడినా రేపిఛేంజ్ రౌండ్ ద్వారా కాంస్య పతక పోరులో తలపడేందుకు అంతిమ్‌కు అవకాశం ఉంటుంది. అలా జరగాలంటే యెట్గిల్ ఫైనల్ చేరాల్సి ఉంటుంది. ఇక అథ్లెటిక్స్ మహిళల జావెలిన్ త్రో క్వాలిఫికేషనల్‌లో భారత్ అథ్లెట్ అన్ను రాణి నిరాశే మిగిల్చింది.ఓవరాల్‌గా తన గ్రూప్‌లో 15వ స్థానంలో నిలిచింది. కాగా పురుషుల హైజంప్ క్వాలిఫికేషన్‌లో సర్వేశ్అనిల్ నిరాశపర్చాడు. హైజంప్‌లో2.15 మీటర్లతో సరిపెట్టడంతో ఫైనల్స్‌కు వెళ్లే అవకాశాన్ని కోల్పోయాడు.





## వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన సూచీలూ దూసుకెళ్లాయి. సెన్సెక్స్ ఓ దశలో వెయ్యి పాయింట్ల మేర లాభపడగా, నిఫ్టీ 24వేల స్థాయికి తిరిగి చేరింది. దీంతో మూడు రోజుల వరుస నష్టాలకు బ్రేక్‌పడింది. ఉదయం సెన్సెక్స్ 79,565.40 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 79,639.20 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరిన సూచీ చివరికి 875 పాయింట్లు పుంజుకొని 79,468 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 305 పాయింట్లు పెరిగి 24,297పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతోమారకంలో రూపాయి విలువ రూ.83.80గా ఉంది. అదానీ పోర్ట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు ముఖ్యంగా లాభపడ్డాయి. ఇండస్‌ఇండ్‌బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, టైటాన్, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇటీవలి ప్రపంచ మార్కెట్ల పతనానికి జపాన్ వడ్డీరేట్ల పెంపు ఒక కారణంగా నిలిచింది. అయితే వడ్డీరేట్లు కొంతకాలం పాటు స్థిరంగా కొనసాగిస్తామని బ్యాంకు ఆఫ్ జపాన్ ఇన్వెస్టర్లకు తాజాగా హామీఇవ్వడం ప్రపంచ మార్కెట్లకు ఊపిరిపోసింది. దీంతో డాలరుతో పోలిస్తే జపనీస్ యెన్ విలువ కూడా పడిపోయింది. జపాన్ ప్రకటనతో ఆసియా మార్కెట్లు సానుకూలంగా స్పందించాయి. మన మార్కెట్లలోనూ అదే ఉత్సాహం కనిపించింది. అమెరికా మార్కెట్లు లాభాల్లో ముగియగా, అమెరికా స్టాక్ ఫ్యూచర్స్ కూడా లాభాల్లో కొనసాగుతున్నాయి.పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చుతాయన్న సంకేతాలూ ఇటీవలి ప్రపంచకుదుపునకు కారణమయ్యాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ప్రస్తుతానికి అలాంటి వాతావరణం కనిపించకపోవడమూ ప్రపంచ మార్కెట్లు పాజిటివ్‌గా తీసుకున్నాయి.



# ఐటి స్టాక్స్ కొనుగోలు చేస్తున్న ఎఫ్‌పిఐలు

**ముంబై, ఆగస్టు 7:** భారత్ ఐటిరంగం మెరుగ్గా ఉండడంతో విదేశీ పెట్టుబడిదారుల చూపు ఈ కేటగిరిపై ఎక్కువగా పడింది. తాజాగా నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ (ఎన్ఎస్‌డిఎల్) వచ్చిన నివేదిక ప్రకారం, విదేశీ పోర్ట్ ఫోలియో పెట్టుబడిదారులు (ఎఫ్‌పిఐలు) జులై నెలలో 1.40బిలియన్ డాలర్ల విలువైన భారతీయ ఐటి స్టాక్‌లను కొనుగోలు చేశారు. ఇది 2022 తర్వాత అత్యధికం కావడం విశేషం. సెప్టెంబరులో అమెరికా ఫెడ్ వడ్డీరేట్ల తగ్గింపు ఉండడం, అలాగే ఇటీవల కాలంలో భారత ఐటి కంపెనీల ఆర్థిక ఫలితాలు ఆశాజనకంగా ఉండడంతో ఎఫ్ఐలు ఐటి షేర్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి కనబరిచారని మార్కెట్ నిపుణులు అంచనా వేశారు. విదేశీ ఇన్‌ఫ్లోల కారణంగా నిఫ్టీ ఐటి ఇండెక్స్ జులైలో దాదాపు 13శాతం లాభపడింది. ఇది ఆగస్టు 2021 నుంచి దాని అత్యుత్తమ నెలవారీ పనితీరుగా నిలిచింది. ముఖ్యంగా జూన్ త్రైమాసికంలో నిర్వహణ పనితీరులో పుంజుకోవడం, మెరుగైన డీల్ మార్పిడి రేట్లు ఎఫ్‌పిఐ ఆసక్తిని పెంచడానికి దోహదపడ్డాయి. దేశీయ దిగ్గజ కంపెనీలు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్), ఇన్ఫోసిస్ వంటి ప్రముఖ ఐటి కంపెనీలు జూన్ త్రైమాసిక అంచనాలను అధిగమించి సానుకూల అంచనాలను అందించా





యి. ఐటి రంగం కాకుండా ఆటోమొబైల్, మెటల్స్, కేపిటల్ గూడ్స్ రంగాలలో స్థిరమైన ఆదాయాలు ఊపందుకోవడంతో కూడా ఎఫ్‌పిఐలు తమ హోల్డింగ్‌లను పెంచారు. ఎన్ఎస్‌సిఎల్ డేటా ప్రకారం, జులైలో భారతీయ మార్కెట్లలో మొత్తం ఎఫ్‌పిఐ ఇన్‌ఫ్లోలు నాలుగు నెలల గరిష్ట స్థాయిక 323.65 బిలియన్ రూపాయలకు పెరిగాయి.

# సుజ్లాన్ షేర్ల ర్యాలీ

**ముంబై, ఆగస్టు 7:** భారత్ గ్రీన్ ఎనర్జీ దిశగా వేస్తున్న ప్రతి అడుగు సుజ్లాన్ ఎనర్జీ కంపెనీ షేర్లపై ఇన్వెస్టర్ల దృష్టిని పెంచుతోంది. దీనికి తోడు కంపెనీ వేగంగా వ్యాపారవృద్ధిలో భాగంగా చేస్తున్న ప్రయత్నాలు సైతం కంపెనీ షేర్లను సానుకూలంగా ప్రభావితం చేస్తున్నాయి. విదేశీ బ్రోకరేజీ మోర్గాన్ స్టాన్లీ దేశీయ పునరుత్పాదక ఇంధన పరిష్కారాల సంస్థ సుజ్లాన్ షేర్లపై 'ఓవర్ వెయిట్' సిఫార్సును కొనసాగిస్తూ షేరుకు రూ.73.40 టార్గెట్ ధరగా ప్రకటించింది. దీంతో కంపెనీ షేర్ల ధర ఇంట్రాడేలో 5శాతం పెరిగాయి. సుజ్లాన్ ఎనర్జీ క్రితం ముగింపు ధర కంటే టార్గెట్ ధర దాదాపు 11శాతం ఎక్కువ. అలాగే సంజయ్ ఘోదావత్ గ్రూప్ రెనోమ్ ఎనర్జీ సర్వీసెస్‌లో 76శాతం వాటాను రెండు విడతలుగా కొనుగోలు చేసేందుకు ఎగ్జిక్యూటెడ్ డెఫినిటివ్ ఒప్పందాలపై సంతకం చేయడం కూడా స్టాక్ పెరుగుదలకు దారితీసింది. విండ్‌లో 1,782 మెగావాట్లు, సోలార్‌లో 148 మెగావాట్లు, కస్టమర్ విభాగాల్లో నిర్వహణలో ఉన్న బిఓపిలో 572 మెగావాట్ల ఆస్తులతో రీనోమ్ దేశంలోనే అతిపెద్ద మల్టీ బ్రాండ్ ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ సర్వీస్ ప్రొవైడర్ సంస్థగా కొనసాగుతోంది. రెనమ్ ఎనర్జీ డీల్‌లో మొదటి విడతగా రూ.400 కోట్లతో 51శాతం వాటాను కొనుగోలు చేయనున్నట్లు సుజ్లాన్ యాజమాన్యం తెలిపింది. అలాగే రెండవ విడతలో సుజ్లాన్ ఎనర్జీ 18నెలల్లోపు రూ.260 కోట్లతో అదనంగా 25 శాతం వాటాను కొనుగోలు చేస్తుంది. 2023 నాటికి 500 జిడబ్ల్యూ పునరుత్పాదక ఇంధన సంస్థాపనలను సాధించాలనే భారతదేశ లక్ష్యంతో తాము మార్కెట్లో వివిధ రకాలైన సాంకేతికతలు, విండ్ టర్బైన్‌లు ముందుకు సాగడం చూస్తున్నట్లు కొనుగోలుపై సుజ్లాన్ ఎనర్జీ 18 నెలల్లోపు రూ.260 కోట్లతో అదనంగా 25 శాతం వాటాను కొనుగోలు చేస్తుంది. బుధవారం ఎన్ఎస్‌ఇలో సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ స్టాక్ ధర రూ.69.58గా ఉంది. ఇదే క్రమంలో మార్కెట్లోని ఇతర బ్రోకరేజ్ సంస్థలు కంపెనీ షేర్లపై అందించిన టార్గెట్ ధరలను గమనిస్తే, సుజ్లాన్ ఎనర్జీపై జెఎం ఫైనాన్షియల్ టార్గెట్ ధరను రూ.71గా ఉంచింది. అలాగే జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ టార్గెట్ ధరను రూ.73గా ఉండగా, ఆనంద్ రాఠీ షేర్లు అండ్ స్టాక్ బ్రోకర్ల టార్గెట్ రూ.68, నువామా ఇనిస్టిట్యూషనల్ ఈక్విటీస్ రూ.64 వద్ద టార్గెట్ ధరను కలిగి ఉన్నాయి.





# చైనాలో 16 లక్షల టెస్లా కార్ల బైబ్యాక్

**బీజింగ్, ఆగస్టు 7:** ప్రముఖ విద్యుత్తు వాహన తయారీ సంస్థ టెస్లా కీలక నిర్ణయం తీసుకుంది. చైనాలో దాదాపు 16 లక్షల కార్లను రీకాల్ చేయాలని నిర్ణయించింది. చిన్న సాఫ్ట్‌వేర్ లోపమే అందుకు కారణమని తెలిపింది. సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్‌ను అందించి లోపాన్ని సవరిస్తామని తెలిపింది. కారు ట్రంక్ లాక్ విషయంలో కొన్ని లోపాలున్నట్లు గుర్తించామని టెస్లా ప్రకటించింది. కారు ప్రయాణిస్తున్న సమయంలో ట్రంక్ డోర్ దానికదే తెరుచుకునే ప్రమాదం ఉందని తెలిపింది. ఈ సమస్యను సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్ ద్వారా ఉచితం గానే పరిష్కరిస్తామని తెలిపింది. దిగుమతి చేసుకున్న మోడల్ ఎస్, మోడల్ ఎక్స్ సహా దేశీయంగా తయారు చేసిన మోడల్ 3, మోడల్ వై కార్లలో ఈ సమస్య ఉన్నట్లు తెలిపింది. 2020 అక్టోబర్ 15 నుంచి 2024 జులై 17 వరకు తయారు చేసిన కార్లకు అప్‌గ్రేడ్ అవసరమని వెల్లడించింది. టెస్లాకు చైనా ప్రధాన మార్కెట్. అమ్మకాలతో పాటు తయారీ కూడా అక్కడే ఎక్కువగా జరుగుతోంది. ఈ మధ్య టెస్లాకు అక్కడి దేశీయ సంస్థల నుంచి తీవ్రపోటీ ఎదురవుతోంది. దీంతో కార్ల ధరలను పెద్ద ఎత్తున తగ్గించింది. అయినప్పటికీ, చివరి త్రైమాసికంలో కంపెనీ ఆదాయం భారీగా తగ్గడం విశేషం.



# రూపే క్రెడిట్ కార్డుదారులకు గుడ్‌న్యూస్..


**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** రూపే క్రెడిట్ కార్డులకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ) బ్యాంకులకు కీలక సూచన చేసింది. ఇతర కార్డు లావాదేవీలపై అందించే రివార్డులు, ఇతర ప్రయోజనాలు మాదిరిగానే రూపే కార్డులకు, వాటితో చేసే యుపిఐ లావాదేవీలకూ అందించాలని పేర్కొంది. సెప్టెంబర్ 1 నుంచి తమ ఆదేశాలు పాటించాలని సూచించింది. దీనివల్ల రూపే కార్డులను ఉపయోగించి సాధారణ, యుపిఐ లావాదేవీలు చేసే వారు మరిన్ని రివార్డులను అందుకొనే అవకాశం ఉంది. క్రెడిట్ కార్డు రివార్డులు అనేవి కార్డు వినియోగం పెంచడంలో కీలకభూమిక పోషిస్తాయి. రూపే క్రెడిట్ కార్డు, రూపే క్రెడిట్ కార్డు యుపిఐ లావాదేవీలపై అందించే ప్రయోజనాలు, ఇతర కార్డు లావాదేవీలపై అందిస్తున్న రివార్డులు, ఇతర ప్రయోజనాలతో పోలిస్తే ఏ మాత్రం తక్కువ కాకుండా చూసుకోవాలని అని ఎన్‌పిసిఐ బ్యాంకులకు సూచించింది. సెప్టెంబర్ 1 నుంచి తమ ఆదేశాలు అమలయ్యేలా చూడాలని పేర్కొంది. ఇంటర్‌ఛేంజ్ ఫీజు వర్తించే లావాదేవీలను దీన్నుంచి మినహాయించింది. క్రెడిట్ కార్డులను వినియోగించి యుపిఐ లావాదేవీలు చేసే వెసులుబాటును ఆర్‌బిఐ 2022లో కల్పించిన విషయం విదితమే. దీంతో రూపే క్రెడిట్ కార్డుల జారీని బ్యాంకులు మొదలు పెట్టాయి. ఫిజికల్‌గానూ, డిజిటల్‌గానూ ఈ క్రెడిట్ కార్డులను జారీచేస్తున్నాయి. అయితే రూపే క్రెడిట్ కార్డు లావాదేవీలపై ఇస్తున్న రివార్డులు, ఇతర క్రెడిట్ కార్డుల కంటే తక్కువగా ఉంటున్నాయి. ఈ అంతరాన్ని తొలగించేందుకు తాజాగా ఎన్‌పిసిఐ ఆదేశాలు ఇచ్చింది. ఉదాహరణకు సాధారణ కార్డులు ఏదేని లావాదేవీపై ఒకశాతం ప్రయోజనాన్ని అందిస్తుంటే, రూపే వెర్షన్ కార్డులకు కూడా అవే ప్రయోజనాలను అందించాల్సి ఉంటుంది. ఫ్యూయల్, ఇఎంఐ లావాదేవీలు, ఇ-వ్యాలెట్ లోడింగ్ వంటి లావాదేవీలకు క్రెడిట్ కార్డు రివార్డులు వర్తించవు.





# టెల్కోలకు ట్రాయ్ అల్టిమేటం..

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** టెలికం సేవల్లో నాణ్యతా ప్రమాణాలకు సంబంధించిన నిబంధనల అమలు విషయంలో వెనక్కి తగ్గేదిలేదని టెలికం రెగ్యులేటరీ ట్రాయ్ స్పష్టం చేసింది. విస్తృత సంప్రదింపుల అనంతరం వీటిని జారీ చేశామని, పునరాలోచన చేసే అవకాశమే లేదని ట్రాయ్ చైర్మన్ అనిల్ కుమార్ లహోతి పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే యూజర్లకు పరిహారం, వాటిని పాటించడంలో విఫలమైతే కంపెనీలకు విధించే జరిమానా పెంచుతూ ఇటీవల ట్రాయ్ నిబంధనలు తీసుకొచ్చింది. వీటి అమలుకు ఆరు నెలల గడువు నిర్దేశించింది. ఈ నిబంధనలపై టెలికం కంపెనీలు పెదవి విరుస్తున్న వేళ ట్రాయ్ చీఫ్ ఈ విధంగా స్పందించడం విశేషం. నాణ్యతా ప్రమాణాలకు సంబంధించి దీర్ఘకాలం పాటు సంప్రదింపులు జరిపిన అనంతరమే ఈ నిబంధనలు తీసుకొచ్చామని ట్రాయ్ చైర్మన్ పేర్కొన్నారు. వినియోగదారుడికి నాణ్యతతో కూడిన సేవలు అందాలనే ఉద్దేశంతోనే వీటిని తీసుకొచ్చామన్నారు. వినియోగ దారులకు మెరుగైన సేవలు అందించడానికి టెలికం కంపెనీలు తమ మౌలిక సదుపాయాలను మెరుగుపరుచుకుంటాయని పేర్కొన్నారు. బ్రాండ్‌బ్యాండ్ ఇండియా ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా దీనిపై మాట్లాడారు. అలాగే శాటిలైట్ ఆధారిత టెలికం సర్వీసులకు సంబంధించి అనుసరించాల్సిన నియమనిబంధనలపై నెల రోజుల్లో సంప్రదింపుల ప్రక్రియను ప్రారంభించనున్నట్లు ట్రాయ్ చీఫ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సిఫార్సులు చేయాలని తమను కోరిన నేపథ్యంలో త్వరలోనే సంప్రదింపులను ప్రారంభించనున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో నెట్‌వర్క్ అంతరాయం కలిగితే పోస్ట్‌పెయిడ్ కస్టమర్లకు అద్దెపై రిబేటు ఇవ్వాలి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14